
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
9-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 130 పేజీలు: 8+16 వెల: 8.00



శనివారం ఫిల్మ్‌సిటీలో రామోజీరావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వీ రమణ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య, మంత్రి ఉత్తమ్, మాజీ మంత్రి కెటిఆర్, చిరంజీవి

# రామోజీరావు ఇకలేరు

>> ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివ దేహాన్ని తరలించారు. 1936 నవంబర్ 16న కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు,సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. అక్కలు రాజ్యలక్ష్మి,రంగనాయకమ్మ తర్వాత ఆయన జన్మించారు. కుటుంబ సభ్యులు రామోజీ..తాతయ్య రామయ్య పేరు పెట్టారు. బడిలో మాస్టారుకు తన పేరు రామోజీరావు అని చెప్పి.. తనపేరును తనే పెట్టుకున్నారు. విస్పష్టత నుండే విలక్షణ, సృజనాత్మక ఉన్న వ్యక్తి ఆయన. ఈనాడు దినపత్రికను ప్రారంభించి తెలుగునాట సంచలనం సృష్టించారు. 1974 ఆగస్టు 10న విశాఖసాగర తీరంలో 'ఈనాడు'ను ప్రారంభించారు. ప్రారంభించిన నాలుగేళ్లలోనే పాఠకుల మానసపుత్రికగా ఈనాడు మారింది. ఈనాడుతో పాటు కీలక మైలురాయిగా 'సితార' సినీ పత్రిక నిలిచింది. బహుముఖప్రజ్ఞ,కఠోర సాధన, ఇవే రామోజీ అస్త్రాలు.నలుగురు నడిచిన బాట కాదు. కొత్త దారులు సృష్టించడం ఆయన నైజం.లక్ష్య సాధనకు దశాబ్దాలపాటు నిర్విరామంగా పరిశ్రమించిన యోధుడు,రైతుబిడ్డగా మొదలై వ్యాపారవేత్తగా రాణించారు. మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించిన రామోజీరావు... చైతన్యదీప్తులంటి చిత్రరాజాలను సృష్టించారు. అద్భుత ఫిల్మ్‌సిటీని సృష్టించారు. తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఆఖరి క్షణం వరకూ ప్రజా శ్రేయస్సు కోసమే పరితపించారు. పనిలోనే విశ్రాంతి అనేది ఆయన ప్రాథమిక సూత్రం. చివరి క్షణం వరకు పనిలోనే విశ్రాంతి సిద్ధాంతాన్ని పాటించిన మహనీయుడు. అడుగు పెట్టిన ప్రతి రంగంలోనూ ఆయన చెరగని ముద్ర వేశారు. 1962లో మార్గదర్శి చిట్‌ఫండ్స్‌ను స్థాపించారు. దేశంలోనే అగ్రశ్రేణి చిట్‌ఫండ్స్ సంస్థగా మార్గదర్శి నిలిచింది. 60 ఏళ్లలో లక్షలాది మంది ఖాతాదారులకు నిబద్ధతతో సేవలు అందించారు. ఈ సంస్థ ద్వారా వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించారు. సామాన్యుడే అయినా అసమాన్య రీతిలో శిఖరంగా ఎదిగారు. 'అన్నదాత' మాస పత్రికను తీసుకొచ్చి రైతులకు ప్రియ నేస్తంగా మారారు. ఇక మాతృభాష 'తెలుగు' అభ్యున్నతికి ఆయన చిరస్థాయిగా నిలిచిపోయే సేవలు అందించారు.

కాగా, ఈనాడు అధినేత చెరుకూరి రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సిడబ్ల్యుసి సమావేశం కోసం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడ నుంచే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా రంగారెడ్డి కలెక్టర్, రాచకొండ కమిషనర్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు ఆదివారం రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు జరగనున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీలోనే ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రామోజీరావు అంత్యక్రియలకు ఏపీ ప్రభుత్వం తరపున ముగ్గురు సీనియర్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధులుగా ఆర్పీ సిసోడియా, సాయిప్రసాద్,రజత్ భార్గవ హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున పార్థివ దేహానికి నివాళి అర్పించనున్నారు. రామోజీ మృతికి నివాళిగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు (ఆది,సోమవారాలు) పాటు సంతాప దినాలను చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించింది. ఆదివారం చిత్ర పరిశ్రమ బంద్‌కు చలనచిత్ర నిర్మాతల మండలి పిలుపునిచ్చింది.

**రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రధాని సందేశం అందించిన నిర్మల సీతారామన్**

రామోజీరావు కుటుంబ సభ్యులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్... ప్రధాని మోదీ సందేశాన్ని అందించారు. మరణవార్త తెలిసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలపమని ప్రధాని తనను పంపించారన్నారు. ఆయన మరణం తెలుగువారికి తీరని లోటు అన్నారు. ఆయన ఆరోగ్యం గురించి ప్రధాని రెండు రోజుల క్రితం ఆరా తీసినట్లు చెప్పారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు ప్రధానికి తెలుసునన్నారు. మనందరికీ ఇదొక పెద్ద విషాదకర అన్నారు.

తన సమాధి ఎక్కడ ఉండాలో రామోజీరావు ముందే నిర్ణయించారుతన సమాధి ఎక్కడ ఉండాలో రామోజీరావు ముందే నిర్ణయించారని టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అన్నారు. దీనికి సంబంధించి వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. కొన్ని నెలల క్రితం ఆయనతో రెండు నెలల పాటు మాట్లాడాను. నా జీవితంలో ఆ సమయం మరిచిపోలేనిది. తన సమాధి ఎక్కడ ఉండాలో కొన్నేళ్ల ముందే నిర్ణయించారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోనే ఓ ప్లేస్‌ని ఎంపిక చేశారు. దాన్ని ఓ ఉద్యానవనంలా తీర్చిదిద్దారు అని వీడియోలో చెప్పుకొచ్చారు.

## నీట్ అవకతవకలపై విచారణ జరపండి

>> 720 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించటం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. అదీగాక ఈసారి చాలా మంది విద్యార్థులు 718,719 మార్కులు సాధించారు. నీట్‌లో (+4,-1) మార్కింగ్ విధానం ఉంటుంది. ఈ లెక్కన 718,719 మార్కులు రావటమన్నది సాధ్యమయ్యే పనికాదన్నారు. దీని గురించి ప్రశ్నిస్తే 'గ్రేస్ మార్కులు' ఇచ్చామని చెబుతున్నారు. కొంత మంది విద్యార్థులకు ఏకంగా 100 వరకు గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. గ్రేస్ మార్కుల కోసం ఏ విధానం అవలంభించారన్నది చెప్పకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. నీట్ ఫలితాలను ప్రిఫోన్ చేసి ఎన్నికల ఫలితాల రోజే హడావుడిగాఆ ఎందుకు విడుదల చేయటం కూడా ఎన్నో అనుమానాలకు రేకెత్తిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్ళను ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. అయితే నీట్ ఎగ్జామ్ విషయంలో బిఆర్ఎస్ తరఫున పలు ప్రశ్నలతో పాటు కొన్ని డిమాండ్లను కెటిఆర్ కేంద్రం ముందుంచారు.

గత 5 ఏళ్లలో తెలంగాణ నుంచి ఏ విద్యార్థి కూడా నీట్‌లో టాప్ 5 ర్యాంకింగ్‌లో లేరు. దీనికి కచ్చితంగా నీట్ ఎగ్జామ్‌లో జరుగుతున్న అక్రమాలే కారణమని మేము నమ్ముతున్నామన్నారు. గ్రేస్ మార్కుల కేటాయింపు కోసం అనుసరించిన విధానాన్ని బయట పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒక ప్రామాణిక పద్ధతిలో ప్రతి విద్యార్థికి మేలు చేసేలా ఈ విధానం ఉండాలని బిఆర్ఎస్ కోరుతుంది. కానీ 1500 మంది విద్యార్థుల గ్రూప్‌నకు మాత్రమే మేలు చేసే విధంగా గ్రేస్ మార్కులు కలిపారు. ఇది సరైన విధానం కాదన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై హై లెవల్ ఎక్స్‌పర్ట్ కమిటీతో విచారణ జరపించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. నీట్ ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలు,అక్రమాలను బయటపెట్టి అన్యాయం జరిగిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలి. అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

# మూడోసారి మోడీ

>> రాష్ట్రపతిభవన్ లోపల బయట కూడా మూడంచెల భద్రత కొనసాగుతుంది. రాకపోకల వేళ వేదికవద్దకువెళ్లే పలుమార్గాలనుమూసివేయాలనిచూస్తున్నారు. ఆదివారం ఉదయంనుంచే ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో తనిఖీలను కూడా తీవ్రంచేసారు. వివిధరంగాలకు చెందిన సుమారు ఎనిమిదివేలమంది అతిథులు వస్తున్నట్లు సమాచారం.ప్రధానిగా మోడీతోపాటే మరికొందరు సీనియర్ నాయకులు కేంద్రమంత్రులుగాప్రమాణస్వీకారంచేయనున్నారు. అయితే మంత్రులుగా ప్రమాణంచేసే నేతల పేర్లను మాత్రం గోప్యంగా ఉంచారు.


అలాగే ప్రమాణస్వీకారానికి ఆహ్వానించినిరుగుపొరుగుదేశాధినేతలు ఒక్కొక్కరుగా వస్తున్నారు. బంగ్లాదేశ్‌ప్రధానమంత్రి షేక్ హసీనా, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ ఆఫిఫ్‌లు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. ఇతర నేతల పరంగా మారిషస్ రిపబ్లిక్ ప్రధాని ప్రవింద్ జగన్నాథ్, మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్‌మొయిజ్జు, భూటాన్‌ప్రధాని త్సేరింగ్ తోబ్గే,శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే, నేపాల్‌ప్రధాని పుష్పాకమల్‌దహాల్‌లు ప్రచండలు కూడా హాజరుకానున్నారు.మాల్దీలుఅధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత భారత్‌కు తొలిసారి ఆయన పర్యటనకు వస్తున్నారు. భారత్ మాల్దీవులమధ్య సంబంధాలు కొంత క్షీణించిన సంగతి తెలిసిందే. ఆ దేశంలో ఏర్పాటుచేసిన మిలిటరీ స్థావరాలను ఎత్తివేయాలని, సైనికులు వెంటనే వెళ్లిపోవాలని హుకుం జారీచేసిన తర్వాత రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. మిలిటరీ సిబ్బంది స్థానంలో సివిలియన్ టెక్నికల్ సిబ్బంది అక్కడకు వెళ్లారు. ఈనేపథ్యంలో మొయిజ్జు తొలిసారి భారత్‌పర్యటనకు వస్తున్నారు. ఈ ఏడాదిజనవరిలో రెండోసారి ప్రధానమంత్రిగా ఎన్నికయిన తర్వాత భూటాన్‌ప్రధాని తోబ్గే రెండోసారి భారత్‌కు వస్తున్నారు. ఇక బంగ్లాదేశ్‌నుంచి షేక్ హసీనా నాలుగోసారి ఎన్నికైన తర్వాత మొదటిసారి భారత్‌కు వచ్చారు. ప్రధాని ప్రమాణ స్వీకారానికి ఇరుగుపొరుగుదేశాలను ఆహ్వానించడం భారత్ విదేశాంగవిధానంలో ఒకభాగంగా మారింది. అంతకుముందు 2014, 2019ల్లో కూడా సార్క్‌దేశాలు, బిమ్‌స్టెక్ దేశాధినేతలు హాజరయ్యారు. కాగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలనుంచి ప్రధానిమోడీకి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, రష్యా అధ్యక్షుడు పుతిన్, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

# ఆరోగ్యశ్రీలో 65 కొత్త చికిత్సలు

>> విడుదల చేస్తూ డిప్యూటీ సిఎం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద కొత్త చికిత్సా విధానాల కోసం, ప్రస్తుతం ఉన్న పథకాల ఆర్థిక సవరణ కోసం మంత్రివర్యులు భట్టి విక్రమార్క ఈనెల 7న సచివాలయంలో సమావేశం నిర్వహించారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2007లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద 2.84 కోట్ల లబ్దిదారులు ఉన్నారు. వీరికి 10 లక్షల వరకు ఆర్థిక సహాయం ఈ పథకం ద్వారా అందుతుంది. రాష్ట్రంలో ఈ సదుపాయం 1402 ఆసుపత్రుల ద్వారా అందుతుంది. ప్రస్తుతం ఈ పథకంలో 1672 చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 1375 విధానాలకు ప్యాకేజీ ధరలు పెంచాలని వైద్య నిపుణుల సూచనల మేరకు డిప్యూటీ సిఎం నిర్ణయం తీసుకున్నారు.ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీలో అమలులోలేని యాంజియోగ్రామ్, పార్కిన్‌సన్,వెన్నుపూసకు సంబంధించిన 65 అధునాతన చికిత్స విధానాలను ఇక నుంచి ఆరోగ్యశ్రీలో అమలు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న ఆయుష్మాన్ భారత్‌లో ఉన్న 98 చికిత్సా విధానాలు రాజు ఆరోగ్యశ్రీలో చేర్చడం వల్ల దాదాపు 189.83 కోట్ల ఖర్చు ప్రభుత్వంపై పడనుంది. అంతేగాక, 65 కొత్త చికిత్సా విధానాలు అంగీకరించడం వల్ల ప్రభుత్వం 158.20 కోట్ల ఖర్చు చేయనుంది. పై సవరణ వల్ల,కొత్త చికిత్సా విధానాలు చేర్చడం కోసం, ప్రభుత్వ అదనంగా 497.29 కోట్లు ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మంజూరు చేశారు.

# విపక్ష నేతగా రాహుల్

>> నాయకుడని, సాహసోపేతమైన నిర్ణయాలతో ముందుకువెళతాడని ఆయన ప్రశంసించారు. సమావేశానికి ముందే అనేక మంది నాయకులు రాహుల్‌ను ఎల్వోపీగా ఉండాలని కోరుతూ నినాదాలుచేసారు. 140 కోట్లమందిప్రజానీకం డిమాండ్‌ను తాము వినిపిస్తున్నామని రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నేతగా కొనసాగాలని కోరారు. కాంగ్రెస్ ఎంపి సుఖ్జీందర్‌సింగ్ రణ్‌ధావా మాట్లాడుతూ ప్రధానికి లోక్‌సభలో స్పందించే నేత రాహుల్ సరైన వారని అందుకే ఆయన ప్రతిపక్షనేతగా కొనసాగాలని కోరారు. పార్లమెంటులోపటిష్టమైన ప్రతిపక్షంగా కొనసాగుతామన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. గతంలో గెలిచిన 52 సీట్లకంటే ఈసారి 100 స్థానాలకు చేరింది. అందువల్లనే ప్రతిపక్ష హోదాతో కొనసాగుతుందని నేతలు సమావేశంలో రాహుల్‌కు వివరించారు.



మోదీ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు శనివారం ఢిల్లీ చేరుకున్న బంగ్లా ప్రధాని షేక్ హసీనా

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:08/06/24

| DAY - SINGAM SERIES Dr No:242 | DAY - KUIL SERIES Dr No:242 |
|---|---|
| 1st Prize Rs.100000/- 220201 | 1st Prize Rs.100000/- 724204 |
| 2nd Prize Rs.7000/- 30539 | 2nd Prize Rs.7000/- 49557 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12529 13343 14588 24060 34364 | 07763 10429 10457 10920 22412 |
| 53064 75662 78331 83558 97622 | 35024 43560 50274 51760 68089 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0784 2260 3385 3841 4290 5655 6025 | 0938 0959 2202 2463 2817 4380 8807 |
| 6698 7937 8309 | 9061 9584 9809 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1045 1084 2464 4031 4723 5650 5911 | 2159 3045 5654 6972 6992 7050 8286 |
| 8252 8620 9604 | 8416 9298 9453 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1257 2808 4803 6385 7782 8704 | 0044 1455 3807 4764 6221 7714 9340 |
| 0119 1608 2945 4823 6434 7898 8803 | 0123 1770 3819 4793 6269 7998 9393 |
| 0129 1703 3025 4978 6562 8010 9071 | 0182 1771 3869 4798 6502 8147 9670 |
| 0298 1811 3027 5236 6638 8027 9223 | 0257 1856 4130 4865 6747 8192 9672 |
| 0317 1939 3126 5321 6766 8081 9354 | 0389 1881 4187 4984 6796 8255 9765 |
| 0508 2246 3287 5338 6801 8169 9385 | 0445 2263 4214 5040 6865 8386 9779 |
| 0516 2357 3404 5454 6846 8248 9507 | 0579 2391 4256 5064 6876 8441 9880 |
| 0529 2452 3482 5458 6867 8319 9659 | 0637 2401 4281 5068 6878 8493 9928 |
| 0601 2675 3539 5530 6913 8326 9712 | 0913 2509 4318 5102 7104 8615 9943 |
| 0618 2695 3935 5622 6922 8485 9735 | 0963 2649 4331 5423 7180 8746 9996 |
| 0639 2722 4069 5695 7115 8507 | 0972 2863 4481 5646 7353 8751 |
| 0928 2759 4312 5890 7123 8556 | 1014 2879 4531 5690 7474 8772 |
| 0987 2782 4464 6003 7169 8587 | 1323 3215 4685 5893 7590 8847 |
| 1099 2783 4624 6052 7560 8614 | 1354 3380 4717 6008 7601 8924 |
| 1254 2791 4705 6279 7719 8675 | 1377 3571 4720 6026 7686 9208 |

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:08/06/24

| DAY - ROSA SERIES Dr No:242 | DAY - DEAR SERIES Dr No:242 |
|---|---|
| 1st Prize Rs.100000/- 569888 | 1st Prize Rs.100000/- 356979 |
| 2nd Prize Rs.7000/- 71808 | 2nd Prize Rs.7000/- 24731 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01466 08117 16477 43394 49855 | 20782 24296 36210 51308 55162 |
| 54515 62656 70193 83692 91833 | 64826 72141 73989 75642 93946 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0823 2094 2276 4164 5265 6576 7546 | 0693 3090 3445 3480 3578 3711 4551 |
| 9070 9310 9450 | 4832 6229 6703 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0274 3045 3201 4105 4971 5163 5695 | 1734 2372 3179 4510 4739 6549 7219 |
| 8507 9501 9833 | 7347 7826 8072 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0186 1505 3502 4369 6039 7118 8608 | 0060 1502 3228 4392 6029 7317 8901 |
| 0357 1527 3600 4379 6150 7161 9152 | 0410 1721 3281 4531 6051 7420 9122 |
| 0417 1674 3615 4529 6196 7319 9404 | 0465 1965 3312 4653 6137 7640 9262 |
| 0503 1892 3637 4581 6259 7583 9615 | 0509 1967 3335 4909 6481 7823 9312 |
| 0552 2147 3651 4619 6500 7620 9677 | 0766 2242 3402 4997 6504 8050 9494 |
| 0615 2173 3666 4632 6501 7858 9682 | 0786 2343 3470 5151 6686 8081 9542 |
| 0635 2186 3694 4734 6547 7951 9728 | 0799 2396 3520 5153 6741 8324 9617 |
| 0720 2320 3857 4844 6601 8021 9850 | 0845 2558 3538 5164 6767 8373 9813 |
| 0811 2371 4015 5303 6782 8141 9885 | 0878 2631 3714 5306 6782 8412 9906 |
| 0956 2376 4050 5315 6784 8281 9928 | 0952 2666 3737 5664 6916 8661 9996 |
| 1070 2860 4070 5340 6974 8372 | 1006 2760 4219 5727 7109 8799 |
| 1144 2913 4122 5599 7014 8379 | 1117 2858 4227 5866 7149 8829 |
| 1297 3117 4159 5677 7068 8504 | 1118 2900 4284 5891 7201 8844 |
| 1392 3349 4185 5747 7085 8509 | 1236 3002 4288 5901 7304 8863 |
| 1401 3388 4238 5990 7096 8520 | 1357 3200 4299 5959 7314 8897 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:08/06/24

| DAY - THANGAM SERIES Dr No:242 | DAY - VAIRAM SERIES Dr No:101 |
|---|---|
| 1st Prize Rs.100000/- 576722 | 1st Prize Rs.50000/- 982313 |
| 2nd Prize Rs.7000/- 89840 | 2nd Prize Rs.7000/- 94470 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17302 20719 21209 23548 23598 | 13124 13446 18541 32417 41171 |
| 27168 40784 55774 80024 89986 | 44788 67376 75906 77560 90044 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0926 1208 1828 2379 4394 7756 7819 | 0543 0766 1341 3886 4797 5492 5545 |
| 8142 8283 9143 | 6023 6662 7154 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0273 1095 1266 2118 3730 5919 7729 | 1452 1705 2015 3236 4624 5120 7309 |
| 8655 8662 9733 | 7699 7980 9719 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0005 1448 2789 4719 5710 7574 9178 | 0031 1746 3530 4892 6042 7727 8907 |
| 0053 1549 2826 4730 5980 7610 9273 | 0090 1801 3694 4985 6160 7763 9045 |
| 0140 1560 3023 4859 6002 7746 9330 | 0405 1981 3844 4993 6201 7808 9110 |
| 0253 1652 3156 4910 6005 7802 9407 | 0418 2056 3877 5002 6288 7824 9142 |
| 0301 1712 3222 4922 6125 7840 9437 | 0558 2070 3956 5063 6304 7831 9166 |
| 0583 1737 3490 5013 6443 7864 9445 | 0573 2514 4111 5078 6426 7883 9291 |
| 0686 2039 3625 5017 6465 8280 9449 | 0822 2650 4168 5118 6483 8083 9398 |
| 0728 2046 3779 5050 6531 8331 9489 | 0930 2673 4233 5138 6634 8090 9580 |
| 0770 2168 4031 5201 6943 8395 9982 | 0940 3060 4274 5140 6641 8166 9771 |
| 0795 2226 4054 5265 7059 8478 9994 | 1059 3069 4310 5225 6881 8176 9838 |
| 0858 2276 4285 5502 7160 8673 | 1289 3171 4391 5592 6910 8243 |
| 0976 2343 4371 5518 7450 8816 | 1315 3179 4647 5723 7051 8322 |
| 1034 2554 4379 5626 7454 8844 | 1428 3215 4767 5811 7137 8536 |
| 1215 2664 4575 5632 7499 8970 | 1461 3271 4793 5936 7530 8537 |
| 1256 2770 4710 5686 7529 9004 | 1708 3420 4848 5942 7600 8870 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:08/06/24

| DAY - NALLANERAM SERIES Dr No:242 | DAY - MANI SERIES Dr No:101 |
|---|---|
| 1st Prize Rs.50000/- 134230 | 1st Prize Rs.50000/- 514714 |
| 2nd Prize Rs.7000/- 25815 | 2nd Prize Rs.7000/- 62766 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00037 05204 23252 23523 30450 | 01705 02768 08298 08864 24656 |
| 40753 44693 47606 53036 54453 | 32028 32938 60608 74112 79409 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1411 2982 3225 3427 4460 5066 5673 | 0648 1139 2292 2388 2713 2834 3122 |
| 6642 8846 9316 | 3997 5953 6735 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1304 1350 1711 2833 5763 7075 7318 | 1446 4120 4362 4799 5154 6560 7852 |
| 8112 9230 9847 | 7909 9613 9658 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 0816 2270 3728 5135 6894 8719 | 0004 1519 3150 4309 5998 7682 8703 |
| 0096 0826 2275 3765 5376 6968 8749 | 0053 1567 3277 4322 6403 7710 8854 |
| 0126 0904 2360 3829 5529 7025 8850 | 0195 1934 3306 4383 6495 7817 9041 |
| 0161 0985 2692 3892 5665 7315 8899 | 0303 2020 3348 4464 6554 7883 9268 |
| 0170 1129 2977 3913 5761 7355 9152 | 0684 2081 3383 4525 6557 7945 9315 |
| 0219 1210 3052 3920 5966 7558 9194 | 0733 2201 3414 4570 6731 7957 9396 |
| 0283 1264 3098 4004 6117 7809 9489 | 0743 2213 3763 4778 6807 8056 9484 |
| 0296 1345 3102 4132 6251 7919 9528 | 0764 2458 3801 4812 7053 8093 9700 |
| 0346 1369 3209 4240 6322 8015 9545 | 0793 2551 3819 4847 7235 8225 9728 |
| 0433 1634 3283 4395 6371 8167 9872 | 1030 2556 4066 5027 7367 8240 9894 |
| 0522 1682 3410 4410 6378 8403 | 1031 2591 4093 5478 7421 8315 |
| 0591 1942 3553 4613 6450 8406 | 1087 2832 4115 5513 7425 8316 |
| 0725 2014 3574 4747 6685 8449 | 1150 3003 4183 5534 7474 8355 |
| 0774 2104 3606 4811 6693 8462 | 1441 3092 4290 5897 7486 8384 |
| 0800 2206 3655 5025 6745 8624 | 1499 3109 4293 5987 7621 8625 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:08/06/24

| DAY - KUMARAN SERIES Dr No:242 | DAY - VISHNU SERIES Dr No:242 |
|---|---|
| 1st Prize Rs.50000/- 442148 | 1st Prize Rs.50000/- 652513 |
| 2nd Prize Rs.7000/- 67469 | 2nd Prize Rs.7000/- 42725 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12266 20701 22055 48094 51121 | 12674 13285 20912 31318 44874 |
| 59246 63126 70081 70208 84977 | 54388 61123 70224 85720 99875 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2152 2183 3026 3127 3895 4404 6293 | 0047 0568 2360 3464 4917 5779 5786 |
| 6664 8553 8976 | 5868 8549 9597 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0363 0969 2382 3201 4809 5014 6035 | 1387 1720 4704 4806 4860 6111 7706 |
| 6357 9025 9164 | 8220 9221 9319 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1840 3124 4873 6140 7279 8961 | 0403 1787 3344 5454 6825 7903 9010 |
| 0110 1872 3225 4939 6156 7360 9083 | 0404 1882 3979 5492 6941 8014 9124 |
| 0344 1878 3420 4979 6171 7507 9191 | 0505 1927 4029 5719 7008 8028 9173 |
| 0402 2091 3452 5178 6286 7550 9351 | 0599 1998 4047 5813 7095 8107 9250 |
| 0408 2125 3623 5215 6541 7591 9560 | 0619 2108 4164 5987 7172 8113 9276 |
| 0489 2201 3684 5219 6637 7601 9623 | 0646 2545 4254 6006 7178 8296 9334 |
| 0533 2276 3732 5278 6677 7713 9759 | 1132 2622 4276 6036 7244 8386 9740 |
| 0544 2498 3862 5287 6825 7773 9798 | 1206 2858 4669 6130 7316 8435 9761 |
| 0573 2539 3927 5422 6993 7804 9893 | 1252 2957 4737 6159 7463 8446 9793 |
| 1484 2771 3944 5523 7008 7862 9929 | 1279 3076 4965 6423 7512 8454 9841 |
| 1580 2804 4124 5727 7025 7988 | 1292 3093 5069 6429 7515 8482 |
| 1603 2860 4211 5890 7033 8273 | 1347 3149 5206 6443 7516 8784 |
| 1673 2865 4235 5988 7158 8311 | 1550 3291 5301 6545 7630 8898 |
| 1691 2943 4375 6004 7171 8372 | 1567 3308 5304 6575 7638 8906 |
| 1747 3085 4457 6129 7178 8583 | 1707 3327 5451 6760 7756 9004 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:08/06/24

| SWARNALAXMI SERIES Dr No:242 | DAY - LION SERIES Dr No:101 |
|---|---|
| 1st Prize Rs.50000/- 672812 | 1st Prize Rs.50000/- 836269 |
| 2nd Prize Rs.7000/- 94179 | 2nd Prize Rs.7000/- 36548 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15497 26505 26958 37809 48714 | 14555 25434 36909 47992 58601 |
| 59340 61272 72315 83199 83878 | 69941 71605 82983 93187 93625 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0426 0541 0557 1762 2344 2611 3049 | 0652 1964 2215 2386 2586 2974 4682 |
| 5215 5383 8263 | 6027 6121 9324 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0253 0966 1399 3391 4387 5008 5034 | 0934 1702 2114 2873 5008 5348 6423 |
| 5554 7575 8974 | 7527 8000 9818 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0084 1459 3070 5165 7001 8104 9259 | 0201 2033 3273 4947 6355 7588 8959 |
| 0089 1857 3078 5267 7008 8141 9267 | 0339 2067 3469 4950 6367 7628 9025 |
| 0411 1859 3342 5510 7009 8245 9553 | 0388 2081 3476 5020 6575 7643 9176 |
| 0500 2022 3386 5605 7027 8335 9590 | 0389 2284 3818 5074 6679 7688 9312 |
| 0532 2031 3418 5652 7288 8371 9715 | 0558 2346 3867 5093 6687 7884 9418 |
| 0690 2038 3685 5768 7367 8596 9724 | 0573 2396 3917 5317 6704 8104 9575 |
| 0718 2040 3798 5788 7611 8666 9766 | 0613 2450 3985 5513 7092 8112 9641 |
| 0720 2309 3934 5899 7614 8671 9792 | 0620 2565 4153 5522 7124 8203 9773 |
| 0807 2464 3978 5917 7711 8686 9801 | 0641 2580 4295 5846 7127 8262 9779 |
| 0833 2562 4100 5921 7720 8697 9961 | 0717 2871 4387 5938 7133 8570 9868 |
| 0986 2564 4578 6070 7725 8895 | 0823 2928 4444 5966 7372 8582 |
| 1100 2695 4634 6445 7831 8932 | 1187 2934 4458 5988 7414 8633 |
| 1115 2722 4964 6638 7900 8978 | 1278 2984 4820 6104 7458 8694 |
| 1160 2905 5001 6705 7937 9047 | 1333 3172 4876 6158 7480 8782 |
| 1170 2991 5025 6955 7977 9253 | 1581 3191 4913 6210 7584 8815 |

## వారం - వర్జ్యం

తేది : 09-06-2024, ఆదివారం, శ్రీ క్రోధి నామ సంవత్సరం, జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం, గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, తదియ మ.3.45, పునర్వసు రా.8.19, వర్జ్యం ఉ.8.01-9.39, 2) తె.4.46-6.27, దు.సా.5.00-5.53
శుభ సమయం : ఉ.10.00-10.45, సా.6.45-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా వుంటాయి. పనులలో తొందరపాటు వద్దు.

**వృషభం :** కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మిథునం:** సంఘంలో గౌరవం. ఆకస్మిక ధనలాభం. కుటుంబ సభ్యుల సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనుల్లో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం:** ఇంటి విషయాలపై శ్రద్ధ చూపుతారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు:** పనులు నిదానంగా సాగుతాయి. వివాదాలకు దూరంగా వుండండి. ధనలాభం.

**మకరం:** ఆరోగ్యం సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఋణాలు కొంత వరకు తీరుతాయి.

**కుంభం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం :** పాత మిత్రులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. ఉద్యోగ, వివాహయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

>> లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానుండగా.. పరీక్ష కేంద్రాల గేట్లను ఉదయం 10 గంటలకే మూసివేయనున్నట్టు అధికారులు తెలిపారు. 10 గంటల తరువాత వచ్చే వారిని పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరని స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి ఎటువంటి ఎలాక్ట్రానిక్ వస్తువులను అనుమతించరని ప్రకటించారు. హాల్ టికెట్‌పై మూడు నెలల లోపు దిగిన లేటెస్ట్ ఫోటోను అతికించుకొని రావాలని.. అది లేకపోతే పరీక్షకి అనుమతించబడరని స్పష్టం చేశారు. హాల్‌టికెట్‌లో ఉన్న సూచనలను తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో అత్యధికంగా 105 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా హైదరాబాద్‌లో 77, రంగారెడ్డి జిల్లాలో 93 కేంద్రాలను ఏర్పాటు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అతి తక్కువగా 9 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## చేపప్రసాదం ఆరంభం

>> అసౌకర్యం కలుగకుండా సూచనలు, సలహాలు ఇచ్చారు.పోలీసు విభాగంతోపాటు రెవెన్యూ అధికారులతోపాటు ఆయా విభాగాల అధికారులతో విధులను నిర్వహించారు.నగర పోలీసు కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో సెంట్రల్‌జోన్ డిసిపి ఆకాంక్ష్‌యాదవ్‌పర్యవేక్షణలో ట్రాఫిక్ డిసిపి,అదనపు డిసిపి,ఎసిపిలు, సిఐలు, ఎస్‌ఐలు అదనపు పోలీసుబలగాలతో ట్రాఫిక్ పోలీసులు బందో బస్తును ఏర్పాటు చేశారు. కాగా చేపప్రసాదం కోసం ఉత్తర భారతీయులు, అధికసంఖ్యలో తరలివచ్చారు.కాగా చేపప్రసాదం కోసం నగర ప్రజలు సాయంత్రం నుంచి చేప ప్రసాదం కోసం తరలిరావడం కనిపించింది. చేప ప్రసాదం కోసం దూర ప్రాంతాలనుంచి వేలాదిగా తరలివచ్చిన వారికి ఆహారపదార్థాలు అందించడంలో పలు స్వచ్ఛందసంస్థలు శక్తివంచన లేకుండా సహకరించాయి. విద్యుత్‌శాఖ,వాటర్‌వర్క్స్ , మత్స్య శాఖ, ఫైర్‌డిపార్ట్‌మెంట్, రెవెన్యూశాఖలు అస్తమా వ్యాధిగ్రస్థులు వారి సహాయకులకు నాంపల్లి ఎగ్జిబిషన్‌మైదానంలో ఉబ్బసం వ్యాధిగ్రస్తులకు పంపిణి చేసే చేపప్రసాదం పంపిణి కార్యక్రమంలో భాగంగా ప్రతియేటా మాదిరిగానే ఈయేడుకూడా బద్రివిశాల్‌పిత్తి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహార పంపిణి కేంద్రాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బద్రివిశాల్‌పిత్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం
fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 130 పేజీలు: 8+16 వెల: 8.00


**వయనాడ్ సీటుకు రాహుల్ గుడ్‌బై!**

**లోక్‌సభ ఫలితాలపై అంచనాలు తప్పాయి: పికె**

5లో

# మూడోసారి మోడీ



## ప్రధానిగా నేడు పదవీ ప్రమాణం

**ముహూర్తం సాయంత్రం 7.15 గం.**

**రాష్ట్రపతి భవన్ వద్ద భారీ ఏర్పాట్లు**

**పలు దేశాల అధ్యక్షులు, పిఎంలు సహా 8 వేల మంది అతిథులు రాక**

**ఢిల్లీకి చేరిన పలువురు ప్రముఖులు**


**మోడీతో పాటు మరికొందరు కేబినెట్ మంత్రుల ప్రమాణం**

**న్యూఢిల్లీ, జూన్ 8:** ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలోమూడోసారి ప్రధాని పదవిని చేపట్టనున్న ఎన్డీయే పక్షనేత నరేంద్రమోడీ ప్రమాణస్వీకారోత్స వానికి విదేశీ అతిథులు ఒక్కొక్కరుగా వస్తున్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతిభవన్‌లో మోడీ సాయంత్రం 7.15 గంటలకు భారత ప్రధానిగా ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమం కోసమని ఢిల్లీ మొత్తం భద్రతను కట్టుదిట్టంచేసారు. జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారిదేశ ప్రధాని అయింది నరేంద్రమోడీయే. ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్రపతి భవన్ పరిసరాల్లో మూడంచెల భద్రత ఏర్పాటుచేసారు. ఢిల్లీని నోఫ్లైజోన్‌గా కూడాప్రకటించారు. డ్రోన్‌లు, పారా గ్లైడర్లు, ఎయిర్‌బెలూన్స్ లాంటివి ఎగురవేయకుండా నిషేధం విధించారు. ఎన్ఎస్జీ కమాండోలు, స్నిఫర్లను మొహరించారు. రాష్ట్రపతి భవన్‌కు విశిష్ట అతిథులు వచ్చే మార్గాల్లో డ్రోన్లను మొహరించారు. నేతలు బసచేసే హోటళ్లు కట్టుదిట్టమైన రక్షణ వలయంలో ఉన్నాయి. స్కానింగ్ వంటి వాటికోసంకృత్రిమమేధ సాంకేతికతను వినియోగిస్తున్నారు. >>2

---

**ఈనాడు సంస్థల అధినేత, పద్మవిభూషణ్**

# రామోజీరావు ఇక లేరు



**అస్వస్థతతో ఆసుపత్రిలో కన్నుమూత**

**అధికార లాంఛనాలతో నేడు అంత్యక్రియలు**

**ఏపిలో 2 రోజులు సంతాప దినాలు**

**నేడు చిత్రపరిశ్రమ బంద్**

**నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని, సిఎంలు, ప్రముఖులు**



రామోజీరావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్8:** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు కన్నుమూశారు. ఈ నెల 5న ఆయనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవ డంతో హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుది శ్వాస విడిచారు. >>2

---

# నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

**31 జిల్లాల్లో 897 కేంద్రాలు ఏర్పాటు**

**10 గంటలకే గేట్లు మూసివేత**

**ఉదయం 10.30 నుంచి పరీక్ష**

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1కి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్ష నేడు(ఆదివారం0 నిర్వహించనున్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత జారీ చేసిన మొదటి గ్రూప్-1 నోటిఫికేషన్‌కి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్ష రెండు సార్లు జరిగి రద్దయిన తరువాత నేడు మరోసారి నిర్వహించనున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) పరీక్ష నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లను చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో నిర్వహిస్తున్నారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 897 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకి 4.03 >>2

---

అందరికీ వైద్యం
రాజీవ్ ఆరోగ్యశ్రీ

# ఆరోగ్యశ్రీలో 65 కొత్త చికిత్సలు

**1375 పాత చికిత్సలకు నగదు ప్యాకేజీ పెంపు**

**రూ.487 కోట్లు విడుదల చేసిన డి. సిఎం భట్టి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్8:** రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద యాంజియోగ్రామ్, పార్కిన్‌సన్,వెన్నుముక వంటి ఖరీదైన వ్యాధులకు చికిత్స,ప్రస్తుతం అమల్లో ఉన్న ఆరోగ్యశ్రీ పథకంలోని చికిత్సల ప్యాకేజీ ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వీటికి సంబంధించి రూ.497.29కోట్లు అవసరం కాగా శనివారం ఈ నిధులను >>2

---

# విపక్ష నేతగా రాహుల్

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం**

**భారత్ జోడో యాత్ర, న్యాయ్ యాత్రతో రాహుల్ కీలక పాత్ర పోషించారని సిడబ్ల్యుసి ప్రశంస**

**ఖర్గే అధ్యక్షతన సమావేశానికి సోనియా, ప్రియాంక, మనీష్ తివారి, సిఎం రేవంత్ ప్రభృతులు హాజరు**



శనివారం ఢిల్లీలో సిడబ్ల్యుసి సమావేశంలో పాల్గొన్న ఖర్గే, సోనియా, రాహుల్, వేణుగోపాల్ తదితరులు

**న్యూఢిల్లీ, జూన్ 8:** ఎన్నికలనంతరం తొలిసారి సమావేశం అయిన కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీలో ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని లోక్‌సభలోప్రతిపక్ష నాయకుడుగా నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి, కేరళలోని వాయనాడు రెండింటా కూడా భారీ మెజార్టీతో గెలిచారు. వర్కింగ్‌కమిటీ సమావేశం తర్వాత కాంగ్రెస్ ఎంపి కుమారి సెల్జా మాట్లాడుతూ రాహుల్‌గాంధీని లోక్‌సభ పక్ష నేతగా ఎన్నికచేయాలని వర్కింగ్ కమిటీ నిర్ణయించిందనిఅ న్నారు. అలుప్పూజనుంచి కొత్తగా లోక్‌సభకు ఎన్నికయిన కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ వర్కింగ్‌కమిటీ ఏకగ్రీవంగా రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేత బాధ్యతలు తీసుకోవాలని కోరిందని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ విజయానికి రాహుల్‌గాంధీ విశేష కృషిచేసారని అన్నారు. భారత్‌జోడోయాత్ర, భారత్‌జోడో న్యాయ్‌యాత్ర రెండూ విజయవంతంగా నిర్వహించి పార్టీకి జవసత్వాలు మరింతగాపెంచారని సమావేశంలో నేతలు ప్రశంసించారు. జాతీయ రాజకీయాల్లో ఈ రెండుయాత్రలు ఎంతో కీలక పాత్రపోషించాయని, లక్షలాది పార్టీ వర్కర్లు, కోట్లాది మంది ఓటర్లలో విశ్వాసాన్ని పెంపొందించాయని అన్నారు. రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారం ఏకైక లక్ష్యంతో నడిచిందని, రాజ్యాంగపరిరక్షణ ఏకైక అజెండాతో ముందుకువెళ్లిందని అన్నారు. పాంచ్‌న్యాయ్; పచ్చీస్ గ్యారంటీ పథకం కూడా ఎన్నికలప్రచారంలో విశేషంగా పనిచేసిందని అత్యంత ప్రభావం చూపించిందని అన్నారు. రెండుయాత్రల్లోను ప్రజలతో మమేకం అయి రాహుల్ వారి సమస్యలను విన్నారని అన్నారు. రైతులు, యువత,మహిళలు, కార్మికులు,దళితులు, ఆదివాసీలు, ఒబిసిలు, మైనార్టీలు అన్ని వర్గాలు కూడా రాహుల్ యాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని పార్టీసమావేశంలో నేతలుప్రశంసించారు. ఎఐసిసి చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ చీఫ్ సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, మనీష్ తివారి, డికె శివకుమార్,రేవంత్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. సమావేశం తర్వాత కాంగ్రెస్ ఎంపి ప్రమోద్ తివారి మాట్లాడుతూ రాహుల్ గాంధీ లోక్‌సభలోప్రతిపక్ష నేత అవుతారని, వర్కింగ్ కమిటీ విజ్ఞప్తిని ఆయన స్వీకరిస్తారని అన్నారు. భయమెరుగని >>2

---



**నీట్ అవకతవకలపై**

# విచారణ జరపండి

**ఉన్నతస్థాయి ఎక్స్‌పర్ట్ కమిటీని వేయాలి**

**కేంద్రాన్ని డిమాండ్ చేసిన కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్8:** నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందిస్తూ హైలెవల్ ఎక్స్‌పర్ట్ కమిటీ ద్వారా విచారణ జరపించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన కీలకమైన ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది వైద్య విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ ఎగ్జామ్‌కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చూస్తుంటే కచ్చితంగా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం నీట్ ఎగ్జామ్‌లో 67 మంది విద్యార్థులు 720కి >>2

---

# బిజెపి ఎంపీలంతా ఢిల్లీ బాట

**కేంద్ర పదవుల కోసం ముమ్మర యత్నాలు**

**కిషన్‌రెడ్డి మంత్రిగా కొనసాగింపు!**

**కొత్తవారికి రాష్ట్ర అధ్యక్ష పదవి!**



**హైదరాబాద్, జూన్ 8 ప్రభాతవార్త:** రాష్ట్రం నుంచి గెలుపొందిన బిజెపి ఎంపిలు అందరూ హస్తినలోనే ఉన్నారు. గత రెండు రోజుల క్రితం ఢిల్లీకి వెళ్లిన నేతలు కేంద్ర మంత్రి పదవుల కోసం తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. అయితే ఈ మంత్రి పదవులు ఎవరు వరిస్తాయన్నది ప్రస్తుతం చర్చనీయాశంగా మారింది. కేంద్ర మంత్రి పదవుల్లో ఏపి, తెలంగాణ వాటలపై ప్రస్తుతం చర్చ నడుస్తుంది. ఎన్‌డిఎలో టిడిపికి కీలకంగా మారడంతో పాటు ఎనిమిది ఎంపిలు తెలంగాణ నుంచి గెలుపొందారు. ఈక్రమంలో కేంద్ర మంత్రి పదవులపై రెండు రాష్ట్రాలకు కీలకంగా మారాయి. రాష్ట్రానికి ఎన్ని కేంద్ర మంత్రి పదవులు వస్తాయి? అన్నది తేలాల్సి ఉంది. మరోవైపు ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి కొనసాగిస్తారా? లేదంటే కొత్తవారికి అవకాశం ఇస్తారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. రాష్ట్ర నుంచి గెలుపొందిన ఎనిమిది మంది ఎంపిలు తమతమ ఈక్వేషన్స్‌తో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నాకే తక్కువ అంటూ కేబినెట్ బర్త్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే హస్తినలో నేతలు లాబీయింగ్ చేస్తున్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో ఎన్‌డిఏ సర్కారు కొలువుదీనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎంపిలు కేంద్ర మంత్రి పదవుల కోసం తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 2019లో మోడి సర్కార్‌లో కిషన్‌రెడ్డికి కేంద్ర పర్యాటకశాఖ మంత్రి పదవి దక్కింది. అప్పుడు నలుగురు ఎంపిలు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ ఇప్పుడు రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపిలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నుంచి గెలుపొందడంతో పాటు కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో కిషన్‌రెడ్డిని కొనసాగిస్తారా లేదా అన్న అంశం ప్రస్తుతం చర్చనీయాశంగామారింది. కొత్తవారికి అవకాశం దక్కుతుందా? అన్న అంశంపై చర్చ జరుగుతుంది. కేంద్ర మంత్రి పదవితో పాటు రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఏదో ఒకటి మాత్రం ఇవ్వాలని అధిష్టానం భావిస్తుందని పలువురు నేతలు అంటున్నారు. కేంద్ర మంత్రి పదవి ఇస్తే, రాష్ట్ర అధ్యక్ష పదవి వదులుకోవాల్సి వస్తుంది. అప్పుడు రాష్ట్ర అధ్యక్ష పదవికి కొత్తవారిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. మరోవైపు కేంద్ర మంత్రి పదవుల కోసం మహబూబ్‌నగర్ ఎంపిగా గెలుపొందిన డికె అరుణ, మల్కాజిగిరి గెలుపొందిన ఈటల రాజేందర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్, ఎస్టీ కోటాలో గోడెం నగేష్, చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వీరిలో ఎంత మందికి పదవులు దక్కుతాయన్నది వేచూడాల్సి ందే.

మరోవైపు ఎనిమిది ఎంపిలలో కేంద్ర మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేయడంతో పాటు పలువురు నేతలు రాష్ట్ర అధ్యక్ష పదవి అయినా దక్కితే చాలు అని ఒకరిద్దరు ఎంపిలు భావిస్తున్నారు. బిసి వర్గానికి చెందిన ఓ నేత ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏదైనా ఒక కీలక స్థానంలో ఉండేవిధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సి ందే. రాష్ట్ర బిజెపి ఎంపిలు మరోవారం పాటు ఢిల్లీలోనే ఉండనున్నట్లు సమాచారం.

---

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**ఆరుగురు మావోయిస్టుల మృతి.. పెద్ద ఎత్తున ఆయుధ సామాగ్రి స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజన్**

7లో

---



శనివారం హైదరాబాద్‌లో బత్తిని కుటుంబసభ్యుల నుండి చేప ప్రసాదం స్వీకరిస్తున్న మంత్రి పొన్నం

# చేపప్రసాదం ఆరంభం

**వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఉబ్బసం బాధితులు.. తొలుత స్వీకరించిన మంత్రి పొన్నం**

**హైదరాబాద్ (గోషామహల్), జూన్ 8ప్రభాతవార్త:** ప్రతియేటా మృగశిరకార్తె బత్తిని కుటుంబీకులు ఆస్తమా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పంపిణి చేసే చేప ప్రసాదానికి శుక్రవారం భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో తరలిరావడం కనిపించింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొర చూపడంతో చేపప్రసాదం పంపిణి ప్రశాంతంగా జరుగుతుంది.నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బత్తిని కుటుంభీకులు పంపిణి చేసే చేపప్రసాదాన్ని తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్,మంత్రి పోన్నం ప్రభాకర్‌గౌడ్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్‌యాదవ్, శాసనసభ్యులు డి.నాగేందర్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, మేయర్ విజయలక్ష్మిలు ప్రారంభించారు. చేపప్రసాదాన్ని స్వీకరించారు. చేపప్రసాదానికి భారీ ఎత్తు_న్న ఉబ్బసం వ్యాధిగ్రస్థులు చేపప్రసాదం వేసుకునేందుకు తరలిరావడం కనిపించింది. బత్తిని సోదరులు తయారు చేసిన చేపప్రసాదం వేసుకునేందుకు గాను క్యూలో నిల్చున్నారు. ప్రసాదం కోసం గత ఏడాదికంటే ఈయేడాది ఉబ్బసం వ్యాధి గ్రస్తుల స ంఖ్యపెరిగే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నగర ఇన్‌చార్జ్ మంత్రి పోన్నం ప్రభాకర్‌గౌడ్ రంగంలోకి దిగి చేపప్రసాదం ఏర్పాట్లపై గ్రేటర్ హైదరాబాద్‌లో వివిధ విభాగాలకు చెందిన అధికారులకు ఆదేశాలు జారీ చేస్తు ఏర్పాట్ల విషయంలో వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే రోగులతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. ఎప్పటికప్పుడు అధికారులతో చర్చిస్తూ ఎలాంటి >>2

**చేపప్రసాదానికి వచ్చి గుండెపోటుతో మృతి**

6లో

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు రాజకీయాలకు గుణపాఠంగా నిలిచాయి. ప్రాంతాలు, వర్గాలతో ప్రమేయం లేకుండా ఏకపక్షంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. పాలన నచ్చలేదన్న విషయాన్ని నిర్మోహమాటంగా వెల్లడిచేశారు. ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు ఒకే రకమైన ఫలితాలు వెల్లడయ్యాయి. హేమాహేమీలు ఓట్ల సునామీలో కొట్టుకుపోయారు. ఓటమి అంటే ఎరుగని వారు చతికిలపడ్డారు. కులాలు, మతాలు ఒక్కటై పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లాయి. ఎన్నికల వేళ ప్రశాంత వాతావరణం తుఫాను ముందు పరిస్థితులను తలపించింది. ఎక్కడా ఓటర్లు తమ మనోభావాలను వెల్లడిచేయలేదు. రాజకీయ విశ్లేషకులు, సర్వేసంస్థలు, వ్యూహకర్తలు సైతం ఓటర్ల మనోగతాన్ని అంచనా వేయలేకపోయారు. అయితే ఓటర్లు వ్యవహరిస్తున్నతీరు కసికొద్దీ ఓట్లు వేస్తు



న్నారని మాత్రం అర్థం అయ్యింది. మహిళలు సైతం తమ ఖాతాల్లో డబ్బులు పడినా దానిని పట్టించుకోకుండా అభివృద్ధికి ఓటువేశారు. అభివృద్ధి తరువాతే సంక్షేమం ఉండాలన్న సందేశాన్ని నిర్మోహమాటంగా వెల్లడి చేసినట్లు ఎన్నికల ఫలితాలు స్పష్టంచేశాయి. పరాజయం పొందిన వైసీపీకి కాని, విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ కూటమికి గాని ఇలాంటి ఫలితాలు ఉంటాయని ఊహించలేకపోయారు. ప్రజల మనోగతానికి అనుగుణంగా సేవలందించకపోతే ఫలితం ఎలా ఉంటుందో ఓటర్లు వెల్లడిచేశారు. తెలంగాణ ఓటర్లు కూడా అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపుగా ఇదేతీర్పు ఇవ్వడం విశేషం.

# అంచనాలకు అందని ఎన్నికల ఫలితాలు

**మురళీధర్ శ్రీవాస్తవ**

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు సునామీని సృష్టించాయి. తెలుగుదేశం పార్టీ కూటమి గెలుస్తుందని ముందు నుంచే సంకేతాలు ఉన్నప్పటికీ ఈ స్థాయిలో ఫలితాలు వస్తాయని ఎవ్వరూ ఊహించలేదు. చివరకు ఎగ్జిట్ పోల్ సర్వేలు కూడా సరైన నివేదికలను వెల్లడి చేయలేకపోయాయి. కొన్ని సర్వే సంస్థలు వాస్తవ విరుద్ధమైన నివేదికలు వెల్లడించడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ప్రచారం సమయంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన సభలకు జనాలు వెల్లువలా తరలివచ్చారు. వీరిలో కొందరిని డబ్బు చెల్లించి తీసుకువచ్చారన్న ఆరోపణలు ఉన్నప్పటికీ ఇసుక వేస్తే రాలనంతగా జనాలు హాజరయ్యారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లా మేదరమెట్ల వద్ద జాతీయ రహదారి పక్కన నిర్వహించిన సభకు రికార్డుస్థాయిలో ప్రజలు హాజరయ్యారు. కేవలం సగం మంది మాత్రమే సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అంతకుమించిన జనాలు కొన్ని కిలోమీటర్ల దూరంలో నిలిచిపోవల్సి వచ్చింది. సభ సందర్భంగా ఏర్పడిన రద్దీ తొలగి సాధారణ పరిస్థితులు ఏర్పడటానికి సుమారు ఐదారు గంటలు పట్టింది. ఇలాంటి తరుణంలో వైసీపీకి ఎన్నికలలో ఓటర్లు ఇచ్చిన తీర్పు మింగుడుపడని విధంగా ఉంది. తెలుగుదేశం పార్టీ నేతలు సైతం తాము విజయం సాధిస్తామని నమ్మకంతో ఉన్నా ఇంతటిఅఖండ మెజారిటీ వస్తుందని, ప్రజలు ఈ స్థాయిలో తమకు మద్దతు పలుకుతారని కలలో కూడా ఊహించలేకపోయారు. ఈనెల 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రారంభమైన రెండు గంటల వ్యవధిలోనే వైసీపీ చతికిలపడిపోయిందని అర్థం అయిపోయింది. ఊహించని రీతిలో కేవలం 11 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గత ఎన్నికలతో పోలిస్తే పూర్తి విభిన్నమైన తీర్పును ఓటర్లు అందించారు. పోలింగ్ సమయంలో ఓటర్లు వ్యవహరించిన తీరు పరిశీలిస్తే వారు కసికొద్దీ ఓటింగ్‌లో పాల్గొన్నట్లు అర్థం అయ్యింది. 3 వేల 500 పోలింగ్ కేంద్రాల్లో అర్ధరాత్రి 12గంటలు దాటే వరకు కూడా లైన్లలో నిలబడి ఓట్లు వేశారు. రాష్ట్రం విడిపోయిన తరువాత జరిగిన ఎన్నికలలోనే కాదు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు కూడా ఇంతటి స్పందన కలగలేదు. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచుతామని ఎన్నికల కమిషన్ అధికారులు పదేపదే ప్రకటనలుచేశారు. అయితే పోలింగ్ పరిస్థితులను పరిశీలించిన తరువాత ప్రజల్లో ఎక్కడో ఆందోళన ఉందని, కసిగా పోలింగ్‌లో పాల్గొంటున్నారని అధికారులు అర్థం చేసుకున్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కంటే సంక్షేమానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా ప్రభుత్వం నుంచి ఉచితంగా డబ్బుఅందేలా చూశారు. వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలు బయటకు రాకుండా వారి ఇళ్లకే వెళ్లి డబ్బు ఇచ్చారు. దీనితో ప్రజలు జగన్‌కు అండగా ఉంటారని భావించారు. అభివృద్ధి ఎవరికి కావాలి, డబ్బు పడితే చాలు ప్రజలు ఓట్లు వేస్తారన్న నమ్మకం సరైనది కాదని విజ్ఞులైన ఓటర్లు స్పష్టం చేశారు, ఆ స్పష్టం చేయడం కూడా దిమ్మదిరిగే విధంగా చెప్పారు. జగన్ మాటల్లోనే చూస్తే సుమారు రెండున్నర లక్షల కోట్ల రూపాయలు బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా డబ్బు అందేలా చేశారు. దీనితో డబ్బును చూసి ప్రజలు తమకు అండగా నిలుస్తారని విశ్వాసంతో ఉన్నారు, అయితే ప్రజల ఆలోచనాధోరణి మరో విధంగా ఉంది. తమకు సంవత్సరాలనికి పది నుంచి 15 వేల రూపాయలు ఇచ్చి అభివృద్ధిని మరిచిపోవడం వల్ల తమ కుటుంబాలు ఉపాధి కోల్పోయారని ఆలోచించారు. ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణ రంగం కుప్పకూలింది. ఈ రంగంలో పనిచేసే లక్షలాది మంది మేస్త్రీలు, కూలీలు, కంట్రాక్టర్లు, ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. నాసిరకం మద్యంతో ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. ప్రతి గ్రామంలోను లివర్ దెబ్బతిని మంచాన పట్టిన మందుబాబుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఊహ తెలిసినప్పటి నుంచి తాగుతున్న తన పెనిమిటి ఈరోజు మంచానికి ఎందుకు పరిమితం అయ్యాడని అట్టడుగు వర్గాలమహిళలు ఆలోచించడం ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్సకు వెళితే కనీస వైద్య సౌకర్యాలు లభించలేదు. ఆరోగ్యశ్రీ ఉంది కదా అని ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే కొన్ని రోగాలకు మాత్రమే చికిత్స అందింది. తరువాత గత రెండేళ్లుగా ఆ స్థాయిచికిత్స కూడా అందలేదు. తమకు అందాల్సిన నిధులు ఆరోగ్యశ్రీ నుంచి రాలేదని, డబ్బు కట్టి వైద్యం చేసుకోవాలని ప్రైవేటు ఆసుపత్రులు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. పాఠశాలల్లో ఇంగ్లీషు బోధన ప్రవేశపెట్టడం కూడా ఇబ్బందికరంగా మారింది. గ్రామాల్లో ప్రాథమిక తరగతుల్లో తమకు తెలిసిన తెలుగు భాషలో చదివితే క్రమంగా వారు పై చదువులకు వెళ్లే అవకాశం ఉండేది. అయితే అర్థం కాని ఇంగ్లీషును ఒంటపట్టించుకోలేక చిన్నారులు ఇబ్బందులు పడ్డారు. చదువంటేనే భయంతో వణికిపోవడం జరిగింది. తన కన్నబిడ్డలు చదువుకు దూరం అవ్వడం తల్లులు తట్టుకోలేకపోయారు. రోడ్లు అధ్వాన్నంగా తయారయాయ్యి. పక్క గ్రామాలకు వెళ్లాల్సి వస్తే గతుకుల రోడ్డుపై ప్రయాణానికి కుదుపులతో ఒళ్లు హూనం అయ్యేది. ఐదేళ్ల క్రితం చక్కగా ఉన్న రోడ్లు ఇప్పుడు ఇలా ఎందుకు మారాయని వారు తమలోతాము ప్రశ్నించుకున్నారు. మరోపక్క చిన్నా చితకా కాంట్రాక్ట్ పనులు చేసి తమ కుటుంబంతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించుకునే కాంట్రాక్టర్లు ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోవడంతో ఇళ్లకే పరిమితం అయ్యారు. అప్పోసొప్పో చేసి పనులు పూర్తి చేస్తే వాటి బిల్లులు మంజూరు అయ్యేవి కావు. తాత ముత్తాతల నుంచి ఉన్న ఇంట్లో చిన్నమరమ్మత్తు చేయాలన్నా ఇసుక అవసరం అయ్యేది. ఇసుక కోసం ప్రయత్నిస్తే రెట్టింపు డబ్బును గుంజుకునే వారు. గట్టిగా ప్రశ్నిస్తే ఈ సొమ్ము తమజేబుల్లోకి కాదని ఎమ్మెల్యేలకు పంచుతున్నామని, అనుమానం వస్తే అక్కడికి వెళ్లి అడగాలని ఇసుక మాఫియా ఘాటుగా సమాధానం ఇచ్చేది. ఇక ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. తమకు న్యాయంగా రావాల్సిన డిఏలు, ఇతర సౌకర్యాలు నిలిచిపోయాయి. దీనికోసం పోరాటాలు చేయాల్సి వచ్చింది. న్యాయం కోసం రొడ్డెక్కితే పోలీసులు కేసులుపెట్టి అరెస్ట్ చేసేవారు. గట్టిగా ప్రశ్నించిన నాయకులపై థర్డ్ డిగ్రీని ప్రయోగించిన సందర్భాలున్నాయి. విశాఖపట్నంలో డాక్టర్‌సుధాకర్ ఆసుపత్రులో సౌకర్యాలు లేవని, కనీసం దూది కూడా తమకు పూర్తి స్థాయిలో లభించడం లేదని మొరపెట్టుకున్నాడు. దీనితో కక్ష పెంచుకున్న ప్రభుత్వం అతనిని హింసించిపిచ్చోడని ముద్రవేసి చివరకుఅతను చనిపోయే పరిస్థితి తీసుకువచ్చింది. ఈ ఘటన వైద్యరంగంలో పనిచేస్తున్న వారిలో అంతర్మథనానికి దారితీసింది. రేపు తమ పరిస్థితి కూడా అంతేకదా అన్నఆందోళన వారినికంటిపై కునుకు లేకుండా చేసింది. ఈవిధంగా అనేక రంగాల్లో వైఫల్యాలు చాపకింద నీరులాపనిచేశాయి. ఎన్నికల పోలింగ్ సమయంలో ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందు లకుపరిష్కారం లభించాలని ఓట్ల రూపంలో చూపించారు. విచిత్రం ఏమిటంటే ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు పోలింగ్ సమయానికి తిరిగి వచ్చి ఓట్లలో పాల్గొన్నారు. విదేశాలనుంచి విమానాల్లో తరలివచ్చారు. తిరుగుబాటు ఏస్థాయిలో ఉంటుందో చవిచూపించారు. భవిష్యత్తులో రాజకీయపార్టీలు వ్యవహారశైలికి ఇవి ఒక గుణపాఠంగా ఈఎన్నికలు నిలచాయనడంలో సందేహంలేదు. ●



ఉత్తరప్రదేశ్

# ఆదుకోని అయోధ్య!

**ఎ.వి.వి ప్రసాద్**

జడివాన వెలిసింది. విరిగిన చెట్లెన్నో, ఒరిగిన ఇళ్లెన్నో లెక్కలు వేసుకొనే తంతుసాగుతోంది. సుడిగాలి వచ్చి వెళ్లిన తర్వాత కనిపించే దృశ్యంకొంత ఆందోళనకరంగానే ఉంటుంది. బలహీనపడిన కట్టడాలు ఒరిగిపోవడమూ సహజమే, సత్తువలో పించిన చెట్టుకొమ్మలు విరిగిపోవడమూ సహజమే. 18వ లోక్‌సభకు జరిగిన ఎన్నికలు అటువంటివే. మహావృక్షంలా ఎదిగిపోయామని మురిసిపోయిన వారి కొమ్మలు చాలా విరిగిపోయాయి. భూస్థాపితం అయిపోతున్నామని వగచిన కొన్ని పార్టీల పునాదులు మళ్లీ గట్టిపడడంతో వాటికి మళ్లీ కొమ్మలు రావడం మొదలయింది. మొదటిది బిజెపి అయితే, రెండవది కాంగ్రెస్. దేశంలో అత్యధిక ఎంపి సీట్లు అంటే 80 ఉన్న రాష్ట్రంగా, దేశాన్ని ఎంతో ప్రభావితం చేసే రాష్ట్రంగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఈ రెండుపార్టీల పరిస్థితిని చూస్తే ఎన్నికల సుడిగాలి ఈ రాష్ట్రంలో ఆరెండు పార్టీలపై చాలా ప్రభావాన్నే చూపిన విషయం అర్థమవుతుంది. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఈ రాష్ట్రం తరువాత బిజెపికి కంచుకోటగా మారింది. ఏజాతీయపార్టీ అయినా ఈ రాష్ట్రంలోనే తన జాతకాన్ని పరీక్షించుకుంటూ ఉంటుంది. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్నప్పుడు పండిట్‌నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్‌గాంధీ, సోనియాగాంధీ చివరగా రాహుల్‌గాంధీ దాకా నెహ్రూ కుటుంబాన్ని ఈ రాష్ట్రం అక్కున చేర్చుకుంటూ వస్తోంది. అయితే బిజెపి ప్రభంజనం మొదలైన తర్వాత, సమాజ్‌వాది, బహుజనసమాజ్ వంటి పార్టీలు పెరగడం మొదలైన తర్వాత కాంగ్రెస్ వెనుకబడిపోయింది. అక్కడ మళ్లీ నిలదొక్కుకొనడానికి, గత ప్రాభవాన్ని నిలబెట్టుకొనడానికి కాంగ్రెస్‌ఎంతో ప్రయత్నించింది కానీఫలితం లేకపోయింది. ములాయంసింగ్ యాదవ్ ఉన్నప్పుడే సమాజ్‌వాది పార్టీకి ఊడలు దిగడం మొదలుపెట్టాయి. కాన్షీరాం ఉన్నప్పుడే బహుజన సమాజ్‌కు కొత్తకొమ్మలు అనేకం పెరిగాయి. ఈ రెండింటిని దాటి బిజెపి యుపిలో కూడా మహావృక్షంలా ఎదిగేసరికి కాంగ్రెస్ ముడుచుకొని కూర్చోవలసి వచ్చింది. అమేథి నుంచి వాయనాడ్‌కు రాహుల్ పరుగు తీసింది అందుకే. కాలచక్రం తిరుగుతూంటుంది. అంకెలు తారుమారవుతుంటాయన్నట్లుగా గత ఎన్నికల్లో బిజెపి అత్యధికసీట్లు సాధించి దేశంలో అగ్రశ్రేణి పార్టీగా అవతరించింది కానీ అదే పార్టీ ఈ ఎన్నికల్లో తోకముడిచింది. ఎన్డీయే సీట్లు గత ఎన్నికల్లో 62 కాగా, ఈ ఎన్నికల్లో 33కు పడిపోయాయంటే సమాజ్‌వాది, కాంగ్రెస్‌లు ఆ మేరకు ముందుకు వెళ్లాయనే విషయం స్పష్టమవుతుంది. ముఖ్యంగా అయోధ్యనే నమ్ముకొన్న బిజెపికి అదే అశనిపాతంలా తగిలిందేమో! అనికూడాఅనిపిస్తుంది. యుపిలోని అయోధ్య, వారణాసిపై ఎక్కువ దృష్టిని కేంద్రీకరించిన ప్రధాని మోడీ వారణాసిలో తాను స్వయంగా పోటీచేసి అయోధ్యలో రామమందిర పునర్నిర్మాణానికి తీవ్రమైన కృషి చేశారు. అయోధ్యలో బాలరాముని పునఃప్రతిష్టలో మోడీచొరవను, అకుంఠిత దీక్షను ఎవరూకాదనలేరు. హిందువుల తీరని కలగా



ప్రధాని మోడీ

మిగిలిన అయోధ్య ఆలయాన్ని నిర్మించి, ఆ ఆలయ ప్రారంభానికి అన్నీతానేఅయి నిలిచిన ప్రధానిగా మోడీ చారిత్రక ప్రాధాన్యాన్ని కూడా ఎవరూ తగ్గించలేరు. ఆయన చేపట్టిన ఈ కార్యక్రమం ఎన్నికలలో తమకు ఎక్కువ అనుకూలిస్తుందనే బిజెపి భావించింది. హిందువుల 'రామ' సెంటిమెంట్ రాజకీయంగా తమకు చాలాసీట్లు తెచ్చిపెడుతుందనే బిజెపిఅగ్రనాయకత్వం భావించింది. ఆ ధీమాతోనే ఈసారి 400 సీట్లు తప్పక సాధిస్తామనే ప్రకటనలు కూడా చేశారు. ప్రధాని మోడీకూడా పలుమార్లు అదేవిశ్వాసం వ్యక్తంచేశారు. కానీ ఎన్నికల్లో ఆ ఓట్లు, ఆ సీట్లు రాకపోవడం బిజెపినేకాదు, రాజకీయ పరిశీలకులందరిని ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది. అయోధ్య ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో కూడా బిజెపి ఓడిపోయింది. అక్కడ సమాజ్‌వాది అభ్యర్థి విజయం సాధించారు. అయోధ్య ప్రభావం దేశమంతా కనిపించకపోతే ఆశ్చర్యపోనక్కరలేదు. కానీ అయోధ్యలో కూడా ఎందుకు కనిపించలేదన్నదే బిజెపికి అంతుపట్టని విషయంగా మారింది. ఆ పార్టీ అయోధ్యపైన, రాముడిపైన చాలా ఆశలే పెట్టుకొంది. ఈసారి 400మార్కుచేరితేఅటువంటి మరికొన్ని ప్రయోగాలు కూడా చేయాలని భావించింది. మధురవైపు కన్నెత్తి చూసింది. ప్రణాళికలు రూపొందించుకుంటోంది. కానీ ఎన్నికల ఫలితాలు అశనిపాతంలా తగిలేసరికి కొంత డీలాపడిపోయింది. గత ఎన్నికలలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగిన బిజెపి ఈసారి దేశవ్యాప్తంగా సీట్లు తగ్గిపోయి కనీసంమెజారిటీ మార్కునికూడా చేరలేకపోయింది. కనీస మెజారిటీకి 272 స్థానాలు రావలసిఉండగా 240దగ్గరే బిజెపి ఆగిపోయింది. అయోధ్యలోగాని, ఆ ప్రాంతం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో గాని, ఆ రాష్ట్రమైన యుపిలోగాని బిజెపి ఎటువంటి ప్రభావం చూపలేకపోవడంతో రాముడు తమనుకరుణించలేదా? అనే ఆలోచనలో బిజెపి నేతలు పడినట్లు కనిపిస్తోంది. యుపి ముఖ్యమంత్రిగా యోగిఆదిత్యనాథ్ ఇప్పటిదాకా మంచి మార్కులే సాధించారు. పారిశ్రామికంగా కూడా రాష్ట్రం గతంలో కంటె మెరుగైన ఫలితాలనే సాధిస్తోంది. అయినా బిజెపిచాలా వెనుకబడిపోయింది. ప్రధాని స్వయంగా పోటీ చేసిన వారణాసిలో మళ్లీ విజయం సాధించడంలో ఆశ్చర్యం లేకపోయినా, ఆయన పోటీ చేసిన రాష్ట్రంలో బిజెపి వెనుకబడి పోవడమే అందరిలో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రధానిమోడీ మెజారిటీ కూడా 4.79లక్షల నుంచి 1.52లక్షలకు పడిపోయిందంటే అదిమరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. కాశీవిశ్వనాథుని మీద, అయోధ్య రాముని మీద మోడీకి అపారమైన భక్తిప్రపత్తులున్నాయి. ఆ అభిమానంతోనే వారణాసి, అయోధ్యల అభివృద్ధికి ఆయనప్రత్యేకమైన చాలాచర్యలు తీసుకొనిఎంతో అభివృద్ధిచేశారు. అయితే ఎన్నికల్లో దానికి అనుగుణమైన ఫలితాలు లభించకపోవడం బిజెపిలోనే అంతర్మథనానికి దారితీసింది. గత ఎన్నికల్లో ఒక్క సీటుకుపడిపోయిన కాంగ్రెస్ ఈసారి ఆరు సీట్లు సాధించి మళ్లీతలెత్తుకోగలిగింది. అదే సమయంలో బిజెపిసగం సీట్లను కోల్పోయి తలదించుకొంది. ●

మెక్సికో

# అధ్యక్షపీఠంపై తొలిమహిళ!

**గన్ని మోహన్**

ఉత్తర అమెరికా దేశం డ్రగ్స్, స్మగ్లింగ్‌కు భారీ అడ్డాగా నిలిచిన మెక్సికో దేశానికి తొలిసారి ఒక మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ పదవికోసం ఇద్దరూ మహిళలే పోటీపడినా ఒక పర్యావరణ శాస్త్రవేత్తను ఈ పదవి వరించింది. క్లాడియా షీన్‌బామ్ మెక్సికో రాజకీయ చరిత్రలో తొలిమహిళా అధ్యక్షురాలిగా ఎన్నికై ఈ ఘటన సాధించారు. గత వారంలో జరిగిన ఎన్నికల్లో 60శాతానికిపైగా ఓట్లను సాధించి ఆమె ప్రజల మనసుల్లో ముద్ర వేసుకున్నారని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఆమెకు ప్రత్యర్థిగా ప్రముఖ వ్యాపారవేత్త జోచిల్ గాల్వెజ్ చివరికంటూ ఆమెకు పోటీగానే నిలిచినా 30శాతం పాయింట్ల ఆధిక్యతతో షీన్‌బామ్‌ను విజయం వరించింది. ఆమె అద్వితీయ విజయానికి ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రెడార్‌కూడా కీలకం అయ్యారు. ఒబ్రెడార్ తనకు రాజకీయ గురువు అని చెపుతున్న ఆమె అతని శిష్యరికంలోనే మెక్సికో సిటీ మేయర్‌గా కూడాపని చేసారు. వచ్చే అక్టోబరు ఒకటవ తేదీ ఆమె అధ్యక్ష పగ్గాలు చేపట్టనున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు చేపట్టిన అభివృద్ధిబాటలోనే తానుసైతం వెళతానని ఎన్నికల విజయోత్సవ ప్రసంగంలో చెప్పిన షీన్‌బామ్ ప్రజలను నిరాశపరిచే చర్యలు నిర్ణయాలు తీసుకోబోనని ఖరాఖండిగా చెప్పింది. వాతావరణ మార్పులపై చేసిన అధ్యయనం, విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో రాణించడం వంటివి షీన్‌బామ్‌కు కలిసొచ్చాయి. వీటి ఆధారంగానే ప్రస్తుత అధ్యక్షుడు ఒబ్రెడార్ ఆమెను మెక్సికో సిటీ మేయర్‌గా ఉన్న సమయంలోనే పర్యావరణ కార్యదర్శిగా కూడా నియమించారు. రాజకీయాల్లోకి అరంగేట్రం చేసినప్పటి నుంచి ఆమె పలు రికార్డులు సొంతం చేసుకున్నారు2018లో ఆమె మెక్సికో సిటీకి మొదటి మహిళా మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. అధ్యక్షపదవికి పోటీ చేసేంతవరకూ కూడా ఆమె మేయర్‌గానే కొనసాగారు. మెక్సికోలో అసలు మహిళలకు ఓటు హక్కు ఉండేదికాదు. 1953 మెక్సికోలో జరిగిన జాతీయ ఎన్నికలనుంచే మహిళలకు ఓటుహక్కు వచ్చింది. ఈ హక్కులు వచ్చాక తమ భర్తలు చెప్పినవాళ్లకే ఓటువేసేవారు. ఇప్పుడు ఆపరిస్థితులు మారి క్రమేపీ చైతన్యవంతులు కావడంతో ఓటుహక్కు వినియోగంలో మహిళలు స్వేచ్ఛను చూపిస్తున్నారు. 2018 నుంచి అధికారంలో ఉన్న ప్రస్తుత అధ్యక్షుడు ఒబ్రెడార్‌కు రెండోసారి పోటీచేసే అవ కాశం లేదు. మెక్సికో రాజ్యాంగ సూత్రాలప్రకా రం ఆరేళ్ల పదవీకాలం ముగిసాక మళ్లీ అదే అభ్యర్థి పోటీచేసేందుకు అనుమతించదు. అయితే మెక్సికోలో 60 శాతాని కిపైగా ప్రజలమద్దతు పొందిన ఒబ్రెడార్ మద్దతు సంపూర్ణంగా లభించడం వల్లనే షీన్‌బామ్ అప్రతిహతంగా విజయం బాటలో నడిచేందుకు సులువైంది. పేదరికం నిర్మూలన జరగాలని, ఇందుకోసం ప్రత్యేకించి ప్రవేశపెట్టిన 'మోరెనా' పథకానికే తాము మద్దతిస్తామని, కొత్త అధ్యక్షురాలు ఈ పథకం విధిగా కొనసాగించాలని ప్రజలు అభిలషిస్తున్నారు.



క్లాడియా షీన్‌బామ్

ఒబ్రెడార్‌కు ప్రజల్లో మరింత పరపతి పెరగడానికి కూడా ఈ మోరెనా ఎంతో ఉపయోగపడింది. ఇదేపథకం కూడా కొత్త అధ్యక్షురాలి అజెండాలో ఉండటంతో ఆమె విజయం సులువైంది. షీన్‌బామ్ కూడా తన ఎన్నికల ప్రచారంలో ఈ పథకాన్నే ప్రధాన అస్త్రంగా మలుచుకుని ప్రచారంచేసారు. అందు వల్లనే మెజార్టీ భారీగా సమకూరిందని ఆమె ప్రత్యర్థులు చెపుతుంటారు. మహిళా అధ్యక్షురాలు కావడంతో ఇప్పుడు దేశంలో పెచ్చుమీరిపోయిన డ్రగ్స్‌మాఫియాను కట్టడి చేయడంలో షీన్‌బామ్ ఎలా వ్యవహరిస్తారన్నది అందరికీ ఉత్కంఠగా మారింది. డ్రగ్స్ సిండికేట్‌లు, మాఫియాలు తరచూ ఒకరిపైఒకరు కాల్పులు జరుపుకోవడం మెక్సికోసిటీలో రివాజుగా వస్తోంది. ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వ యంత్రాంగం కార్యాచరణ అమలు చేసినా ప్రభుత్వంపైనే తిరగబడేంత స్థాయిలో ఇక్కడ డ్రగ్స్ సిండికేట్లు పనిచేస్తున్నాయి. అందువల్లనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తనహయాంలో మెక్సికో సరిహద్దుకు కంచె నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఉత్తరంవైపున సుదీర్ఘ సరిహద్దుఉన్న ఈప్రాంతం నుంచే స్మగ్లింగ్ జోరుగా సాగుతోందని అప్పట్లో ట్రంప్ విశ్వసించారు. అందువల్లనే మెక్సికోకు సరిహద్దుగోడనే నిర్మించాలని అందుకు ప్రత్యేక నిధులు కూడా కేటాయించారు. కేవలం 13కోట్లకు మించిలేని ఈ దేశంలో ప్రపంచాన్ని శాసించేస్థాయిలో డ్రగ్స్ స్మగ్లర్లు ఇక్కడ పాతుకుపోయారు. వీరిని కట్టడిచేయడం ఏప్రభుత్వానికైనా సవాల్‌గానే మారింది. కొత్త అధ్యక్షురాలికి కూడా ఈ డ్రగ్స్‌మాఫియా కట్టడి అనేది సవాల్ వంటిదేనని నిస్సందేహంగా చెప్పాలి. జిడిపిపరంగాను, తలసరి ఆదాయంపరంగా కూడా అభివృద్ధిచెందినదేశాలతో పోటీగా ఉంది. జిడిపి 3.434 లక్షలకోట్ల డాలర్లుగా ఉంటే తలసరి ఆదాయం 25,963 డాలర్లుగా ఉంది. చరిత్రకలిగిన మెక్సికో దేశానికి తొలి మహిళా అధ్యక్షురాలి పాలన తీరుతెన్నులపైనే అన్ని దేశాలు ఆసక్తితో ఉన్నాయి. కొత్త అధ్యక్షురాలి మూలాలు బల్గేరియా అని చెపుతారు. షీన్‌బామ్ యూదు తల్లితండ్రులు బల్గేరియాలో నాజీల నుంచి తప్పించుకుని పారిపోయి మెక్సికోకు వలసవచ్చారు. వారిద్దరూకూడా శాస్త్రవేత్తలే. ఇంధన ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ పొందేముందు షీన్‌బామ్ భౌతిక శాస్త్రం కూడా చదివారు. పర్యావరణ మార్పులపై ఆమె చేసిన అధ్యయనాలే ఆమెకు రాజకీయాలకంటే ఎక్కువ పేరుతెచ్చిపెట్టాయి. మెక్సికోలో మహిళలకు ఓటు హక్కు లభించినప్పటి నుంచి చైతన్యం ప్రారంభమైంది. ఎన్నికల్లో తమకు నచ్చినవారిని ఎన్నుకునే స్వేచ్ఛ కూడా లభించడంతో తొలిసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన మహిళకే ఆదేశ ప్రజలు పట్టం కట్టారు. ఇప్పుడు పొరుగుదేశాలు కూడా ఆమె అనుసరించే విదేశాంగ విధానంపై ఆసక్తిచూపిస్తున్నాయి. మొత్తంగా డ్రగ్స్‌మాఫియాకు అడ్డాగా ఉన్న మెక్సికో దేశంలో ఒక మహిళ తొలి అధ్యక్షురాలుగా ఎన్నిక కకావడం ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షించింది. ●

# 3.0 పాలన రాజ్యాంగ స్ఫూర్తితో సాగాలి



తండ సదానందం

ప్రపంచ దేశాలలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం. అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని కలిగిఉండి, ఆ రాజ్యాంగం వెలుగులో భిన్నత్వంలో ఏకత్వ సూత్రాన్ని అనుసరిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశం. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామిక విలువలు, రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలు సంక్షేమం, అభివృద్ధి దిశగా పరిపాలన ప్రజారంజకంగా ఉండాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ కీలకమైనది. ఓటర్ మహాశయుడే ప్రజాస్వామ్యానికి పునాది. ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు పరిపాలించే విధానం ప్రజాస్వామ్యమని అబ్రహం లింకన్ అన్నట్లు ప్రజాస్వామ్యంలో ప్రజల కేంద్రీకృతంగా పాలన ఉండాలి. కానీ గత పాలక ప్రభుత్వాలన్నీ కూడా ఈ మౌలిక విషయాన్ని విస్మరించాయి. రాజకీయ అవసరాలకోసం, అధికారం కాపాడుకోవడం కోసం ఆయా రాజకీయ పార్టీలు, నాయకులు తమ ఇష్టానుసారం, తమకు తమ అనుయాయులకు లాభం చేకూర్చే విధంగ పాలక విధానాలు తీసుకురావడం, పేదప్రజల సంక్షేమం కోసం ఏవో కొన్ని తక్షణ ప్రయోజనాలు కలిగించేకొన్ని తాయిలాలు ఎరవేయడం, ఓటు బ్యాంకు పెంపొందింప చేసుకోవడం సర్వసాధారణమైంది. ప్రభుత్వాల పరిపాలన ప్రజావ్యతిరేకంగా ఉన్నప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజలకు తమ వజ్రాయుధమైన ఓటు హక్కు ద్వారా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలను మార్చగలిగే శక్తి ఉంటుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గత పది సంవత్సరాల క్రితం వరకు కాంగ్రెస్ పాలించిందని, ఆ పాలనలో అభివృద్ధి అంతగా జరగలేదని, 2014లో సుస్థిర ప్రభుత్వంతో సుస్థిర పరిపాలన, సుపరిపాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన నేటి పాలక పార్టీ పనితీరు కూడా అంతంత మాత్రమే. సామాన్య ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసంచేసింది శూన్యం. ఎన్నికల ప్రచార పర్వంలో దేశంలో నల్లధనం పేరుకుపోయిందని, దానిని వెలికితీసి ప్రజల ఖాతాలో డబ్బులు వేస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన చేస్తామని, అవినీతిని కూకటివేళ్లతో పెకిలించి రామరాజ్యం తెస్తామంటూ గొప్పలు చెప్పిన పాలక పెద్దలు వాటిని మరిచి భావోద్వేగాలతో కాలయాపన చేసి సర్జికల్ స్ట్రైక్‌తో 2019లో మరోసారి పాలక పగ్గాలు చేపట్టినారు. ఈ ఎన్నికల ప్రచార పర్వంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపుస్తామని, పెద్ద నోట్ల రద్దుతో నల్లధనం వెలికి తీస్తామని, ఆకస్మికంగా పెద్దనోట్ల రద్దు చేయడంతో ఆ ప్రక్రియ ప్రజల ప్రాణాలను హరించి వేసింది. కరోనా కల్లోల సమయంలో వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ వ్యవస్థకు అప్పనంగా అప్పగించేందుకు మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చింది. విద్యావైద్యరంగాలను ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ గావించేందుకు నూతన విద్యావిధానం, నూతన వైద్య విధానాలను అమలు చేయడం జరిగింది. కరోనా సమయంలో ప్రజారోగ్యాన్ని కాపాడకుండా తగినంత వైద్యసదుపాయం అందించకుండా ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటే చోద్యం చూడడంజరిగింది. వలస కార్మికులకు ఉపాధి కల్పించకపోవడం వలన తిండి లేకపస్తులతో, రవాణా సౌకర్యాలు స్తంభించిపోవడంతో కాలినడకన సొంత గ్రామాలకు చేరే క్రమంలో, రక్తసిక్తమైన పాదాలతో రహదారులు ఏరులై పారుతుంటే పట్టించుకోకపోవడం, బేటిపడావో, బేటి బచావో అంటూ అందమైన నినాదాలు చేస్తూ మరోవైపు తమ ప్రజాప్రతినిధులే బాలికల, మహిళల మాన ప్రాణాలను దోచుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, గత ప్రభుత్వాలు ప్రజల మేలు కోసం అభివృద్ధి కోసం నెలకొల్పిన ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యంచేయడం, అధిక ఆదాయాలు కలిగి, తమ లాభాల నుండి కేంద్ర ప్రభుత్వానికి సైతం ఆదాయ వనరులను అందిస్తున్న సంస్థలన్నింటినీ దివాలా తీయించి తమ అనుకూలురకు అప్పనంగా కట్టబెట్టడం విదితమే. ప్రపంచ ఆహార సూచికలో భారత్ వెనుకబడిపోయిన పేదల ఆకలి తీర్చేందుకు, బాలకార్మికుల, నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టినచర్యలు శూన్యం.




గ్రామీణప్రాంతాలలో ఎంతోకొంత ఉపాధి కలిగించేమహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేయడం, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు, పెంచడం, నిత్యావసరాల సరుకులధరలను నియంత్రణలో ఉంచకుండా సామాన్యుల జేబులకు చిల్లులుపడే విధంగా కనీస అవసరాలపై కూడా జిఎస్టీమోడీ, లక్షలాది కోట్లరూపాయలు జిఎస్టీపేరిట ప్రభుత్వ ఆదాయం వచ్చినను ప్రజలకోసం ఖర్చు చేయకుండా కార్పొరేట్ వర్గాలకు పెట్టుబడి రూపేణా అందించడం ప్రజాస్వామ్య విరుద్ధం. పేద ప్రజలపై పన్నులు వేస్తూ వేలకోట్ల కొలది రూపాయలు ఎగ్గొట్టిన కార్పొరేట్ వర్గాలకు పన్నులు తగ్గించడం వివక్షాపూరిత వైఖరికి నిదర్శనం. నూతన చట్టాలపేరుతో ఉన్న చట్టాలనుమార్చి తమకు అనుకూలంగా ఉండే విధంగా రూపకల్పన చేసి పార్లమెంటులో చర్చించకుండా తమకున్న మందబలంతో అసమంజసంగా ఎన్నో చట్టాలను అమలు చేయడం జరిగింది. దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమించే సైనికుల నియామకంలో కూడా శాశ్వత ప్రాతిపదికన నియమించే బదులు తాత్కాలిక ప్రాతిపదికన నియమించే విధంగా అగ్నివీర్ పథకాన్ని ప్రవేశపెట్టడం సామాన్యులు ప్రయాణించే ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తూ, ధనికులు ప్రయాణించే వందేభారత్ వంటి రైళ్లను ప్రవేశపెట్టడం అసమానత్వ ప్రాతిపదికకు పునాది. ఇది రాజ్యాంగ విరుద్ధంకూడా. రాజ్యాంగబద్ధంగా ఏర్పడినటువంటి సంస్థలో కూడా ప్రభుత్వప్రమేయంతో రాజ్యాంగ విరుద్ధ కార్యక్రమాలు చేపట్టడం ఈ దశాబ్దకాలంలో సర్వసాధారణం. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను ప్రలోభపెట్టి కూల్చివేయడం, మతోన్మాదంతో మణిపూర్ మారణహోమం, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో అల్లర్లు, బుల్డోజర్ సంస్కృతితో ప్రజలను ఇక్కట్లపాలు చేయడంతో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వచ్చింది. అబ్ కీ బార్ 400 పార్ నినాదంతో లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగిన పాలక పార్టీ ప్రభుత్వ ఏర్పాటు అవసరమయ్యే 272 సీట్లను కూడా సాధించకుండా 241తోనే సరిపెట్టుకున్నది. ఇది ఘోరపరాజయమే. రెండు ప్రాంతీయ పార్టీల మిత్రుల సహాయంతో మేజిక్ ఫిగర్ దాటారు. ఈ అవకాశాన్ని గుణపాఠంగా తీసుకొని గతపరిపాలన విధానాన్ని సమీక్షించుకొని ఈ 3.0 పరిపాలనలో కార్పొరేట్ ఊడిగం చేయకుండా సామాన్యుల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామిక పాలన చేయాలి. మతాలన్నీ మాసిపోవును జ్ఞానం ఒక్కటే నిలిచి వెలుగును అని మహాకవి గురజాడ అన్నట్లు మతాన్ని విడనాడి మానవీయ విలువలతో సమానత్వ ప్రాతిపదికగా నిష్పక్షపాతంగా పరిపాలన చేయాలి. ఆయా రాష్ట్రాలకు సంబంధించి ఆర్థిక వనరులను, జిఎస్టీ వాటాలను వెంటవెంటనే చెల్లించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించి సమాఖ్యవిధానాన్ని పాటించాలి. వ్యవసాయ రంగంలో సంక్షోభంలో కూరుకొనిపోయి ఆత్మహత్యలతో సతమతమవుతుండగా సామాన్య ప్రజానీకం తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటుతుండటం ఆందోళనకరం. గత ఐదు సంవత్సరాల పరిపాలన 2.0లో వాగ్దానం చేసినట్లుగా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే విధానాలు చేపట్టాలి. నిరుద్యోగ నిర్మూలన గావించేందుకు 2014పాలన1.0లో చెప్పినట్లు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పనచేయాలి. అదేవిధంగా 50 రోజులు అవకాశం ఇస్తే పెట్రోల్‌ధరలు లీటరుకు రూ.50కే అందిస్తానని చెప్పినట్లు ఇకనైనా ప్రస్తుత ధర 110 రూపాయల నుండి తగ్గించే విధానాలు, గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాల్సిన అవసరం ఉంది. సామాన్యుడు సంపాదించే అధిక భాగంలో ఆరోగ్య ఖర్చులకే సరిపోతుంది. కార్పొరేట్ వైద్యం ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నది. కల్తీ ఆహారంతోనే 56శాతం వ్యాధులు సంక్రమిస్తున్నాయని జాతీయ పోషకార సంస్థ అంచనా. కాబట్టి ప్రజలకు సమతుల ఆహా రంఅందచేసే బాధ్యత ప్రభుత్వాలదే. ఆహార ద్రవ్యోల్బణాన్ని తగ్గించి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేందుకు పాలకులు తక్షణ కర్తవ్యంగా భావించాలి. దేశ ప్రగతికి, అభివృద్ధికి అత్యంత కీలకమైన విద్యారంగాన్ని ప్రాధాన్యతరంగంగా గుర్తించి కొఠారి కమిషన్ సూచించినట్లు దేశ జీడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించి, అంతరాలు లేని విద్యను అందించేందుకు కామన్ స్కూల్ విధానం ప్రవేశపెట్టాలి. ప్రజల ఆకాంక్షల ఆశయాల మేరకు పాలన ఉండాలి. ●

# ఇండియా కూటమికి అధికార పగ్గాలు త్వరలోనే..

## కొన్ని ప్రభుత్వాలు ఒక్కరోజే కొనసాగే ఛాన్స్ ఉంది

## ప్రమాణస్వీకారానికి హాజరుకావడంలేదు

## టిఎంసి అధినేత్రి బెంగాల్ సిఎం మమతా బెనర్జీ




**కోల్‌కత్తా, జూన్ 8:** దేశరాజకీయాల్లో అనూహ్య మార్పులు వస్తాయని, త్వరలోనే ఇండియా కూ టమి దేశ పాలనపగ్గాలు చేపడుతుందని టిఎంసి అధినేత్రిబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలుచేసారు. అలాగే ఆదివారం జరిగే ప్రధానిమోడీప్రమాణ స్వీకార కార్యక్రమానికి తాను కానీ తనపార్టీ ఎంపిలు కానీ వెళ్లడంలేదని ప్రకటించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేసారు. కొన్ని సార్లు కొన్ని ప్రభుత్వాలు ఒక్కరోజు మాత్రమే కొనసాగు తాయని ఆమె ఎద్దేవా చేసారు. టిఎంసి పార్ల మెంటరీ పార్టీ సమావేశం తర్వాత ఆమె మాట్లా డుతూ ఎన్డీయే ప్రభుత్వం అక్రమంగాను, అప్ర జాస్వామికంగా ఏర్పాటు అవుతోందని, అందుకే తాము హాజరుకావడంలేదని ప్రకటించారు. ఈసారి ప్రధాని మోడీ, బిజెపిలు మిత్రులపైనే ఎక్కువ ఆధారపడ్డారని, చంద్రబాబునాయుడు టిడిపి, నితీష్‌కుమార్ జెడియులపైనే ఆధారపడ్డా రని, 240 సీట్లను దాటి రాకపోవడంతో మెజార్టీ మార్కుకు 32 స్థానాలు తగ్గాయని అందుకే మిత్రులను ఆహ్వానించిందన్నారు. ఎవరైతే 400 స్థానాలు మావేనని ప్రకటించారో వారికి ఈసారి స్వల్ప మెజార్టీమాత్రమే సొంతపార్టీకి దక్కింద న్నారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని భావించవద్దని, మేం పరిస్థితులు మార్పులు గమనిస్తున్నామని, వేచిచూస్తున్నట్లు తెలిపారు. చివరకు ఇండియా కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని అయితేకొన్ని రోజులు ఆగాల్సి ఉంటుందన్నారు.

కొన్నిసార్లుప్రభుత్వాలు ఒక్కరోజు మాత్రమే కొనసాగుతాయని ఏదయినా జరగవచ్చని ఈప్రభుత్వం 15రోజులకంటే ఎక్కు వ ఉండదని ఎవరికి తెలుసు అని ఆమె ప్రశ్నిం చారు. ఇండియా కూటమి 232స్థానాలు గెలిచిం దని, కాంగ్రెస్ పార్టీకి పునరుత్తేజం వచ్చిందని, సమాజ్‌వాదిపార్టీ,టిఎంసిలతోపాటు డిఎంకె సై తం పార్టీకి జవసత్వాలిచ్చిందన్నారు. సరైన సమ యంలో ఇండియా కూటమి సరైన కార్యాచరణ అమలుచేస్తుందని బిజెపి పాలన పగ్గాలు చేపట్ట కూడదని దేశప్రజల్లో బలంగా నాటుకుపోయిం దని అందుకే కూటమిని గెలిపించారని ఆమె అన్నారు. కొన్నిచట్టాలను బలవంతంగా అమలు చేసారని, వాటిలో పౌరసత్వ సవరణ చట్టం కూడా ఒకటని పేర్కొన్న మమతా బెనర్జీ ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేసారు. అప్రజాస్వామికంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందున వారికి శుభాకాంక్షలు చెప్పలేమని, అలాగే ఆపార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రమాణస్వీకరాలకు కూడా తానుకానీ తమ పార్టీకాని హాజరుకాబోదని స్పష్టంచేసారు. వాళ్లు మళ్లీ పార్టీలను చీల్చి విచ్ఛిన్నంచేసేప్రక్రియ చేపడ తారని అందుకే ఇలాంటి విచ్ఛిన్నకారుల ప్రమాణ స్వీకారాలకు వెళ్లడంలేదన్నారు. అయినా కూడా తమకు ఎలాంటి ఆహ్వానాలు ఇప్పటి వరకూ రాలేదన్నారు.

బెంగాల్‌పరంగా ఏడువిడతల్లోను సుదీర్ఘకాలం ఎన్నికలు జరిగాయని, రెండునెలల వ్యవధితో ఎప్పుడూ ఎన్నికలు జరగకూడదని టిఎంసి సమావేశంలో అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలోఉంచుకుని ఈపద్ధతి మార్చాలని ఆమె సూచించారు. తృణమూల్ కాం గ్రెస్‌పార్టీ 42లోక్‌సభ స్థానాల్లో 29 స్థానాలను గెలిచింది. బిజెపిమాత్రం 18నుంచి 12 స్థానాలకే పరిమితమైంది.సమావేశంలో టిఎంసి పార్లమెం టరీ పార్టీ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. సుదీప్ బందోపాధ్యాయ్ పార్టీకి లోక్‌సభ నేతగా ఉం టారు. కాకోలిఘోష్ దస్తీదార్ డిప్యూటి లీడర్‌గా ఉంటారనిప్రకటించారు. రాజ్యసభలో పార్టీనేతగా డెరెక్ ఒబ్రెయిన్‌ను ఎన్నుకున్నారు. మొదటిసారి ఎంపి అయిన సాగరికా ఘోష్ డిప్యూటి నేతగా వ్యవహరిస్తారు.

# నరేంద్రమోడీ ప్రమాణస్వీకారానికి ముయిజ్జు

## మాల్దీవుల అధ్యక్షుడిగా తొలిసారి భారత్ రాక



**మాలె, జూన్ 8:** భారత ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారోత్సవానికి మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు హాజరుకానున్నారు. ఈ మేరకు భారత్ ఆహ్వానాన్ని ఆయన అంగీకరిం చినట్లు మాల్దీవులు అధ్యక్ష భవనం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి హాజరుకావడం గౌరవంగా భావిస్తున్నానని ముయిజ్జు పేర్కొన్నారు. గత యేడాది నవం బరులో మాల్దీవులు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన భారత్ పర్యటనకు రానుండటం ఇదే మొదటిసారి. చైనా అను కూ లుడిగా పేరున్న ముయిజ్జు..అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి భారత్‌తో అంటీ ముట్ట నట్లుగా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. ఇదివరకటి అధ్యక్షుల్లా కాకుండా.. తన మొదటి పర్యటన తుర్కియే, ఆ తర్వాత చైనాలో జరి పారు. భారత్ బలగాలు మాల్దీ వులను విడిచి వెళ్లిపోవాలని షరతు విధించారు. దేశంలో చేపడుతున్న పరిశ్రమలు, నిర్మాణ ప్రాజెక్టుల కోసం చైనా వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే.. భారత్‌తో సన్నిహిత సంబంధాలను మరింత పటిష్టం చేసుకునే దిశగా ప్రధాని మోడీతో కలిసి పని చేసేందుకు ఎదురు చూస్తు న్నానని, ఇరు దేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో సాగుతున్నాయనే సందేశం తన పర్యటన ద్వారా నిరూపితమవుతుందని ఆయన తాజాగా పేర్కొన్నారు.

మూడోసారి భారత ప్రధానిగా మోడీ ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 'సార్క్' దేశాల ప్రతిని ధులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. తమకు ఆహ్వానం అందినట్లు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే, నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్, భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే, మారిషస్ ప్రధాని ప్రవింద్ జుగ్నాథ్ తదితర విదేశీ నేతలు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికా రులు దేశ రాజధానిలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# జెడియు చీఫ్‌కు ఇండియా కూటమి ప్రధాని ఆఫర్!

## ఎన్నికల ఫలితాలరోజు నుంచే ఈ ప్రచారం: జెడియు నేత కెసి త్యాగి



**న్యూఢిల్లీ, జూన్ 8:** జెడియు అధినేత బీహార్‌సీఎంకు ఇండియా కూటమి ప్రధాని పదవిని ఆఫర్ చేసినట్లు వచ్చిన వార్తలను కూటమి కూడా ధృవీ కరించింది. అయితే ప్రధాని నరేంద్రమోడీతోనే తాను కొనసాగుతానని నితీష్ ప్రకటించడంతో ఈ పుకార్లకు తెరపడిందని జెడియు నేత కెసి త్యాగి పేర్కొన్నారు. ఇండియా కూటయి నితీశ్‌కు మార్‌ను మళ్లీ తమవైపునకు తిప్పుకునేందుకు గాను ప్రధఝాని పదవిని ఆఫర్ చేసిందని ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కూటమి నేతలు ఈప్రచారం తెరపైకి తెచ్చారని కెసి త్యాగి వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకా కుండా ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు సానుకూలంగా స్పందించేందుకు వీలుగా నితీశ్‌కు ఈఆఫర్ ఇచ్చిందని తాను భావిస్తున్నట్లు ఆయన అన్నారు. అయితే జెడియు అన్ని ఆఫర్లను తిరస్కరించిందని, ఎన్డీయేతోనే వచ్చే ఐదేళ్లపాటు కలిసి పనిచేయాలనినిర్ణయించిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి మద్దతిస్తూ నితీశ్‌కుమార్‌చేసిన ప్రసంగం ఈ పుకార్లన్నింటికీ తెరదించిందన్నారు. జెడియు ఎన్డీయేలో చేరిన తర్వాత ఇలాంటి వాటికిప్రాధాన్యత ఉంటుందని తాను భావిం చడంలేదన్నారు. మానేత పట్ల కాంగ్రెస్ ఇతర పార్టీలనేతలు వ్యవహరించిన తీరు ఎంతో బాధాకరమని అందువల్లనే ఎన్డీయేవైపునకు వచ్చారన్నారు. నితీశ్‌కుమార్ కూటమికి కన్వీనర్ పదవిని చేపట్టే అర్హత లేదా అని ఆయన ప్రశ్నించారు. అప్పుడు తగదన్నవారు ఇపుడు ప్రధాని పదవికి ఆఫర్ ఇచ్చారని, జెడియు అప్పటికే అన్ని ఆఫర్లను తిరస్కరించిందన్నారు. మా ప్రధాన డిమాండ్ బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలన్నదేనని ఆయన అన్నారు. అన్ని వన రులు బొగ్గుగనులతో సహా జార్ఖండ్‌కు వెళ్లి పోయాయన్నారు. బీహార్ నిరుద్యోగంతో సతమతం అవుతోందని, పేదరికం, వలసలతో అల్లాడుతోందని, ప్రత్యేక హోదా లేనిదే బీహార్ అభివృద్ధి కష్టం అవుతుందన్నారు. కాగా ఇపుడు కేంద్ర కేబినెట్‌లో నితీశ్‌కుమార్ జెడియుకి రెండు కీలక పదవులు దక్కుతున్నాయని సమాచారం. ఆదివారంప్రమాణ స్వీకారంరోజునే వీరుకూడా ప్రమాణంచేస్తారని పార్టీనేతలు చెపుతున్నారు. సీనియర్ నాయకులు లలన్‌సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్‌లకు ఈ ఛాన్స్ రావచ్చన్నారు. లలన్ సింగ్ బీహార్‌లోని ముంగేర్ నుంచి ఎన్నిక కాగా రామ్‌నాథ్ ఠాకూర్ రాజ్యసభ ఎంపి, దివంగత మాజీ సీఎం, భారతరత్న పురస్కార గ్రహీత కర్పూరి ఠాకూర్ కుమారుడే రామ్‌నాథ్ ఠాకూర్.

# వయనాడ్ సీటును వదులుకోనున్న రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జూన్ 8:** కేరళలోని వయనాడ్, యూపి లోని రాయ్‌బరేలీ నుంచి రాహుల్‌గాంధీ లోక్ సభకు ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే వయనాడ్ సీటును రాహుల్ గాంధీ ఖాళీ చేయ నున్నట్లు తెలుస్తోంది. రాయ్‌బరేలీ ఎంపి హోదా ను అలాగే ఉంచుకోవాలని, ఎందుకంటే యూపి లో పార్టీ అభివృద్ధిపై దృష్టి సారించాల్సి ఉంటుం దని యూపి కాంగ్రెస్ కమిటీ పేర్కొన్నది. వయనాడ్‌లోనే ఉండాలని తొలుత కేరళ కాంగ్రెస్ కూడా కోరినా యూపి కాంగ్రెస్ అభ్యర్థన తర్వాత వాళ్లు కూడా వెనక్కి తగ్గారు. శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగ్‌లో దీనిపై చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే రెండు నియోజవర్గాల్లో పర్యటించిన తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. వయనాడ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పోటీ చేయాలన్న అభ్యర్థనను గాంధీ కుటుంబం తిరస్కరించినట్లు తెలుస్తోంది. కేరళకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతను వయ నాడ్ నుంచి రంగంలోకి దింపాలని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. వయనాడ్ నుంచి 3,64,422 ఓట్ల తేడాతో రాహుల్‌గాంధీ గెలిచినా 2019 నాటి ఫలితాలలతో పోలిస్తే సుమారు 67,348 ఓట్ల సంఖ్యతగ్గింది. వయనాడ్‌లో అన్నా రాజా ను ఓడించగా, రాయ్‌బరేలీలో దినేశ్ ప్రతాప్ సింగ్‌పై 3,89,341 ఓట్లతో విక్టరీ కొట్టారు.

# లోక్‌సభ ఫలితాలపై తప్పు అంచనా వేశాం

## అంగీకరించిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్



**న్యూఢిల్లీ, జూన్ 8:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఎట్టకేలకు తన మౌనాన్ని వీడారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను తప్పుగా అంచనా వేసినట్లు ఒప్పుకున్నారు. తమ అంచనాలు 20 శాతం తప్పుగా ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ బిజెపి ఓట శాతం స్థిరంగా ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి సుమారు 300 సీట్లు వస్తాయని, సొంత బలంతోనే మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పోలింగ్‌కు ముందు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే ఫలితాల్లో బిజెపికి 240 సీట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒక టివి చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ కిషోర్ మాట్లాడారు. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై తన అంచనాలు తప్పని అంగీక రించారు. 'బిజెపికి దాదాపు 300 సీట్లు వస్తా యని ఊహించాం. కానీ 240 సీట్లు వచ్చాయి. సుమారు 20 శాతం తప్పుగా అంచనా వేశాం' అని ప్రశాంత్ కిషోర్ అన్నారు.

కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తన అంచనాలను ప్రశాంత్ కిషోర్ సమర్థించుకున్నారు. బిజెపికి సీట్లు తగ్గినప్పటికీ సాధారణ ఓటరు సెంటి మెంట్ చాలా వరకు కచ్చితంగా ఉందని తెలి పారు. బిజెపి ఓటు శాతం స్థిరంగా ఉందని చెప్పారు. 'బిజెపి పట్ల ప్రజల్లో కొంత అసం తృప్తి, కోపం ఉంది. కానీ మోడీ పట్ల విస్తృ తమైన శత్రుత్వం లేదు' అని అన్నారు. ప్రధాని మోడీ సంకీర్ణ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడపగలరని తెలిపారు. అలాగే మరో 20 నుంచి 30యేళ్ల వరకు దేశ రాజకీయాల్లో బిజెపి ఆధిపత్యంలో ఉంటుందన్నారు.

మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 సీట్లు సాధించినప్పటికీ ఆపార్టీ పని తీరు అం తగా మెరుగుపడలేదని ప్రశాంత్ కిషోర్ విమ ర్శించారు. కాంగ్రెస్‌కు లేదా రాహుల్‌గాంధీకి ఈ ఫలితాలు పునర్జీవంగా భావించకూడదని అన్నారు. 'కాంగ్రెస్ చరిత్రలో ఇది మూడో చెత్త ప్రద ర్శన. గతం కంటే ఆ పార్టీ ఎక్కువ సీట్లు సాధించింది. వారికి అవకాశాలు ఉన్నాయని ప్రస్తుత పరిణామాలు సూచిస్తున్నాయి. కానీ, పెద్దగా పునరాగమనం చెందలేదు' అని అన్నారు.

# అక్కడ ఓటమికి నాదే బాధ్యత

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్




**బెంగళూరు, జూన్8:** బెంగళూరు గ్రామీణ నియోజకవర్గం ఓటమికి వ్యక్తిగతంగా తనదే బాధ్యత అని ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్ తెలిపారు. నగరంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బెంగళూరు గ్రామీణ నుంచి తన తమ్ముడు డికెసురేష్ ఓటమికి తన వ్యక్తిగత బాధ్యతగా భావిస్తున్నా అన్నారు. ఓటమి నుంచి కోలుకోవాల్సి ఉందన్నారు. ఓడినంత మాత్రాన మౌనంగా ఉండేది లేదన్నారు. కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు ఒక్కటవుతా యని భావించా అన్నారు. మైనారిటీలు ఓట్లు మినహా, బిజెపి, జెడిఎస్‌కార్యకర్తల ఓట్లన్నీ వస్తాయని భావించామన్నారు. ఈ స్థాయిలో ఫలితం ఉంటుందని ఊహించలేదన్నారు. చెన్నపట్టణ ఎమ్మెల్యే స్థానానికి జరిగే ఉప ఎన్నికల్లో డికె సురేశ్ పోటీచేసే విషయం ఇంకా ప్రస్తావనకు రాలేదన్నారు. ఇప్పుడిప్పుడే ఓటమి నుంచి కోలుకుంటున్నామని పేర్కొన్నారు. ఓడిపోయామని ఇంట్లో కూర్చునేది లేదని, తనను నమ్మిన కార్యకర్తలు, ప్రజలకు శక్తిని నింపేలా పనిచేస్తా అన్నారు. కార్యకర్తల రక్షణకు ఏం చేయాలో పరిశీలిస్తామన్నారు. ఎంతోమంది పెద్ద నాయకులే ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. 14 స్థానాల్లో విజయం సాధిస్తామని భావించామన్నారు. ఒక్కస్థానం నుంచి 9 స్థానాలకు పెరిగామన్నారు. ఇంకా ఎక్కువ స్థానాలు లక్ష్యంగా ఉన్నా సాధ్యం కాలేదన్నారు. తన నియోజకవర్గ పరిధిలో డాక్టర్ సిఎన్ మంజునాథ్ గెలుపొందారని, ఇంత తేడా ఊహించలేదన్నారు. డికె సురేశ్ బాగా పనిచేశా రని, ప్రభుత్వంపై వ్యతిరేకత లేదన్నారు. డాక్టర్ మంజునాథ్‌కు ఒక అవకాశం ఇవ్వాలని గెలిపిం చారని పేర్కొన్నారు. కనకపురలో 60 వేల మెజారిటీ వస్తుందని భావించామని కానీ సాధ్యం కాలేదన్నారు. ఫలితాల ద్వారా ప్రజలు ఇచ్చిన సందేశాన్ని అంగీకరిస్తానని తెలిపారు.

# మణిపూర్‌లో పోలీస్ అవుట్ పోస్టులపై మూకదాడి

## పలు ఇళ్లకు నిప్పు

**ఇంఫాల్, జూన్8:** మణిపూర్‌లో తిరుగుబాటు దా రులు రెచ్చిపోయారు. పోలీస్ అవుట్‌పో స్టులపై దాడి చేశారు. పలు ఇళ్లకు నిప్పుపెట్టారు. జిరి బామ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బరాక్ నది ద్వారా సుమారు నాలుగు పడవల్లో తిరు గుబాటుదారులు వచ్చినట్లు పోలీసులు తెలి పారు. తొలుత ఛోటోబెక్రా అవుట్‌పోస్ట్‌పై దాడి చేసి నిప్పుపెట్టారని చెప్పారు. ఆ తర్వాత లాంటై ఖునౌ, మోధుపూర్‌లోని పోలీస్ అవుట్ పోస్టులపై కూడా దాడి చేశారని వెల్లడించారు. కాగా, నది వెంబడి ఉన్న అనేక గ్రామాలపై కూడా తిరుగుబాటుదారులు దాడి చేశారని పోలీసులు తెలిపారు. పలు ఇళ్లకు నిప్పు పెట్టి సంబరాలు చేసుకున్నారని చెప్పారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే మణిపూర్ పోలీస్ కమాండోలు జిరిబామ్‌కు చేరుకున్నారు. పోలీస్ పోస్టులపై దాడులు, ఇళ్లకు నిప్పుపెట్టిన మూకల కోసం గాలిస్తున్నారు. మరోవైపు 59 ఏళ్ల వ్యక్తిని కుకీ తిరుగుబాటుదారులు హత్యచేశారు. దీంతో మళ్లీ జాతి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ నేప థ్యంలో జిరిబామ్ నగర శివార్లలో నివసిస్తున్న 250మంది మైతీ వర్గం ప్రజలను అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఖాళీ చేయించారు.

# ఎన్డీయే గెలుపుతో వేలు నరుక్కుని కాళీమాతకు అర్పించిన బిజెపి కార్యకర్త!




**రాయ్‌పూర్, జూన్ 8:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో తొలుత కాంగ్రెస్ ట్రెండింగ్‌లో ఉండటంతో బిజెపి కార్యకర్త ఆందోళన చెందాడు. చివరకు ఎన్డీయే మెజారిటీ సీట్లు సాధించడంతో సంబపడిపోయాడు. కాళీమాత గుడికి వెళ్లి వేలు నరుక్కుని అమ్మవారికి అర్పించాడు. చత్తీస్‌గఢ్‌లోని బలరామ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాల తొలి ట్రెండ్స్‌లో కాంగ్రెస్ ముందంజలో ఉండటంతో బిజెపి కార్యకర్త దుర్గేష్ పాండే ఆందోళన చెందాడు. స్థానిక కాళికాదేవి ఆలయానికి వెళ్లి బిజెపి గెలుపుకోసం ప్రార్థించాడు. కాగా చివరకు బిజెపి అత్యధిక సీట్లు సాధించడం, ఎన్డీయే కూటమికి మెజారిటీ స్థానాలు రావడంతో దుర్గేష్‌పాండే సంతోషం పట్టలేకపోయాడు. తిరిగి కాళీమాత ఆలయానికి వెళ్లాడు. ఎడమచేతి వేలు నరుక్కుని అమ్మవారికి సమర్పించాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు దుర్గేష్‌పాండేను ఆసుపత్రికి తరలించారు. మరోవైపు దుర్గేష్ చేతి నుంచి రక్తస్రావం ఆపేందుకు డాక్టర్లు ఆపరేషన్ చేశారు. చికిత్సలో జాప్యం వల్ల అతడు నరుక్కున్న చేతి వేలిని తిరిగి అతికించలేకపోయారు. ప్రస్తుతం దుర్గేష్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, అతడికి ప్రాణాపాయం తప్పిందని డాక్టర్లు వెల్లడించారు.

# ఒడిశా అసెంబ్లీకి తొలిసారి ఎన్నికైన ముస్లిం మహిళ



**భువనేశ్వర్, జూన్ 8:** ఒడిశా రాష్ట్ర అసెంబ్లీ చరిత్ర లోనే తొలిసారిగా ఓ ముస్లిం మహిళ ఎన్నిక య్యారు. కాంగ్రెస్ పార్టీ తరఫున కటక్ అసెంబ్లీ నుంచి సోఫియా ఫిర్దౌస్ గెలుపొందారు. భార తీయ జనతాపార్టీ అభ్యర్థి పూర్ణచంద్ర మహా పాత్రపై 8,001 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.సోఫియా ఫిర్దౌస్ వయసు 32 యేళ్లు. ఆమె తండ్రి మహ్మద్ మోఖీం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. మొన్నటి వరకు కటక్ నుంచి మహ్మద్ మోఖీం ఎమ్మెల్యేగా కొన సాగారు. తండ్రి స్థానంలో కూతురు సోఫియాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించింది. ఫిర్దౌస్ కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ నుంచి సివిల్ ఇంజనీరింగ్ లో బిటెక్ పూర్తి చేశారు. బెంగళూరులోని ఐఐఎంబి నుంచి 2022లో ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం పూర్తి చేశారు. 2023లో కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భువనేశ్వర్ చాప్టర్‌కు అధ్యక్షు రాలిగా ఎంపికయ్యారు. క్రెడాయ్ ఉమెన్స్ వింగ్ ఈస్ట్ జోన్ కో ఆర్డినేటర్‌గా ఆమె సేవలం దించారు. సిఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ భువనేశ్వర్ చాప్టర్‌కు కో చైర్మన్‌గా, ఐఎన్‌డబ్ల్యుఇసి ఇండియాకోర్ మెంబర్‌గా పనిచేశారు. ఆమె పారిశ్రామికవేత్త షేక్ మెరాజ్ ఉల్‌హక్‌ను వివాహం చేసుకుంది. 1972లో అదే నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించిన ఒడిశా మొదటి మహిళా ముఖ్యమంత్రి నందిని సత్పతి అడుగుజాడల్లో ఆమె నడుస్తోంది.

# డెన్మార్క్‌లో అనూహ్య ఘటన.. ఏకంగా ప్రధానిపైనే దాడి



**కోపెన్‌హాగెన్, జూన్ 8:** ఐరోపా దేశం డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడ్రిక్సన్‌పై దాడి జరిగింది. ఏకంగా ప్రధానిపైనే దాడి జరగడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. రాజధాని నగరం కోపెన్ హాగెన్‌లో ఒక దుండగుడు ఈ ఘటనకు పాల్ప డినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొ న్నాయి. 'కోపెన్‌హాగెన్‌లోని కల్టోర్‌వెట్ ప్రాం తంలో ప్రధానిపై ఒక వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే ఆ దుండగుడిని కస్టడీలోకి తీసుకున్నారు. ఈ ఘటనతో ప్రధాని షాక్‌కు గురయ్యారు' అని ఫ్రెడ్రిక్సన్ కార్యాల యం అధికారిక ప్రకటనల విడుదల చేసింది. దాంతో భద్రతా సిబ్బంది ఆమెను అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. అయితే ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వ లేదు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తు న్నారు. ఐరోపా యూనియన్‌కు ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. కొద్దివారాల క్రితం స్లొవేకియా ప్రధాన మంత్రి రాబర్ట్ ఫికోపై ఒక దుండగుడు కాల్పులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.

# ఓటమికి భయపడి పారిపోయేవాడిని కాదు..

## రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న ఫడ్నవిస్



**న్యూఢిల్లీ,జూన్ 8:** మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి తక్కువస్థానాల్లోమాత్రమే గెలిచిందని, పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాచేయాలని హైకమాండ్‌కు నివేదించిన డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ తన నిర్ణ యాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయా లనుంచి బాధ్యతలనుంచి పారిపోయే తత్వం తనది కాదని చెపుతున్న ఫడ్నవిస్ మాటలకు అర్థం అదేనని ఆయన సన్నిహితులు చెపుతు న్నారు. అమిత్‌షా జోక్యం చేసుకోవడం మహా రాష్ట్ర ప్రభుత్వంకోసం పనిచేయాలని కోరడంతో డిప్యూటి సిఎం తన మనసు మార్చుకున్నారని ఆయన వర్గీయులు చెపుతున్నారు. బిజెపి ఎన్ని కయిన ఎంపిలు అందరూ ఏకగ్రీవంగా ప్రధాని మోడీ పేరును ప్రతిపాదించారని, ప్రపంచం మొత్తం ఇపుడు నరేంద్రమోడీ పేరు మారుమో గుతున్నదని ఆయన అన్నారు. మహారాష్ట్రలో మేం అనుకున్న స్థానాలు గెలవలేకపోయామని, అయితే మా భవిష్యత్‌ప్రణాళిక మాకు ఉందని, ఈ సమావేశం నుంచే తమ ప్రణాళికలు షురూ చేస్తామని ఫడ్నవిస్ అన్నారు. బిజెపికి లోక్‌సభ ఎన్నికల పరంగా రాష్ట్రంలో తానే పర్యవేక్షణ చేసానని, అందువల్లనే తానే బాధ్యత తీసుకుని రాజీనామా చేయాలని భావించినట్లు తెలిపారు. తనను డిప్యూటి సిఎంపదవినుంచి తప్పించాలని హైకమాండ్‌ను కూడా కోరినట్లు తెలిపారు. తనను వదిలేసేనత విధానసభ ఎన్నికలకోసం క్షేత్రస్థాయినుంచి దృష్టిసారిసానతనని ఆయన చెప్పారు. కొందరు తాను అసంతృప్తిచెందానని భావించారని, కానీ నేను పారిపోయే వ్యక్తిని కాదని, నాకు స్ఫూర్తిఛత్రపతి శివాజీ అని ఉద్వేగంతో తీసుకున్న నిర్ణయం కాదని, నామదిలో నాకొక వ్యూహం ఉందని ఫడ్నవిస్ చెప్పారు. ఢిల్లీలో అమిత్‌షానుచేరి తన భావన వ్యక్తీకరించడం, ఆయన వీలుకాదు ఇప్పటినుంచే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం చేయాలని సూచించడంతో తాను రాజీనామా నిర్ణయం వెనక్కి తీసుకున్నట్లు చెప్పారు. వచ్చే అక్టోబరులోనే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. నాకు ఒక్కనిమిషం కూడా కూర్చోవడం ఇష్టం ఉండదని, అందువల్లనే తన కార్యాచరణకు ఉపక్రమిస్తున్నట్లు ఫడ్నవిస్ చెప్పారు. 48 లోక్‌సభ స్థానాల్లో బిజెపి, షిండే శివసేన, అజిత్‌పవార్ ఎన్సీపీ మొత్తం 17స్థా నాలుగెలుచుకుంటే మహావికాస్ ఆగాధీ ఒక్కటే 30 స్థానాలు గెలిచింది. ప్రతిపక్ష కూటమికి అద నంగా రెండులక్షల ఓట్లువచ్చినా సీట్లసంఖ్యా పరంగా భారీ తేడా కనిపించింది. ఎన్నికలప రంగా ఎంవిఎ కూటమి విజయవం తంగా పట్టుసాధించింది. ఈసారి జరిగే ఎన్నికల్లో మళ్లీ ఈసంఘటనలు పునరావృతం కాకుండాచూస్తా మని అన్నారు. రాజ్యాంగపరి రక్షణకు మోడీ కట్టుబడి ఉన్నారని, ఆయన ప్రధాని అభ్యర్థిగా ఎంపికయ్యేముందు రాజ్యాంగ పీఠికకు నమ స్కరించి వేదికపైకి వెళ్లారని గుర్తుచేసారు. మరాఠా రిజర్వేషన్లు కూడా కొంత వెనుకబాటుకు కారణం అయ్యాయి. 1980 నుంచి మరాఠా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ వచ్చారు. పరిశ్రమలు మహారాష్ట్ర బయటికి వెళ్లిపోతున్నాయన్నది కూడా ఒక వాదనగా వచ్చింది. ఉద్ధవ్‌థాకరే హయాంలోనే ఎక్కువ తరలిపోయాయన్న వాదనను ప్రచారంలోకి తీసుకురావడంలో బిజెపి పరంగా విఫలం అయ్యామని కూడా ఫడ్నవిస్ చెపుతున్నారు.

# నరేంద్రమోడీకి అభినందనలు చెప్పని పాక్..



**ఇస్లామాబాద్, జూన్ 8:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సాధించి, మూడోసారి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం అవుతోంది. మరోసారి నరేంద్రమోడీ ప్రధాని బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ తరుణంలో ప్రపంచవ్యాప్తంగా దేశాల అధినేతలు ఆయనకు అభినందనలు తెలియజేశారు. దాయాది దేశం పాకిస్థాన్ నుంచి మాత్రం ఎలాంటి స్పందనా రాలేదు. దీనిపై పాక్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ముంతాజ్ జాహ్రా బలోచ్ ఏమన్నా రంటే.. 'భారత్ ఎన్నికల ప్రక్రియలపై మేం మాట్లాడటానికి ఏమీ లేదు. ఇంకా అక్కడ అధికా రికంగా కొత్త ప్రభుత్వం ఏర్పడలేదు కాబట్టి.. ఇప్పుడే అభినందనలు చెప్పడం తొందరపాటే అవుతుంది' అని బలోచ్ వెల్లడించారు. నిర్మా ణాత్మక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరిం చుకోవాలని పాక్ కోరుకుంటుందని చెప్పారు. దాయాది దేశంతో సత్సంబంధాలనే కోరుకుం టున్నట్లు భారత్ కూడా పలుమార్లు చెప్పింది. 'పాకిస్థాన్‌తో చర్చలకు తలుపులు మేం ఎప్పుడూ మూయలేదు. పెద్ద సంఖ్యలో ఉగ్రవాద కేం ద్రాలు ఉన్న దేశంతో చర్చించాల్సి వస్తే.. ముఖ్యంగా దాని గురించే మాట్లాడాలి. ఇతరత్రా సమస్యలు ఉన్నా కూడా ప్రధానంగా ఉగ్రవా దంపైనే చర్చ ఉంటుంది' అని ఎస్. జైశంకర్ గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆదివారం సాయంత్రం 7.15 గంటలకు రాష్ట్ర పతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో మోడీ ప్రధా నిగా మూడోసారి ప్రమాణం చేయనున్నారు. దీనికి సంబంధించిన లాంఛనాలన్నీ పూర్తి చేశారు. అట్టహాసంగా ఏర్పాట్లు కొనసా గుతు న్నాయి. ఈ నెల 5న ఎన్డీయే పార్టీల నేతలు కలిసి నరేంద్రమోడీని తమ నాయకుడిగా ప్రక టించగా శుక్రవారం కూటమి ఎంపిలంతా సమా వేశమై ముక్తకంఠంతో ఆమోదముద్ర వేశారు.



శనివారం హైదరాబాద్‌లోని ఫిల్మ్‌సిటీలో ఈనాడు గ్రూప్ సంస్థల అధిపతి రామోజీరావు పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి హరీశ్‌రావు, సినీనటుడు మోహన్‌బాబు, సినీకథా రచయిత విజయేంద్రప్రసాద్, సినీనటుడు వెంకటేశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి; టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి.. రామోజీరావు కుటుంబసభ్యులను ఓదార్చుతున్న దృశ్యం

# సమాజంలో రామోజీ చెరగని ముద్ర: రాష్ట్రపతి ముర్ము

## ఎప్పుడూ దేశాభివృద్ధి కోసమే ఆలోచించేవారు: ప్రధాని మోడీ

## రామోజీ మరణం విచారకరం: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

## కుటుంబసభ్యులను ఓదార్చిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

## రామోజీరావు లేనిలోటు ఎప్పటికీ పూడ్చలేనిది: సిఎం రేవంత్‌రెడ్డి

### సంతాపాలు తెలిపిన అమిత్‌షా, స్టాలిన్, మమతా బెనర్జీ, విజయన్, జగన్, చిరంజీవి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 8:** రామోజీరావు మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ సహా పలువురు రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయనతో తమకున్న బంధాన్ని గుర్తుచేసు కుంటూ సోషల్‌మీడియా ద్వారా నివాళులర్పించారు. మీడియా, సినీరంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. రామోజీ మరణంతో మీడియా, వినోదరంగం ఓ టైకూన్‌ను కోల్పోయిందని, ఈనాడు వార్తపత్రిక, ఈటీవీ న్యూస్, రామోజీ ఫిల్మ్‌సిటీసహా అనేక సంస్థలను స్థాపించి ఎంతో మందికి మార్గదర్శకుడిగా నిలిచిన సృజనాత్మక వ్యాపారవేత్త ఆయన. తన దూరదృష్టితో ఎన్నో విజయాలు సాధించి సమాజంలో చెరగని ముద్ర వేశారని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు మరణం ఎంతో బాధాకరం, భారతీయ మీడియాతో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దార్శనికుడు అని ఆయన సేవలు సినీ పత్రికా రంగంలో చెరగని ముద్ర వేశాయని పేర్కొ న్నారు. ఆయన ఎప్పుడూ దేశాభివృద్ది కోసమే ఆలోచించేవారని, ఆయనతో సంభాషించేందుకు అవకాశం రావడం నా అదృష్టమని ప్రధాని మోడీ అన్నారు. రామోజీ కుటుంబ సభ్యులకు, అసంఖ్యాక అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భారత మీడియా రంగంలో అగ్రగామి, పద్మ విభూషణ్ రామోజీరావు మరణం విచారకరమని, జర్నలిజం, సినిమా, వినోద రంగానికి ఆయన అందించిన సేవలు చెరగని ముద్ర వేశాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ఈ విచారకర సమయంలో ఆయన కుటుంబం, స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నట్లు ప్రకటించారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత,తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన వ్యక్తి రామోజీరావు, మీడియా రంగానికి ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ఉదయం ఢిల్లీ నుంచి వచ్చిన చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి వెళ్లి రామోజీరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. రామోజీ కుటుంబ సభ్యులకు చంద్రబాబు ఓదార్చారు. మీడియా లీడర్ రామోజీ రావు మరణ వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆయన కుటుంబానికి, శ్రేయోభి లాషులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. పద్మవిభూషణ్ రామోజీరావు మరణం తీవ్ర విచారకరం, మీడియా, జర్నలిజం, సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ తెలియజేశారు. మీడియా దిగ్గజం ప్రముఖ పారిశ్రామికవేత్త రామోజీరావు మరణం విచారక రమని, ఆయన కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తుం దని,ఈ విచారకర సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్న బిజెపి అగ్రనేత అమిత్‌షా ప్రకటించారు. ఉత్సుకత, దూరదృష్టి, సంకల్పంతో ప్రవేశించిన ప్రతి రంగంలో రామోజీరావు చెరగని ముద్ర వేశారని, ఎంతో మందిలో స్ఫూర్తి నింపారని కేరళ సిఎం పినరయి విజయన్ తెలిపారు. కేరళలో ప్రకృతి విపత్తులు ఎదురైన సమయంలో మా రాష్ట్రానికి అండగా నిలిచారన్నారు. ఆత్మీయుడు రామోజీ మరణవార్త తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని, క్రమశిక్షణ, సమయ పాలన, నిబద్ధతతో అడుగు పెట్టిన ప్రతి రంగంలో ఆయన సృష్టించిన నూతన ఒరవడి ఆదర్శనీయమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ఆయన ఓ వ్యక్తి కాదు,శక్తివంతమైన వ్యవస్థ, ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. నా జీవితంలో రామోజీరావుకు ప్రత్యేక స్థానం ఉందని దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్ పేర్కొన్నారు. విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీరావు చిహ్నంగా నిలిచారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. రామోజీరావు మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని వైసీపీ అధినేత, ఎపి మాజీ సిఎం వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. ఎవ్వరికీ తలవంచని మేరు పర్వతం దివికెగిసిందని ఎక్స్ వేదికగా సినీనటుడు చిరంజీవి పోస్ట్ చేశారు. రామోజీరావు మరణంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. తెలుగు ప్రజల జీవితాల్లో రామోజీ ఒక విడదీయలేనిభాగం అని మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు.

# పత్రికా రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు

## సిపిఎం, సిపిఐ నేతల సంతాపం

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు మరణం పట్ల సీపీఐ, సీపీఎం నేతలు తమ సంతాపం తెలిపారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. సీపీఐ, సీపీఎం నేతలు రామోజీ ఫిల్మ్‌సిటీలో ఉంచిన రామోజీరావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. వీరయ్య మాట్లాడుతూ రామోజీరావు పత్రికా రంగాన్ని, ప్రసారమాధ్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారని కొనియాడారు.

**తెలుగు సంస్కృతికి ప్రతిబింబం : సిపిఐ నారాయణ**

తెలుగు సంస్కృతికి ప్రతిబింబం రామోజీరావని.. ఆయన ప్రతిబింబం ఉట్టిపడేవిధంగా ఏపీలో నూతన ప్రభుత్వం జాతికి ఉపయోగపడే స్మారకాన్ని నిర్మించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. ఢిల్లీలో సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణతో కలిసి రామోజీరావు మరణం పట్ల సంతాపాన్ని తెలిపారు. సీపీఐ నేతలు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అగ్రి కోర్సులకు వ్యవసాయ వర్సిటీ నోటిఫికేషన్

## దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 25

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** వ్యవసాయ, అనుబంధ కోర్సుల్లో ప్రవేశానికి తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వీటికి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 25 చివరి తేదీగా పేర్కొంది. 2024-25 విద్యా సంవత్సరానికి గాను పాలిటెక్నిక్‌లతో పాటు, అనుబంధ పాలిటెక్నిక్‌లలో డిప్లొమో కోర్సుల్లో అడ్మిషన్లకు గాను దరఖాస్తులను కోరుతున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. రెండేళ్ల, ఇంగ్లీష్ మీడియంలో డిప్లొమో ఇన్ అగ్రికల్చర్‌లో 630 సీట్లు, డిప్లొమో ఇన్ ఆర్గానిక్ అగ్రికల్చర్‌లో 60 సీట్లు, ఇంగ్లీష్ మీడియంలో మూడేళ్ల డిప్లొమో ఇన్ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్‌లో 110 సీట్లు ఉన్నాయి. వీటికి గాను 10వ తరగతి ఉత్తీర్ణతతో పాటు, పాలిసెట్-2024లో అర్హత సాధించి ఉండాలి. ఈ ఏడాది డిసెంబరు నెల 31వ తేదీ నాటికి 15 నుండి 22 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. కాగా తెలంగాణ రాష్ట్ర పాలిసెట్-2024లో అగ్రికల్చర్ స్ట్రీమ్ కింద పొందిన ర్యాంకులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితరాల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. ఇందుకు గాను తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో జూన్ 25 వరకూ స్వీకరిస్తారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు 600 రూపాయలు, మిగిలిన వారికి 1,200 రూపాయల చొప్పున దరఖాస్తు ఫీజు చెల్లించాలని నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

# నేడు జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలు

## రేపటి నుంచి జోసా కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీ

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో ఇంజనీరింగ్ సీట్ల ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) అడ్వా న్స్‌డ్- 2024 పరీక్ష ఫలితాలు నేడు(ఆదివారం) వెలువడను న్నాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 పరీక్ష మే 26న దేశ వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. పేపర్-1లో ప్రతి సబ్జెక్ట్ నుంచి 17 ప్రశ్నల చొప్పున 51 ప్రశ్నలను ఇచ్చారు. మొత్తం 180 మార్కులకి పేపర్-1ను నిర్వహించారు. పేపర్-1 ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగింది. పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగింది. ఐఐటీ మద్రాస్ జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 పరీక్షను నిర్వహించింది. దేశంలోని అన్ని ఐఐటీల్లో కలిపి సుమారు 17,385 బీటెక్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది 2,50,284 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించగా.. వారిలో 1.91 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షకి దరఖాస్తు చేసుకున్న వారిలో సుమారు 85 శాతం మంది హాజరైనట్టు తెలుస్తోంది. పరీక్షకి ఏపీలో 26 కేంద్రాలను, తెలంగాణలో 13 కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ నుంచి 24,121 మంది అర్హత సాధించగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి 21,844 మంది అర్హత సాధించారు. మొత్తం అర్హత సాధించిన వారిలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 45,965 మంది ఉండగా.. అర్హత సాధించిన వారిలో 18.3 శాతం మంది ఉన్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ -2024 ఫలితాలను నేడు(ఆదివారం) విడుదల చేయను న్నారు. రేపటి(సోమ వారం) నుంచి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించనున్నారు.

# మొదటిరోజు ఇ సెట్-2024 కౌన్సెలింగ్‌కు 6,219 మంది దరఖాస్తు

## 10 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 14 వరకు వెబ్‌ఆప్షన్లు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2024 కౌన్సెలింగ్ శని వారం నుంచి ప్రారంభమైంది. మొదటిరోజు కౌన్సెలింగ్‌లో 6219 మంది తమ వివరాలను అప్‌లోడ్‌చేసి స్లాట్ బుక్ చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. వివరాలను అప్‌లోడ్ చేసి స్లాట్ బుక్ చేసుకోవడానికి ఈ నెల 10 వరకు అవకాశం కల్పించారు. సర్టిఫికెట్ వెరిఫి కేషన్‌ను ఈ నెల 10 నుంచి 12 వరకు కొనసాగించనున్నారు. విద్యార్థులు తమ వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి ఈ నెల 10 నుంచి 14 వరకు అవకాశం కల్పించినట్టు అధికారులు తెలిపారు. ఈ నెల 18న సీటు అలాట్‌మెంట్‌ను చేపట్టనున్నారు. ఈసెట్-2024లో అర్హత సాధించిన విద్యార్థులు త్వరగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు ఉసూచించారు.

# వానకాలం నుండే ఉచిత పంటల బీమా

## రైతు ప్రీమియం భారం సర్కారుకే

## క్రాప్ బుకింగ్ పోర్టల్ విస్తీర్ణమే ఆధారం

## పంటల వివరాలపై రైతుల డిక్లరేషన్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజను నుండే తెలంగాణలో ఉచిత పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. రాష్ట్రంలో దాదాపు 1.34 కోట్ల ఎకరాలకు ఉచిత పంటల బీమా అమలు చేయాల్సి ఉంటుందని అంచనా. ఇందుకు గాను పశ్చిమబెంగాల్ తరహాలో రైతులు చెల్లించాల్సిన ప్రీమియంను రాష్ట్ర సర్కారే భరించాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్థిక, వ్యవసాయ శాఖ అధికారులు విధివిధానలను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరడం, ప్రీమియం చెల్లింపు, పంటలు లేదా, గ్రామాన్ని యూనిట్‌గా చేసుకోవడం వంటి వాటిపై లోతైన పరిశీలన చేస్తున్నాయి. ఈ పథకం అమలకు సంబంధించి జిల్లాల వారీగా వ్యవసాయ అధికారుల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటున్నట్లు తెలియవచ్చింది. కాగా క్రాప్ బుకింగ్ పోర్టల్‌ను ఇప్పటికే నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అందులో పేర్కొన్న వివరాల ఆధారంగా పంటల బీమాను వర్తింప చేయనుంది. సాగు విస్తీర్ణం, అందులో పండుతున్న పంటలు, రైతుల పేర్లు, వారికున్న భూమి, సర్వే నెంబర్లు తదితర వివరాలను పరిగణలోకి తీసుకోనున్నారు. మరోవైపు రైతుల నుండి కూడా విస్తీర్ణం, పంటలు తదితర వివరాలతో కూడిన డిక్లరేషన్‌ను తీసుకోవాలని ఒక అభిప్రాయానికి వ్యవసాయ శాఖ వచ్చింది.

# నీట్ గ్రేస్ మార్కులపై కమిటీని ఏర్పాటు చేశాం

## పరీక్షకు తక్కువ సమయం ఇచ్చిన దగ్గర గ్రేస్ మార్కులు

## అదీ కూడా కోర్టు తీర్పుకు అనుగుణంగా చేశాం

## నీట్-2024 ఫలితాలపై వివరణ ఇచ్చిన ఎన్‌టిఎ

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ-2024 ఫలితాల్లో అవకతవకలు జరిగాయని వస్తున్న ప్రచారాలపై నీట్ పరీక్షను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) వివరణ ఇచ్చింది. నీట్ పరీక్షను మే 5న 571 నగరాల్లో 4750 కేంద్రాల్లో నిర్వహించినట్టు తెలిపింది. 2019 నుంచి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిత్వ శాఖ తరపున నీట్ పరీక్షను ఎన్‌టీఏ నిర్వహిస్తోందని ప్రకటించింది. నీట్-2024 ఫలితాలను జూన్ 4న విడుదల చేసినట్టు తెలిపింది. ఫలితాల్లో ఎక్కువ మంది 720 మార్కులకి 720 మార్కులు ఎక్కువ మందికి రావడం, కొందరికి గ్రేస్ మార్కులను కలపడంపై ఆందోళనలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పేర్కొంది. ఒకే కేంద్రంలో 8 మంది టాపర్లు ఉండటం కూడా అందులో ఒక సమస్యగా ఉంది. జూన్ 14న ఫలితాలను ప్రకటిస్తామని ముందు చెప్పినప్పటికీ జూన్ 4 నాటికే ఫలితాలు రెడీ కావడంతో.. ఆలస్యం చేయడం ఎందుకని ప్రకటించినట్టు ఎన్‌టీఏ వెల్లడించింది. ఈ ఏడాది 67 మందికి 720కి 720 మార్కులు వచ్చాయని తెలిపింది. 67 మందిలో 44 ఒక ఫిజిక్స్ ఆన్సర్ కీలో రెండు ఆప్షన్లను కూడా కరెక్టుగా తీసుకోబడ్డాయని స్పష్టం చేసింది. అలాగే నీట్-2024 పరీక్ష సమయంలో పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఛత్తీస్‌గడ్‌లలో కొందరు అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో తమకి పరీక్ష రాయడానికి పూర్తి 3 గంటల 20 నిమిషాల సమయం ఇవ్వలేదని కోర్టును ఆశ్రయించారు. అటువంటి ఫిర్యాదులను పరిశీలించడానికి గ్రీవెన్స్ రీడ్రెసల్ కమిటీ(జీఆర్‌సీ)ని పరీక్షల మరియు విద్యారంగ నిపుణులతో ఏర్పాటు చేసినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. సంబంధిత పరీక్షా కేంద్రాల్లోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులు కోల్పోయిన పరీక్షా సమయం మరియు అభ్యర్థులకు వారి సమాధాన సామర్థ్యం ఆధారంగా గ్రేస్ మార్కులతో పరిహారంగా అపెక్స్ కోర్టు తీర్పు ఆధారంగా ఇచ్చినట్టు ఎన్‌టీఏ పేర్కొంది. గ్రేస్ మార్కుల మంజూరులో తలెత్తిన సమస్యలను పరిష్కరించడానికి, వాటిని పరిశీలించడానికి ఎన్‌టీఏ ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ప్రకటించింది.

# ఎన్నికలు కాకుండానే రాష్ట్ర మత్స్యకార చైర్మన్ నియమకం ఎలా?

## హైకోర్టు విచారణ 21కి వాయిదా

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని జిల్లాల మత్స్యకార సహకార సంఘాలకు ఎన్నికలు పూర్తి కాకుండానే రాష్ట్ర చైర్మన్‌ను ఎలా నియమిస్తారని హైకోర్టు ధర్మాసనం రాష్ట్ర సర్కార్‌ను నిలదీసింది. మత్స్యకార సొసైటీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడం సరికాదని తప్పు పట్టింది. రాష్ట్రంలోని మత్స్యకార సహకార సంఘాలకు ఎన్నికలు జరగకుండానే రాష్ట్ర మత్స్యకార సహకార సంఘం చైర్మన్‌గా సాయికుమార్‌ను నియమించారంటూ హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. ఈ పిటీషన్‌పై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. తదుపరి విచారణను ఈ నెల 21 వాయదా వేసింది.

# అర్చకులకు న్యాయం చేయాలి

## ప్రభుత్వానికి వైదిక సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శి వినతి



సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వరశర్మ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 8, ప్రభాతవార్త:** లోకకళ్యాణం కోసం పాటుపడే వైదిక బ్రాహ్మణులకు (అర్చకులు) గత ప్రభుత్వం అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంత్రులు కొండా సురేఖ, దుదిళ్ల శ్రీధర్ విజ్ఞప్తి చేశామని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తామని సంఘం ప్రతినిధులు తెలిపారు. శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురుకుంట్ల రాజేశ్వరశర్మ, ఉప్పల బాలసుబ్రహ్మణం, మహిళా విభాగం కన్వీనర్ అర్పిత మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వల్ల కొంతమందికే న్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేసి తగినన్ని నిధులు కేటాయించి, వైదికులకు న్యాయం చేయాలని, బ్రాహ్మణ శాఖ పరంగా జనగణన చేపట్టాలని, అర్చక పురో హితుల రక్షణ కోసం, ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ ఏ ర్పాటులో ఛైర్మన్‌ను, డైరెక్టర్లలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను నియమించకుండా క్షేత్ర స్థాయిలో తమ సంఘం నాయకులను నియమించాలని కోరారు. దేవాలయాల్లో దూప, దీపనైవేద్య పథకాలను ప్రక్షాళన చేయాలని, బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులను అపాలని, వీరి రక్షణ కోసం ప్రత్యేక చట్టం రూపొందించాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నారాయణం చక్రవర్తి శర్మ, వేమవరపు వెంకటరమణ, చిన్నయ్య శర్మ, మాడా పాపయ్యశర్మ, కేశవనాథశర్మ, తోట ప్రకాశ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నీట్-2024 ఫలితాలపై విద్యార్థి సంఘాల ఆందోళన

## పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి

## అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

## ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీల డిమాండ్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** దేశంలోని వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ-2024ని రద్దుచేసి తిరిగి నిర్వహించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నీట్‌లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేశాయి. నీట్-2024 ఫలితాలను ముందుగా జూన్ 14న ప్రకటిస్తామని చెప్పి.. ఎలాంటి సమాచారం లేకుండా ముందుగానే ఫలితాలను వెల్లడించడంపై దేశ వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు వస్తున్నాయని.. వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు డిమాండ్ చేశారు. ఎన్‌టీఏను తీసుకొని వచ్చినప్పటి నుంచి దాని పారదర్శకతపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని.. గత పరీక్షల్లో ఎన్‌టీఏ చేసిన ఘో తప్పిదాలను, అవకతవకలు పునరావృతం అవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీట్‌లో మొత్తం 720 మార్కులు ఉండగా.. వాటిలో ప్రతి సరైన సమాధానానికి 4 మార్కులు ఇవ్వబడతాయని.. అయితే ప్రతి తప్పు సమాధానానికి మొత్తం నుంచి ఒక మార్కు తీసివేయబడుతుంది.. అయితే సమాధానం లేని ప్రశ్నలు గుర్తించబడవు.. అలాంటప్పుడు 719 మరియు 718 మార్కులు పొందడం గణితశాస్త్రంలో సాధ్యం కాదు. కానీ అలాంటి సందర్భాలు ఈ ఫలితాల్లో కనిపించాయని వారన్నారు. ఈ ఏడాది ఫలితాలు గ్రేస్ మార్కింగ్ కోసం అని ఎన్‌టీఏ క్యాజువల్‌గా ఒక ప్రకటనలో తెలిపింది. కానీ ఈఏడాది పరీక్షకి ముందు ఎన్‌టీఏ ప్రచురించిన మార్గదర్శకాల్లో ఎక్కడా ఈ గ్రేస్ మార్కింగ్ పథకం గురించి ప్రస్తావించలేదని మూర్తి, నాగరాజు గుర్తు చేశారు. అంతేకాకుండా ఒకే సెంటర్ నుంచి వరుసగా రోల్ నంబర్లు ఉన్న విద్యార్థులు ఒకే మార్కులను పొందారని ఫిర్యాదులు ఉన్నాయని గుర్తు చేశారు. వైద్య రంగంలో రాష్ట్ర ఆధారిత ఉమ్మడి ప్రవేశపరీక్ష విధానాన్ని మార్చడం వల్ల అంతులేని అవినీతి జరిగిందన్న వాదన ఇప్పుడు నీట్-2024 యూజీకి సంబం ధించి కూడా ముందుకు వస్తోందన్నారు. ఈ ఘటనపై తక్షణమే పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. సమగ్ర విచారణ చేపట్టి, నీట్ పరీక్షను తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని ఎఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ కేంద్రాన్ని డిమాండ్ చేసింది. నీట్ పరీక్షా ఫలితాలపై అనేక అనుమా నాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపౌ కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. నీట్ ఫలితాలపై కొందరు విద్యార్థులు, తల్లిదండ్రులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారని.. వారి అనుమానాలకు సాక్ష్యంగా ఆరుగురు విద్యార్థులకి 720 మార్కులకి గానూ 720 మార్కులు రావడం.. వారి పరీక్షా కేంద్రం ఒకటే కావడం అనుమానాలకు బలాన్ని స్తుందన్నారు. కాబట్టి తక్షణమే ఎన్‌టీఏ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకి న్యాయం చేయాలని మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# చేప ప్రసాదానికి వచ్చి గుండెపోటుతో మృతి

**హైదరాబాద్ (గోషామహల్), జూన్ 8, ప్రభాతవార్త:** నాంపల్లి ఎగ్జిబిషన్‌మైదానంలో చేప ప్రసాదం వేయించుకునేందుకు నిజామాబాద్ వచ్చిన ఓ వ్యక్తి ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడిక్కడే మృతి చెందారు. నిజామాబాద్ ప్రాంతానికి చెందిన గొల్లరాజు(65)చేపప్రసాదం కోసం నిజామాబాద్ నుంచి నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో వేసే చేపప్రసాదానికి శుక్రవారం వచ్చాడు. అయితే మృగశిరకార్తె శనివారం ఉదయం ఉబ్బసం వ్యాధి గ్రస్తులకు చేపప్రసా దం పంపిణి చేసే సమయంలో నిల్చున్న గొలరాజుకు ఆకస్మాత్తుగా చాతీలో నొప్పి రావడంతో అక్కడే ఉన్న వారు అధికారులకు సమాచారం అందించారు. సంఘటనాస్థలానికి అంబులెన్స్‌ను రప్పించి వైద్యం కోసం నాంపల్లి కేర్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడి వైద్యులు రాజుకు వైద్యసేవలను అందిస్తుం డగా రాజుకు గుండెపోటు వచ్చి మరణించినట్లు వైద్యులు తెలిపారు. కొంతసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈసారి కొంత పోలీసులు అధికారులు గేటు నెంబర్ రెండు నుంచి ఉబ్బసం వ్యాధిగ్రస్తులను లోనికి వదిలేందుకు చర్యలు తీసుకున్నారు.

# ఢిల్లీ టూర్‌లో సిఎం రేవంత్ బిజీ బిజీ

## రాహుల్, ప్రియాంక గాంధీలతో భేటీ

## కేబినెట్‌లో చేర్పులు, నామినేటెడ్ పదవులపై చర్చ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్8:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ టూర్ ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణ పీఠాన్ని అధిరోహించిన తర్వాత మూడు నెలలకే ఎన్నికల కోడ్ రావడంతో ఇటు మంత్రి వర్గ విస్తరణ, అటు నామినేట్ పదవుల పంపకం జరగలేదు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రేవంత్ పాలనపై కేంద్రీకరించారు. ఇందులో భాగంగా సీనియర్ ఐఏఎస్,ఐపిఎస్ అధికారుల ప్రక్షాళనకు దృష్టి సారించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా నిరూపించుకోవాలంటే పార్టీలో కూడా ప్రక్షాళన జరగాలని ఆయన భావిస్తున్నారు. ఇప్పటికే కొంత మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులు, సీనియర్లు పీసిసి అధ్యక్ష పదవి, నామినేటెడ్ పదవుల కోసం అధిష్ఠానం వద్ద పైరవీలు చేస్తున్నారు. అలాగే ఎన్నికల సమయంలో కూడా కొందరికి పదవులు ఇస్తానని సిఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రేవంత్ ఒక జాబితాను సిద్ధం చేసుకోగా, అధిష్ఠానం వద్ద కూడా మరో జాబితా ఉందని తెలుస్తోంది. దీనిపై హైకమాండ్ సూచన మేరకు ఎవరెవరికి మంత్రి పదవులు,పార్టీ పదవులు, కార్పొరేట్ పదవులు ఇవ్వాలో నిర్ణయించనున్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం, తాజా రాజకీయ పరిణామాలు,ఇతర అంశాలపై సిఎం రేవంత్‌రెడ్డి అధిష్ఠానంతో చర్చించినట్లు సమాచారం. శనివారం జరిగిన సిడబ్ల్యుసీ సమావేశంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో ఆయన భేటీ అయ్యారు. పార్టీ అధినేత్రి సోనియాగాంధీతో శనివారంనాడే సమావేశం అయ్యారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేతలతో కూడా సమావేశం అవుతారు. ఈ సందర్భంగా మంత్రి వర్గ విస్తరణ, కార్పొరేషన్ పదవులపై చర్చిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం సిఎం రేవంత్‌రెడ్డి వద్ద పిసిసి అధ్యక్ష పదవి కూడా ఉంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం అయిన వెంటనే పీసీసీ అధ్యక్ష పదవి వేరే వారికి కట్టబెడతారని అనుకున్నారు. ఇంతలో లోక్‌సభ ఎన్నికలు రావడంతో పీసీసీ అధ్యక్ష పదవి రేవంత్‌రెడ్డి దగ్గర ఉండిపోయింది. ఇప్పుడు పిసిసి అధ్యక్ష పదవి వేరే వారికి ఇవ్వనున్నారు. పీసీసీ పదవికి ఆశావాహుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుంది. అధిష్ఠానం దగ్గర కొంత మంది పేర్లు పరిశీలన ఉండగా, సిఎం రేవంత్‌రెడ్డి కూడా కొంత మంది పేర్లు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. సిఎం రేవంత్‌రెడ్డికి అనుకూలమైన వారికి పిసిసి పదవి ఇప్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ మెజారిటీ పరిగణలోకి తీసుకుని పదవులు ఇచ్చేఅవకాశం ఉందని చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో కొందరికి మంత్రి పదవులు ఇవ్వనుండగా, మరికొందరికి కార్పొరేషన్ పదవులు ఇస్తారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొందరిని బుజ్జగించడం కోసం పీసిసి అధ్యక్షుడుగా ఉన్న రేవంత్‌రెడ్డి కార్పొరేషన్ పదవులు ఇవ్వడానికి హామీలు కూడా ఇచ్చారు. వీటి అన్నింటిని పరిగణలోకి తీసుకుని పదవులు పంచే అవకాశం ఉంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని కూడా కొందరికి కార్పొరేషన్ పదవులు ఇచ్చే అవకాశం ఉందని వాదనలు వినిపిస్తున్నాయి. సిడబ్ల్యుసి సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, వంశీచందర్‌రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులు కూడా పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నేతలకే ప్రమాణ స్వీకార ఆహ్వానాలా?

### కాంగ్రెస్ నేత జైరామ్‌రమేష్ ఎద్దేవా



**న్యూఢిల్లీ, జూన్ 8:** మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణం చేయనున్న ఎన్డీయే పక్ష నేత నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారానికి విపక్ష పార్టీలకు కానీ, విపక్ష నేతలకు కానీ ఆహ్వానాలు పంపించలేదని, కేవలం అంతర్జాతీయ ప్రముఖులకే ఆహ్వానం ఉందని కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ ఎద్దేవాచేసారు. ఇండియా కూటమి నేతలకు కాంగ్రెస్ పార్టీకి కానీ ఆహ్వానాలు రాలేదని, ఆహ్వానాలు అందింతే హాజరయ్యే అంశం పరిశీలిస్తామన్నారు. కేవలం అంతర్జాతీయ నేతలు మాత్రమే మోడీకి ఆసక్తి అని అందుకే వారిని ఆహ్వానించారన్నారు. ఎన్డీయే నేతలు కేవలం అంతర్జాతీయ నాయకులను మాత్రమే ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తున్నారు. మా నాయకులకు ఇంతవరకూ ఎలాంటి ఆహ్వానాలు అందలేదు. ఒకవేళ ఇండియా కూటమి నాయకులకు ఆహ్వానాలు అందితే వెళ్లాలా వద్దా అనేది అప్పుడు నిర్ణయించుకుంటామని జైరామ్‌రమేష్ చెప్పారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం ఆయన పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీయే పక్ష వైఖరిని దుయ్యబట్టారు. ఆహ్వానాలు పంపించడంలో కూడా ఎన్డీయే పెద్దలకు అంతరాలు పెరిగాయన్నారు.

## మరాఠా ఉద్యమనేత మనోజ్ జరాంగే మళ్లీ దీక్ష ప్రారంభం

### స్వగ్రామం ఆంత్రవాలి సారాటిలో ఆమరణదీక్ష షురూ



**ముంబయి, జూన్ 8:** మరాఠా రిజర్వేషన్ల సాధన కోసం మళ్లీ మరాఠా రిజర్వేషన్లసాధన సమితి నాయకుడు మనోజ్ జరాంగేపాటిల్ నిరవధిక నిరాహార దీక్షనుప్రారంభించారు. పోలీ సులనుంచి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే ఆయన దీక్షలో కూర్చున్నారు. మరాఠా రిజర్వేషన్లు అమలుచేయకపోతే తాను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తానని, అసెంబ్లీలో వాణిని వినిపించి రిజర్వేషన్లను సాధిస్తానని ప్రకటించారు. మరతా తెగకు చెందిన అందరు రక్తసంబంధీకులను కున్‌బీలుగా గుర్తించాలని ముసాయిదాలో పొందుపరిచిన అన్ని అంశాలను అమలుచేయాలని ఆయన డిమాండ్ చేసారు. అంతేకాకుండా మరాఠాలకు ఒబిసి కేటగిరీని వర్తింపచేయాలని కోరారు. కున్‌బీలను మరాఠాలుగా గుర్తించేందుకు ప్రత్యేక చట్టం చేయాలని లేనిపక్షంలో 288 అసెంబ్లీ స్థానాల్లోను తాము అభ్యర్థులను పోటీకి దించుతామని అన్నారు. ఆయన స్వస్థలం అంతర్వాలి సారతి గ్రామంలో ఆయన దీక్ష ప్రారంభించారు. మహారాష్ట్రలోని జల్నా జిల్లా అంబాద్ తహసీల్‌లో ఉంది. ఉదయం 10.30 గంటలనుంచి ఆయన దీక్షనుప్రారంభించారు. అయితే ఆయన దీక్షకు పోలీసులు అనుమతించలేదు. వ్యవసాయమే జీవనాధారంగా కున్‌బీలు మహారాష్ట్రలో ఉన్నారు. వీరంతాకూడా ఒబిసి కేటగిరీలోకి వస్తున్నారు. అందువల్లనే మనోజ్ జరాంగే మరాఠాలకు కూడా కున్‌బీ సర్టిఫికేట్లు ఇవ్వాలని, దీనివల్ల వారు కోటా ప్రయోజనాలు పొందగలుగుతారన్నారు. మరాఠా రిజర్వేషన్లుసాధించేవరకూ తాను విశ్రమించబోనని ఉద్యమనే స్పష్టంచేసారు. గ్రామస్తులను రెచ్చగొట్టి తన దీక్షను భగ్నంచేయాలని మహారాష్ట్రప్రభుత్వం కుట్రలుచేస్తోందని ఆరోపించారు. ఇందులోభాగంగానే కొందరుగ్రామస్తులు అధికారులకు వినతిపత్రం ఇచ్చి తన దీక్షకు అనుమతి ఇవ్వవద్దని కోరారని ఆయన ఆరోపించారు. ఈ విధానం మతసామరస్యానికి విఘాతం కలిగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌లు ఈ సమస్యను వెంటనేపరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో తాను 288అసెంబ్లీ నియోజకవర్గాల్లోను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విభిన్నకులాలకు చెందినవారిని పోటీకి దించుతానని, తాను వ్యక్తిగతంగా ఎన్నికలరాజకీయాలకు దూరం అని ప్రకటించారు. మరాఠాలకు రిజర్వేషన్లు అమలు చేస్తే ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటి సిఎం ఫడ్నవిస్‌లను తమ తెగ ఎన్నటికీ మరిచిపోదని రుణపడి ఉంటారని ఆయన అన్నారు.

## యూపీలో కాంగ్రెస్ ధన్యవాద్ యాత్ర

**లక్నో, జూన్ 8:** దేశంలోనే అత్యంత ఎక్కువ స్థానాలున్న అతిపెద్ద రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్‌లో ఈసారి ఎన్డీయే కూటమికి భారీ నష్టం జరిగింది. 80 స్థానాలున్న యుపిలో విపక్ష ఇండియా కూటమి 43 స్థానాలు గెలుచుకోగా బిజెపికి 33మాత్రమే దక్కాయి. సమాజ్ వాది పార్టీ 37,కాంగ్రెస్ పార్టీ ఆరు స్థానాలు చేజిక్కించుకున్నాయి. అందులోకూడా గత ఎన్నికల్లో పోగొట్టుకున్న అమేథి స్థానాన్ని మళ్లీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. అలాగే గాంధీ కుటుంబానికి సొంత నియోజకవర్గంగా ఉన్న రాయ్‌బరేలిలో కూడా అత్యధిక మెజార్టీతో రాహుల్ గాంధీ గెలుపొందారు. 2019 ఎన్నికల్లో బిజెపి 62స్థానాలు గెలిచింది. ఎస్పీ కాంగ్రెస్ పార్టీలు ఒకటి, ఐదు స్థానాలకు పరిమితం అయ్యాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు భిన్నంగా యుపి ఎన్నికల్లో వచ్చిన గణనీయమైన మార్పు పట్ల విపక్ష కూటమి హర్షం ప్రకటిస్తోంది. ఇందుకోసం ప్రజలకు దన్యవాదాలు తెలిపేందకు కాంగ్రెస్ పార్టీ ధన్యవాద్‌యాత్రను ప్రారం భిస్తోంది. ఈ యాత్ర జూన్ 11న ప్రారంభం అయి 15వ తేదీ ముగుస్తుంది. యుపిలోని 403 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈయాత్ర కొన సాగుతుందని కాంగ్రెస్‌ప్రకటించింది. అంతేకా కుండా భారత రాజ్యాంగ ప్రతిని ఇచ్చి కాంగ్రెస్ గెలుపునకు కృషిచేసిన నేతలను సత్కరించాలని సీనియర్లు నిర్ణయించారు. ఈయాత్రలో రాహుల్, ప్రియాంకగాంధీలు కూడా కొన్ని చోట్ల పాల్గొంటారని సమాచారం.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

### ఆరుగురు మావోయిస్టులు మృతి

### పెద్ద ఎత్తున ఆయుధ సామాగ్రి స్వాధీనం

### వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజన్



మాట్లాడుతున్న పోలీసు అధికారులు, స్వాధీనం చేసుకున్న ఆయుధాలు

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘఢ్‌లో వరస ఎన్ కౌంటర్లు చోటుచేసుకుంటున్నాయి. నారాయణ పూర్ దంతెవాడ సరిహద్దులోని ముంగోడి గోబెల్ గుబుమ్ అదర్ వేద వహికల్ ఛోటెటొడెబెడ అటవి ప్రాంతాల గ్రామ సమీపంలో తూర్పు బస్తర్ డివిజన్‌లోని అమ్ దై ఏరియా కమిటీ సమావేశం అయ్యారని పోలీసులు సమాచారం అందటంతో ఆ ప్రాంతంలో కూబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజన్ వివరాలు వెల్లడించారు. మావోలకు భద్రతా బలగాలకు జరిగిన కాల్పుల నంతరం ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన భద్రతా బలగాలకు రెండు 303 రైఫిల్స్ ఒక మ్యాగజైన్ 315 బోర్ రైఫిల్ బిజిఎల్ లాంఛర్ 12 బోర్ రైఫిల్ సెల్ ఫోన్‌లు ఎస్ఎల్ఆర్ రైఫిల్ 100 మీటర్ల వైర్ 1 1/2 కేజి గల రైస్ కుక్కర్ మందుపాతర పిఐడి బ్యాగ్ మల్టీ మీటర్ ప్లాస్టిక్ పేలుడు పదార్ధాలు ఇతర నిత్యవసర వస్తువులు లభించాయని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో నారాయణ పూర్ దంతెవాడ కొండగావ్, ఉమ్మడి ఐటిబిటి కంపెనీ సీఆర్‌పిఎఫ్ బలగాలు సంయుక్తంగా పాల్గొన్నారని డిఐజి తెలిపారు. మృతిచెందిన వారిలో మాసియా మాండవి సుక్మా జిల్లా పిఎల్‌జిఏ 6 కంపెనీ సభ్యుడు, స్నీపర్ టీమ్ కమాండర్ ప్లాటున్ నెంబర్ 2ఏ సభ్యుడిగా పనిచేస్తున్నాడని, ఇతనిపై ఎనిమిది లక్షలరివార్డు ఉందన్నారు. కోరం రమేష్ డిప్యూటీ కమాండర్ ఇతని పై ఎనిమిది లక్షల రివార్డు ఉందని, సన్నీ అలియాస్ సుందరి(8 లక్షల రివార్డు), పోయం సజంతి(8 లక్షల రివార్డు) జయలాల్‌పై ఐదు లక్షల రివార్డు, జనిపై లక్ష రివార్డు ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ విలేఖర్ల సమావేశంలో దంతెవాడ డిఐజీ కమ్లోచన్ కశ్యప్,పోలీస్ సూపరిండెంట్ షల్దబ్ సిన్హా, నారాయణపూర్ సూపరిండెంట్ ప్రభాత్, దంతెవాడ ఎస్పీ,గౌరవ్‌రాయ్,సీనియర్‌ఐటిబిటి , సిఆర్‌పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో ఎపి ముందుకు

### - సిఎస్ నీరబ్ కుమార్

**విజయవాడ,జూన్ 8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజన నిలిపేందుకు శక్తివంచనలేని కృషి చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ స్పష్టం చేసారు.ప్రభుత్వ నిర్దేశిత ప్రాధాన్యాలకు అనుగుణంగా తమ పనితీరు ఉంటుందని తెలి పారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. సిఎస్ నీరబ్ కుమార్ నిన్ననే బాధ్యతలు స్వీకరించారు.శనివారం ఆయన సచివాలయంలో ఆర్థిక శాఖపై సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఎపి ఆర్థిక పరిస్థితిపై ఆయన కీల కంగా చర్చించారు.ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక స్థితి, ఆయా పథకాలకు అయ్యే వ్యయం.ఏ రంగాల్లో ప్రభుత్వానికి ఆదాయం లభిస్తోంది.సంక్షేమానికి చేసే వ్యయంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఆయా రంగాలకు చెందిన అంశాలన్నింటిని క్రోడిక రిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వెంటనే నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను నీరబ్ కుమార్ ఆదేశించారు.

## డచ్ టీమ్‌పై దక్షిణాఫ్రికా గెలుపు

### నాలుగు వికెట్ల తేడాతో నెదర్లాండ్స్ ఓటమి



**న్యూయార్క్, జూన్ 8:** టి20 ప్రపంచకప్ 2024లో భాగంగా నెదర్లాండ్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది.నెదర్లాండ్స్‌పై జరిగిన ఈమ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 103 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా మొత్తం ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 106 పరుగులుచేసి నాలుగు వికెట్ల తేడాతో విక్టరీ సాధించింది. తొలుత సఫారీ జట్టులోమార్కో జాన్సెన్ 20 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసాడు. అన్రిచ్‌నోర్జే 19 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసాడు. దీనితో 48 పరుగులకే డచ్ జట్టు ఆరు వికెట్లు నష్టపోయింది. ఆదశలో సిబ్రాండ్ ఎంగ్లెబ్రెట్జ్ 40, లోగన్ వాన్‌బీక్ 23 పరుగులుచేసి పట్టుదలగా ఆడారు. చివరి ఓవర్‌లో బౌండరీలతో హోరెత్తించిన ఈ జంట అర్ధసెంచరీ భాగస్వామ్యంతో అందుకుంది. దాంతో మార్క్‌రమ్‌సేకు నెదర్లాండ్స్ 104 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. పొట్టిప్రపంచ కప్‌లో పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థులను వణికిస్తున్న దక్షిణాఫ్రికాకు డచ్ జట్టుచేతిలో షాక్ తగిలింది. నిర్దేశించిన స్వల్ప లక్ష్యఛేదనలో సఫారీజట్టు కష్టాలకు ఎదురీదింది.డచ్‌పేసర్ వివియన్ కింగ్మా విజృంభణతో 12 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది. తొలి ఓవర్‌లోమొదటి బంతికే ఓపెనర్ క్వింటన్ డీకాక్ సమన్వయ లోపంతో రనౌట్ అయ్యాడు. తర్వాత ఓవర్‌లో మరో ఓపెనర్ రీజా హెండ్రిక్స్ మూడుపరుగులకే వాన్‌బీక్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఆదుకుంటాడనుకున్న కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ సైతం సున్నాచూపించాడు. చిచ్చరపిడుగు అని చెపుతున్న హెన్రిచ్ క్లాసెన్ నాలుగుపరుగులకే కింగ్మా బౌలింగ్‌లోబోల్తాపడ్డాడు. పవర్‌ప్లేలోనే ప్రొటీస్‌టీమ్ నాలుగు వికెట్లనష్టానికి కేవలం 16 పరుగులు మాత్రమేచేసింది. డేవిడ్‌మిల్లర్ యువకెరటం ట్రిస్టన్‌స్టబ్స్‌లు ఇన్నింగ్స్ నిర్మించేందుకు అవిరళ కృషిచేసారు. మ్యాచ్‌లో ట్రిస్టన్ స్టబ్స్ 37 బంతుల్లో 33 పరుగులు, డేవిడ్ మిల్లర్ 51 బంతుల్లో 59 పరుగులుచేసి ఆదుకుని జట్టుకు విజయం అందించారు. నెదర్లాండ్స్ బౌలర్లలో వివియన్‌కింగ్మా రెండు, వాన్‌బీక్ రెండు, బాస్‌డి లీడే ఒకవికెట్‌తీసారు. కాగామ్యాచ్‌లో సఫారీలు చివరివరకూ ఆచితూచి ఆడుతూ అత్యంత అప్రమత్తంగా డచ్ బౌలర్లను ఎదుర్కొన్న సఫారీ జట్టు చివరకు 106 పరుగులుచేసి నాలుగు వికెట్లు తేడాతో విజయం చేజిక్కించుకుంది. కాగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా సఫారీ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ నిలిచాడు. కాగా గ్రూప్‌డిలో భాగమయిన సౌతాఫ్రికా, నెదర్లాండ్స్ జట్లు ఈటోర్నీలో ఇప్పటివరకూ ఆడిన మ్యాచ్‌ల్లో విజయం సాధించి పట్టికలో తొలిరెండుస్థానాల్లో ఉన్నాయి. దక్షిణాఫ్రికా శ్రీలంకపై విజయం సాధిస్తే నెదర్లాండ్స్ నేపాల్‌ను చిత్తుచేసింది.

### టిప్పర్‌ను ఢీకొన్న ద్విచక్ర వాహనం

## భార్య, భర్త మృతి ..అనాధలైన చిన్నారులు

**కొడంగల్,జూన్ 8ప్రభాతవార్త:** మరమ్మత్తుల నిమిత్తం రోడ్డుపై నిలిచి ఉన్న టిప్పర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొట్టిన సంఘటనలో భార్య,భర్త మృతి చెందిన సంఘటన కొడంగల్ మండల పరిధిలోని చిట్లపల్లి స్టేజీ సమీపంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.సంఘటనకు సంభంధించి ఎస్సై భరత్‌రెడ్డి కథనం మేరకు బషీరాబాద్ మండలంలోని దామడ్‌చేడ్ గ్రామానికి చెందిన కమ్మరి శివాజీ(40) ఆయన భార్య అనిత(38)లు కూలీ పనులు చేస్తు జీవనం కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి దౌల్తాబాద్ మండలంలోని కుప్పగిరి గ్రామానికి బంధువుల ఇంటికి ది ్వచక్ర వాహనంపై వెళ్తున్నారు.చిట్లపల్లి స్టేజీ సమీపంలో టిప్పర్ మరమ్మత్తులకు గురై రోడ్డుపై ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేకుండా నిలిపారు.రాత్రి వేళ కావడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న శివాజీ టిప్పర్‌ను గమనించకుండా ఢీకొట్టాడు.దీంతో భార్యభర్తలు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.సంఘటనపై మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుతో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

తల్లిదండ్రులు ఇద్దరు మృతిచెందడంతో ముగ్గురు పిల్లలు పూజ,అర్చన, మహేష్ చిన్నారులు అనాధలైయ్యారు. తల్లిదం డ్రులను కోల్పోయిన చిన్నారులను ప్రభుత్వం అదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బిఎస్‌ఎఫ్ జవాన్ ఆత్మహత్య



మలయ్ కర్మాకర్ (ఫైల్)

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అంతగఢ్ శనివారం సరిహద్దు భద్రతా దళం(బిఎస్ఎఫ్) జవాన్ ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. మలయ్ కర్మాకర్ అనే జవాను అంతగఢ్‌లోని బీఎస్ఎఫ్ 12 బెటాలియన్ సభ్యుడు కాగా తన షూ లేస్ ఉపయోగించి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అంతగఢ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొందరు అధికారుల గుండెల్లో రైళ్లు

### గత ఎపి ప్రభుత్వంలో ఏకపక్షంగా వ్యవహరించినట్లు ఆరోపణలు

### కొత్త ప్రభుత్వం ఏచర్య తీసుకొంటుందోనని ఆందోళన

**కుప్పం, జూన్ 8 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో ఏకపక్షంగా వ్యవహరించిన పలువురు ప్రభుత్వ అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కొత్త ప్రభుత్వం ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఆందోళన వారిలో నెలకొంది. ప్రధానంగా చిత్తూరు జిల్లాలో కొంతమంది పోలీసు అధికారులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల వ్యవహారశైలి వారికి ఇప్పుడు తలనొప్పులు తెచ్చిపెడుతోంది. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలో ఉన్నసమయంలో చిత్తూరు జిల్లాలో ఉన్న కొంతమంది పోలీసు అధికారులు, జిల్లా పరిషత్, మైనింగ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, మండల పరిషత్‌లలో కొంతమంది అధికారుల తీరు ఏకపక్షంగా సాగింది. వీరు వైఎస్సార్సీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల మాటలకు విలువ ఇస్తూ పెట్రేగిపోయారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై కొంతమంది పోలీసు అధికారులు వైఎస్సార్సీ నేతల ప్రోద్బలంతో కేసులు బనాయించారు. చివరకు గతేడాది ప్రతిపక్ష నేతగా ఉన్న కాబోయే సిఎం చంద్రబాబు నాయుడుపై కూడా కేసులు నమోదయ్యాయి. గతేడాది ఆరంభంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుంచి ప్రారంభించిన యువగళం పాదయాత్రకు అవరోధాలు కల్పించడం, తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన సందర్భంగా గతేడాది అప్పటి పోలీసు ఉన్నతాధికారులు పర్యటనకు అడ్డుతగలడం వంటి చర్యలకు ఉపక్రమించారు. ప్రధానంగా అప్పట్లో చిత్తూరు జిల్లాలో పనిచేసిన ఇప్పుడు వేరే ప్రాంతాలకు బదిలీ అయిన ఓ ఎస్పీ స్థాయి అధికారి, మరో డిఎస్పీ, ఇద్దరు సిఐలు, ప్రస్తుతం జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు సిఐల తీరు తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో ఈ పోలీసు అధికారులపై తెదేపా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందోననే ఉత్కంఠ పోలీసు శాఖలో సైతం నెలకొంది. మరో పక్క జిల్లాలో మైనింగ్ అధికారులు కొంతమంది కూడా అప్పట్లో వైఎస్సార్సీ నేతలకు అనువుగా కోరిన చోట్ల గ్రానైట్ క్వారీలు, క ంకర ఫ్యాక్టరీలకు అనుమతులు ఇచ్చారని సమాచారం. ఇక రెవెన్యూ శాఖలో అయితే జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో పనిచేసిన ఓ ఇద్దరు తహశీల్దార్ల తీరు వివాదాస్పదమైంది. ఈ ఇద్దరు తహశీల్దార్లు వారు పనిచేసిన మండలాల్లో వైఎస్సార్సీ నేతలకు అనుకూలంగా పనిచేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇబ ్బడిముబ్బడిగా డికెటి స్థలాలను సైతం కొంతమంది నేతలకు ధారాదత్తం చేశారని సమాచారం. జిల్లాలోని కొన్ని మండలాల్లో పలువురు మండల పరిషత్ అధికారులు వైఎస్సార్సీ ప్రజాప్రతినిధుల మాటలకు తలొగ్గి ఇష్టారాజ్యంగా నిధులు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు సైతం వినవస్తున్నాయి. ఇలా ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కో ప్రభుత్వ శాఖలో తవ్వేకొద్దీ అక్రమాలు వెలుగుచూసే అవకాశాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో ఈ ఐదేళ్లలో అధికార పార్టీకి అంటకాగిన ఆయా ప్రభుత్వ శాఖల్లోని కొంతమంది అధికారులపై కొత్త ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తుందోననే చర్చ ఇప్పుడు హాట్ టాఫిక్‌గా మారిపోయింది.

## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు

### హాజరుకానున్న ప్రధాని మోడీ, పలువురు కేంద్రమంత్రులు, సిఎంలు, ఏర్పాట్లను సమీక్షించిన ఆర్ అండ్ బి ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న



చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లపై శనివారం సమీక్ష జరుపుతున్న అర్‌అండ్‌బి ప్రధానకార్యదర్శి ప్రద్యుమ్న

**గన్నవరం(కృష్ణా), జూన్ 8, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీమెజార్టీ సీట్లు సాధించి అధికారం పీఠం కైవశం చేసుకున్న టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లిలో ఈనెల 12వతేదీ ఉదయం జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి అధికారులు ఏర్పాటు ్ల చేస్తున్నారు. ఈకార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులు, పలువురు విఐపిలు హాజరు కానుండటంతో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోసం ముందుగా వివిధ ప్రాంతాలు పరిశీలించినప్పటికీ ప్రధాన రాక సందర్భంగా భద్రతాపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని టిడిపి నాయకులు అధికారులు ఈకార్యక్రమం నిర్వహణకు కేసరపల్లి అనువుగా ఉంటుందని నిర్ణయించారు. కేసరపల్లిలోని ఐటిపార్కు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు శని వారం గన్నవరం విమానాశ్రయంలోని సమావేశ మందిరంలో రోడ్డుభవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న అదనపు డిజి ఎస్.బాగ్చీ, ఐజిలు రాజశేఖర్‌బాబు, అశోక్‌కుమార్, విజయవాడ పోలీస్ కమీషనర్ రామకృష్ణ, కృష్ణ, ఎన్టీఆర్‌జిల్లాల కలెక్టర్‌లు డికె.బాలాజీ, ఢిల్లీరావు, జిల్లా ఎస్పీ నయీం అస్మిలతో సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించి పలు సూచనలు ఇచ్చారు.

ఈసందర్భంగా పద్యుమ్న మాట్లాడుతూ ప్రధానసభా ప్రాంగణంలో ముళ్ళపొదలు తొలగించి, చదును చేసే పనులు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. వేదిక, బారికేడింగ్, బ్లాక్‌ల విభజన, పారిశుద్ధ్యపనులు పక్కాగా చేయాలన్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రముఖులకు వసతి, పాసులు ఏర్పాటు చేయాలని సూచించారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడటంతోపాటు, విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సభకు వచ్చే అతిధులు, ప్రజలకు తాగునీరు, మజ్జిగ, పాకెట్లు, ఆహారము ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖులకు, మీడియాకు అవసరమైన సీటింగ్ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పార్కింగ్ ప్రదేశాల నుండి సభకు వచ్చేందుకు వీలుగా అప్రోచ్‌రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విమానాశ్రయం నుండి సభావేదిక వద్దకు రాకపోకలు సాగించేందుకు అంతరాయం లేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గవర్నర్ రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలన్నారు. సభా ప్రాంగణంలో వైద ్యశిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచటంతోపాటు, అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈసమావేశంలో ఏలూరు ఎసీ ్ప మేరీ ప్రశాంతి, జేసిలు గీతాంజలీశర్మ, సంపత్‌కుమార్, డిఐజి గోపీనాధ్‌జెట్టి, విజయవాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్‌పుండార్కర్, విజయవాడ డిసిపి అధిరాజ్ ఎస్.రాణా, గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెండితెరపై వెలుగులు విరజల్లిన రామోజీ





రామోజీరావు సినిమా నిర్మాణంలో తనకంటూ ప్రత్యేకమైన ముద్రవేశారు. 1983లో ఉషాకిరణ్ మూవీస్‌ను స్థాపించి వివిధ భాషల్లో 87 సినిమాలు నిర్మించారు. ప్రేమలేఖ నవల ఆధారంగా జంధ్యాల దర్శకత్వంలో 84లో శ్రీవారికి ప్రేమలేఖ తీసి సూపర్‌హిట్ చేశారు. ఈసారి కథలను నిజజీవితంలో పాత్రల ఆధారంగా తీసుకుని మయూరి వంటి సినిమా తీసి సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఓ కాలులేని నాట్యకారిని జీవితం ఆధారంగా ఇది రూపొందించి. ఈ సినిమా జనాల్లో రెండు దశాబ్దాలపాటు నిలిచిపోయింది. అనంతరం తనకు జరిగిన అన్యాయాన్ని నిరాహారదీక్షతో పోరాడి దక్కించుకున్న కథతో మౌనపోరాటం నిర్మించారు. ఇది ఒడిసాలో జరిగిన నిజ సంఘటన ఆధారంగా తెరకెక్కించారు. ఇదంతా ఓ భాగమైతే టి.క్రిష్ణ దర్శకత్వంతో విజయశాంతి లీడ్‌రోల్‌గా ప్రతిఘటన సినిమా తీసి సినిమా చరిత్రను తిరగరాశారు. ఈ సినిమాను మొదట్లో చూస్తారోలేదోనని సందిగ్ధంలో వున్నా సమకాలీన అంశాలు, నటీనటుల అభినయంతో జాతీయ స్థాయిలో పేరుతెచ్చిపెట్టంది. ఈ సినిమాతోనే రాజశేఖర్ మరింత పాపులర్ అయ్యారు. కోట శ్రీనివాసరావు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చారు. ఇక అక్కడ నుంచి ఆయన వెనుకడుగువేయ లేదు. ఇక మారథాన్ నేపథ్యంలో అశ్వని చిత్రాన్ని రియల్ ప్లేయర్ అశ్వినీ నాచప్పతో తెరకెక్కించారు. తేజ, మనసు మమత, నేవ్వేకావాలి, అమ్మ జడ్జిమెంట్, పీపుల్స్ ఎన్‌కౌంటర్, బెట్టింగ్ బాలరాజు, నచ్చావులే, నువ్విలా వంటి సినిమాలు తీశారు. జూ.ఎన్టీఆర్‌ను 'నిన్ను చూడాలనుంది' సినిమా తీసి నటుడిగా పరిచయం చేసిన ఘటన రామోజీరావుదే. ఆ తర్వాత గోపిచంద్‌తోనూ తొలివలపు తీసి ఆయన కెరీర్‌ను శ్రీకారం చుట్టారు. అదేకాకుండా సమాజంలోని కథలను తెలుగుతోపాటు హిందీ, కన్నడ, మరాఠీ భాషల్లోనూ తిరిగి నిర్మించిన ఘనత ఉషాకిరణ్ మూవీస్‌దే. యమున, శ్రీకాంత్, ఎన్టీఆర్, చరణ్‌రాజ్, గోపిచంద్, ఉయద్‌కిరణ్, రీమాసేన్ ఇలా ఎందరినో పరిచయం చేశారు. సినిమా నిర్మాణం తర్వాత దాన్ని పంపిణి చేసే విధంగా మయూరి డిస్ట్రిబ్యూట్ వ్యవస్థను స్థాపించారు. ఇక సినిమా షూటింగ్‌లన్నీ ఒకేచోట జరిగేలా ఫిలింసిటీని స్థాపించి వేల సినిమాలు తయారు అయ్యేలా చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తాజాగా వెబ్‌సీరిస్‌ను కూడా రూపొందించి సక్సెస్‌బాటలో పయనించారు. అయితే వీటన్నింటినీ సమన్వయంతో నిర్వహించేలా తన సిబ్బంది తయారు చేసుకుని డిసిప్లిన్‌గా చేయడంలో రామోజీరావుదే అగ్రస్థానం చెప్పక తప్పదు. కె. విజయ భాస్కర్ దర్శకత్వంలో విడుదలైన తెలుగు చిత్రం నువ్వే కావాలి. ఇందులో తరుణ్, రిచా ముఖ్యపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై రామోజీరావు నిర్మించగా, స్రవంతి రవికిషోర్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరించాడు. త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ చిత్రానికి మాటలు రాశారు. 2000లో విడుదలై సెనేషనల్ అయింది. అప్పటి యూత్ ఈసినిమా కోసం ఎగబడ్డారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కావడంతో చాలాచోట్ల ఈ సినిమా ధాటికి తట్టుకోలేక థియేటర్లో వేరే సినిమాలు తీసి నువ్వే కావాలి సినిమా వేయాల్సి వచ్చింది. ఇదే అప్పట్లో గొప్ప రికార్డు.

ఫారియా అబ్దుల్లా నయా లుక్



## 'అక్కినేని యువ ఎక్సలెన్సు అవార్డు'ను హీరో వరుణ్ సందేశ్ ప్రదానం

చలన చిత్ర పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్ తీసుకు రావడంలో కీలకపాత్ర వహించిన మహా నటుడు అక్కినేని నాగేశ్వరరావు అని అన్నారు ప్రముఖ సినీ నటుడు ఎం.మురళీ మోహన్. ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో, శనివారం జూబ్లీహిల్స్ ఫిలింనగర్ ఛాంబర్‌లో జరిగిన అక్కినేని శత జయంతి, అక్కినేని యువ హీరోగా ఎనభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆకృతి ఏర్పాటు చేసిన 'అక్కినేని యువ ఎక్సలెన్సు అవార్డు'ను ప్రముఖ యువ హీరో వరుణ్ సందేశ్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మురళీమోహన్ వరుణ్ సందేశ్‌కు అవార్డు ప్రదానంచేసి ప్రసంగించారు. ఎనభై సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అక్కినేని ఎన్నో అపురూపమైన పాత్రలు ధరించి తెలుగు ప్రేక్షకుల అభిమాన నటుడు అయ్యారన్నారు. కేవలం ఆయన కోసమే సృష్టించిన పాత్రలో ఎన్నో వున్నాయి అంటూ ప్రస్తుతించారు. దేవదాస్ పాత్రను చేసిన ఇతర భాషా నటులు కూడా ఆయన నటనకు నీరాజనాలు పలికిన సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆయన ఒక పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తి అంటూ ప్రశంసించారు. సభను ప్రారంభించిన తెలంగాణ కాంగ్రెస్ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అక్కినేని తన నటనతో ఎందరికో ఆరాధ్యుడు అయ్యారన్నారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఎన్నో అత్యున్నత పురస్కారాలతో గౌరవించింది అన్నారు. ఈ సందర్భంగా వరుణ్‌సందేశ్ లాంటి యువ నటుల్ని గుర్తించి సత్కరించడం సంతోషకరం అన్నారు. ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ అక్కినేని ఒక యువ హీరోగా సినీ రంగ ప్రవేశం దినం రోజున వరుణ్ సందేశ్ లాంటి ఒక యువ హీరోకు అక్కినేని యువ పురసానకరం ఇవ్వడం ఎంతో ఔచితయంగా వుందన్నారు. అవార్డులను రూపకల్పన చేయడంలో ఆకృతికి విశేషమైన అనుభవం వుందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ ప్రసంగిస్తూ అక్కినేని, ఎన్టీఆర్ ఇద్దరు తెలుగు పరిశ్రమను అత్యున్నత స్థాయిలో నిలబెట్టిన మహానటులు అంటూ ప్రశంసించారు. వరుణ్ సందేశ్ ప్రతిస్పందన తెలియజేస్తూ "ఈ అవార్డును ఒక మహానటుడి ఆశీర్వాదంగా స్వీకరిస్తున్నాను" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డా॥ కె.వి.కృష్ణకుమారి, జూబ్లీహిల్స్ వాసవి క్లబ్ స్థాపక అధ్యక్షుడు కొత్త వేంకటేశ్వరరావు, సినీ దర్శకుడు రాజేశ్ పాల్గొన్నారు. అక్కినేని, వరుణ్ సందేశ్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 'ఏ మాస్టర్ పీస్' టీజర్ లాంచ్

'శుక్ర', 'మాటరాని మౌనమిది' వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు సుకు పూర్వజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా "ఏ మాస్టర్ పీస్". మనీష్ గిలాడ, అరవింద్ కృష్ణ, జ్యోతిపూర్వాజ్, అషురెడ్డి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ప్రతిష్టాత్మక ఫిల్మ్ ప్రొడక్షన్ స్టూడియో మెర్జ్ ఎక్స్ ఆర్‌తో కలిసి సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల, మనీష్ గిలాడ 'ఏ మాస్టర్ పీస్' సినిమాను నిర్మిసునతన్నారు. ఈ సినిమా మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ కలిసిన ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పీరియన్స్‌ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. హైదరాబాద్‌లో 'ఏ మాస్టర్ పీస్' సినిమా టీజర్ విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమాటోగ్రాఫర్ శివరామ్ చరణ్ మాట్లాడుతూ ఏ మాస్టర్ పీస్ సినిమాకు వర్క్ చేసే అవకాశం ఇచ్చిన దర్శకుడు సుకు పూర్వజ్‌కు థ్యాంక్స్. సినిమాటోగ్రాఫర్‌గా నా బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టాను. ఈ సినిమా టాలీవుడ్‌లో ఒక అరుదైన చిత్రంగా పేరు తెచ్చుకుంటుంది" అన్నారు. నటుడు, నిర్మాత మనీష గిలాడ మాట్లాడుతూ "ముందుగా మూడ్ ఆఫ్ ది పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌కు కంగ్రాట్స్. 17 యేళ్ల తర్వాత నేను మీ ముందు ఇలా వేదిక మీద మాట్లాడుతున్నా. ఏ మాస్టర్ పీస్ సినిమాలో విలన్ నటిస్తుండటం సంతోషంగా ఉంది. విలన్ రోల్‌లో మిమ్మల్ని మెప్పిస్తాననే ఆశిస్తున్నాం" అన్నారు. దర్శకుడు సుకు పూర్వజ్ మాట్లాడుతూ మనం వరల్డ్ సినిమాలోని ఎన్నో సూపర్ హీరోల సినిమాలను చూశాం. నాకూ చాలా సూపర్ హీరోల సినిమాలు ఇష్టం. ఆ సూపర్ హీరో క్యారెక్టర్‌కు మన పురాణాల నేపథ్యాన్ని జోడిస్తే మన నేటివ్ సూపర్ హీరో ఫిల్మ్ చేయొచ్చనే ఐడియాలో ఏ మాస్టర్ పీస్ సినిమాను ప్రారంభించాను. ఇందులో మన మైథాలజీ ఉంటుంది. భాగవతంలోని జయ విజయుల నేపథ్యంలో హీరో, విలన్ క్యారెక్టర్‌ను డిజైన్ చేసాం. మైథాలజీని, సైన్స్ ఫిక్షన్‌ను కలిపేందుకు శివుడి పాత్రను సంధానంగా తీసుకున్నా. ఇది పురాణాల్లో ఉండదు. కల్పిత పాత్రగా రాసుకున్నా. ఈ జర్నీలో హీరో అరవింద్ కృష్ణ, నిర్మాత మనీష్ గిలాడ, ప్రొడ్యూసర్ సూపర్ హీరో సినిమా మరో పెద్ద హీరోను ట్రై చేయొచ్చు కదా అని కొందరు అన్నారు. నా వైఫ్ జ్యోతి పూర్వజ్ ఒక ముఖ్యమైన పాత్ర చేస్తోంది. ప్రస్తుతం క్లైమాక్స్ మినహా షూటింగ్ పూర్తయింది. ఇది ఫస్ట్ పార్ట్ మూవీ. రిలీజ్ అప్డేట్ త్వరలో వెల్లడిస్తాం" అన్నారు. నిర్మాత శ్రీకాంత్ కండ్రేగుల మాట్లాడుతూ 'ఏ మాస్టర్ పీస్' సినిమా ప్రారంభమైనపునపడు సుకు ఒక్కడే ఉన్నాడు. ఆ తర్వాత నేను ప్రాజెక్ట్‌లోకి వచ్చాను. తెలుగులో మా సినిమా బండి బ్యానర్ మీద ఒక ప్రాపర్ సూపర్ హీరో సినిమా చేయాలని ఈ ప్రాజెక్ట్ బిగిన్ చేసాం. ఈ మూవీ టీమ్ అంతా ఒక ఫ్యామిలీలా పని చేసాం. మనీష్ కోసమే గోవా నుంచి ఈ టీజర్ లాంచ్‌కు వచ్చాను" అన్నారు. హీరో అరవింద్ కృష్ణ మాట్లాడుతూ 'ఏ మాస్టర్ పీస్' సినిమా ఆఫర్ ఇచ్చే ముందే నాకు కొడుకు పుట్టాడు. నా కొడుకు సూపర్ హీరోలా ఉండాలని అనుకున్నా. మనీష్ గురించి మాట్లాడితే నేను ఎమోషనల్ అవుతాను. నాకు జీవితంలో ప్రతిసారీ వాడే సపోర్ట్ చేస్తున్నాడు. ఆత్మ విశ్వాసంతో మూవీ ఔట్‌పుట్ చూసి చెబుతున్నాను ఈ సినిమా మనం గర్వంగా చెప్పుకునే మూవీ అవుతుంది" అన్నారు. ఇందులో మనీష్ గిలాడ, అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వాజ్, స్నేహ గుప్త, అర్చనా అనంత్, జయప్రకాశ్ మొదలైనవారు నటిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: శివరామ్ చరణ్; సంగీతం:ఆశీర్వాద్; ఎడిటర్: సుకు పూర్వజ్, మనోజ్, కుమార్, బి.శివ శర్వాని; కాస్ట్యూమ్స్: ఉదయశ్రీ పూర్వజ్.

## భారతీయుడు 2 'తాతా వస్తాడే' పాట రిలీజ్

యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ బ్యానర్స్ భారీ చిత్రం 'భారతీయుడు 2' నుంచి 'తాతా వస్తాడే' అంటూ ఊపు తెప్పించే పాట విడుదల. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. ఇదివరకు విడుదల చేసిన శౌర సాంగ్ అందరికీ తెలిసిందే. ఆ పాటతో సినిమా మీద ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి. చెన్నైలో ఈ మధ్యే జరిగిన ఆడియో లాంచ్ వేడుకలో చిత్ర యూనిట్ మాట్లాడిన మాటలు, అనిరుధ్ ఇచ్చిన లైవ్ పర్ఫామెన్స్ సోషల్ మీడియాలో బాగానే ట్రెండ్ అయ్యాయి. ఇప్పుడు ఈ చిత్రం నుంచి అదిరిపోయే బీట్‌రు రిలీజ్ చేశారు. మాస్‌కు కిక్కిచ్చేలా తాతా వస్తాడే.. అదరగొట్టి పోతాడే అంటూ సాగే పాటను రిలీజ్ విడేదల చేశారు. ఈ పాటలో సిద్ధార్థ్ వేసిన స్టెప్పులు బాగున్నాయి. ఇక ఈ పాట శంకర్ స్టైల్‌లో ఎంతో గ్రాండియర్‌గా కనిపిస్తోంది. వందల మంది డ్యాన్సర్లతో ఈ పాటను కంపోజ్ చేసినట్టుగా కనిపిస్తోంది. కాసర్ల శ్యామ్ సాహిత్యం, అరుణ్ కౌండిన్య గాత్రం, అనిరుధ్ బాణీ ఎంతో ఎనర్జిటిక్‌గా కనిపిస్తున్నాయి. బాబా భాస్కర్ కొరియోగ్రఫీ, కంపోజ్ చేసిన మాస్ స్టెప్పులు బాగున్నాయి. త్వరలోనే భారతీయుడు 2 ట్రైలర్ రాబోతోంది. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న ఈ క్రమంలో ప్రమోషన్స్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేందుకు శంకర్ భారీ ప్లాన్స్ వేసినట్టుగా కనిపిస్తోంది. 'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. సోనీ మ్యూజిక్ ద్వారా 'భారతీయుడు 2' పాటలు మార్కెట్‌లోకి విడుదలవుతున్నాయి. కమల్‌హాసన్, ఎస్.జె.సూర్య, ప్రియా భవానీ శంకర్, కాజల్ అగర్వాల్, సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్ సింగ్, నెడుముడి వేణు, వివేక్, కాళిదాస్ జయరాం, గుల్షన్ గ్రోవర్, సముద్రఖని, బాబీ సింహ, బ్రహ్మానందం, జాకీర్ హుస్సేన్, పియుష్ మిశ్రా, గురు సోమసుందరం, ఢిల్లీ గణేష్, జయప్రకాష్, మనోబాల, అశ్వినీ తంగరాజ్ మొదలైనవారు నటిస్తున్నారు. కథ, దర్శకత్వం: ఎస్.శంకర్, స్క్రీన్‌ప్లే:ఎస్.శంకర్, బి.జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మి శరవణ కుమార్; మ్యూజిక్: అనిరుధ్ రవిచంద్రన్; ఎడిటింగ్:ఎ.శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: రవివర్మ; ఆర్ట్:ముత్తురాజ్; స్టంట్స్: అనల్ అరసు, అన్బరివు, రంజాన్ బులట్, పీటర్ హెయిన్స్, స్టంట్ సిల్వ; డైలాగ్ రైటర్: హనుమాన్ చౌదరి, వి.ఎఫ్.ఎక్స్; సూపర్‌వైజర్: వి.శ్రీనివాస్ మోహన్, కొరియోనరగఫీ:బాస్కో సీజర్, బాబా భాస్కర్; పాటలు: శ్రీమణి; సౌండ్ డిజైనర్: కునాల్ రాజన్; మేకప్: లెగసీ ఎఫెక్ట్-వాన్స్ హార్ట్‌వెల్- పట్టణం రషీద్; కాస్ట్యూమ్ డిజైన్: రాకీ-గవిన్ మ్యాగైల్-అమృతా రామ్-ఎస్‌బి సతీషన్-పల్లవి సింగ్.




## 21న 'కల్ట్ ఫిల్మ్ ఏ' విడుదల

ఇండస్ట్రీ ఎప్పుడూ కొత్త పుంతలు తొక్కుతూనే ఉంటుంది. అందులో భాగమే ఈ 4కే రీ రిలీజ్ ట్రెండ్. ఓల్డ్ బ్లాక్ బస్టర్ మూవీస్‌ను మరొక్కసారి హై క్వాలిటీతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఉప్పి క్రియేషన్స్, చందు ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్లపై గ్రాండ్‌గా రీ రిలీజ్ అవుతున్న చిత్రం 'ఏ'. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర నటించిన ఈ చిత్రం ఓ ట్రెండ్. 1998లో అంటే సుమారు 26 సంవత్సరాల క్రితం విడుదలైన 'ఏ' సినిమా ఓ కల్ట్ ఫిల్మ్‌గా నిలిచింది. ఆ రోజుల్లో 100 రోజులు ప్రదర్శించడమే కాదు దాదాపు 3,4 వారాలు టికెట్లు సైతం దొరకలేదంటే ఆ సినిమా చేసిన మ్యాజిక్‌ను అర్థం చేసుకోవచ్చు. ఈ కల్ట్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తూ వింటేజ్ రోజులను తెరపై ఆవిష్కరింపజేస్తున్నారు ప్రొడ్యూసర్ లింగం యాదవ్. చందు ఎంటర్టైన్‌మెంట్ స్థాపించి పలు చిత్రాలను నిర్మించడమే కాకుండా సినిమా అంటే ప్రేమతో రీ రిలీజ్‌లకు పూనుకున్నారు. అందులో భాగంగా హీరో ప్రభాస్ నటించిన ఛత్రపతి, యోగి చిత్రాలను 4కేలో మళ్లీ విడుదల చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు 'ఏ' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇప్పటికే కన్నడలో రీ రిలీజ్ అయిన ఈ చిత్రం అద్భుతమైన స్పందనను రాబట్టింది. ఇక జూన్ 21 ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. కన్నడ ఇండస్ట్రీలో ట్రెండ్ సెట్ చేసిన సినిమా 'ఏ'. బుద్ధిమంతులకు మాత్రమే అనేది శీర్షిక. ఈ చిత్రంలో ఉపేంద్ర సరసన చాందినీ నటించారు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ 'ఏ' సినిమా జూన్ 21న రీ రిలీజ్ చిత్రం కన్నడలోనే 1998 లోనే 20 కోట్లకు పైగా వసూల్ చేసి ఇండస్ట్రీ రికార్డు క్రియేట్ చేసింది. అంతటి కల్ట్ ఫిల్మ్ జూన్ 21న తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తుందని సినిమా ప్రియులు, ఉపేంద్ర అభిమానులు సంబరం చేసుకుంటున్నారు. ఉపేంద్ర చేసిన చిలిపి చేష్టలను తెరపై చూడాలని ఉవ్విళ్లూరుతున్నారు.





# పదేళ్లయినా తీరని సమస్యలు

## ఎపి, తెలంగాణ మధ్య పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న అనేక అంశాలు

## త్వరలోనే సిఎంలు రేవంత్, చంద్రబాబు సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 8:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మధ్య తాజాగా స్నేహపూర్వక టెలిఫోన్ ఇంటరాక్షన్ జరిగినప్పటికీ, రెండు రాష్ట్రాల మధ్య పరిష్కరించాల్సిన అనేక దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటం ముఖ్యమంత్రులిద్దరికీ సవాలుగా మారడం ఖాయం. విషయంపై త్వరలోనే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం అయ్యే అవకాశం ఉంది. ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌పై వివాదం కొంత వరకు ఇటీవల పరిష్కారం అయింది. ఈ ఏడాది మార్చిలో రెండు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించడంతో పరిష్కరించబడిన ప్పటికీ ఇంకా కొన్ని సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల పంపకం ప్రారంభించడం వివాదస్పద అంశం.

ఆంధ్రప్రదేశ్‌లో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న నదీజలాల పంపిణీ వివాదాల పరిష్కారానికి ఒత్తిడి తెస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మధ్య ప్రత్యేకంగా ప్రకటించారు. ఇక ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌కు పదేళ్ల గడువు ముగిసినందున, జూన్2, 2024 నుంచి హైదరాబాద్ పూర్తిగా తెలంగాణ రాష్ట్రానిదే అవుతుందని సిఎం రేవంత్‌రెడ్డి జూన్ 2న పరేడ్ గ్రౌండ్స్ ప్రసంగంలో స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజర జరిగి ఈ ఏడాది 10 ఏళ్లు పూర్తయినందున, హైదరాబాద్‌లోని లేక్‌వ్యూ గెస్ట్ హౌస్ వంటి దాదాపు 50 భవనాలు జూన్ 2 నుంచి పూర్తిగా తెలంగాణ పరిధిలోకి వస్తాయి. అయితే ఏపీలో ఇంకా రాజధాని ఏర్పాటు కానందున మరో పదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్ల పాటు ఆ భవనాలను కేటాయించాలని ఏపీ నుంచి ప్రతిపాదనలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధుల్లో ఎక్కువ మందికి హైదరాబాద్‌లో శాశ్వత ఇళ్లు ఉన్నందున ఇక్కడే స్థిరపడ్డారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు పరిష్కారం అయ్యేంత వరకు హైదరాబాద్‌లోని హెరిటేజ్ బిల్డింగ్ కాంప్లెక్స్, లేక్ వ్యూ గెస్ట్ హౌజ్, సిబి-సిఐడి భవనాన్ని తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవద్దని ఏపీ నుంచి ప్రతిపాదనలు ఉన్నట్లు సమాచారం. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద పెండింగ్‌లో ఉన్న అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశంచారు. షెడ్యూల్ 9, షెడ్యూల్ 10 కింద సంస్థలు, కార్పొరేషన్ల మధ్య ఆస్తుల విభజన, పంపిణీ ఇంకా పూర్తి కాలేదు.

ఇది కాకుండా విద్యుత్ బకాయిల సమస్య కూడా పెండింగ్‌లో ఉంది, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీలు, ఇతర అంశాలపై ఆంధ్రప్రదేశ్‌తో సామరస్యంగా పరిష్కరించాలని అధికారులకు సిఎం సూచించినట్లు సమాచారం. వీటికి తోడు ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేసింది. వివిధ వాగ్దానాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఐదు మండలాలను తిరిగి తీసుకుంటామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

# మార్కెట్ కమిటీల కోసం కసరత్తు

## ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రయత్నాలు

## ఆచీతుచీ అభ్యర్థుల ఎంపిక

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** పదేళ్ల అనంతరం అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల సందడి మొదలైంది. ఎన్నికల కోడ్ ఎత్తివేసిన శనివారం రోజే రాష్ట్రంలో మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలక వర్గాలను ప్రభుత్వం నియమించింది మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట, కాగజ్‌నగర్, మంచిర్యాల మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమిస్తూ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలోని మార్కెట్ కమిటీల పాలకవర్గలను సైతం నియమించేందుకు అధికార పార్టీ నేతలు ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఓరుగుల్లుకు చెందిన ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు గుసగుసలు వినపడుతన్నాయి. ఈ క్రమంలో మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి నేతలు నియమిత పదవుల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు.

**నూతన మార్గదర్శకాల ప్రకారం..**

ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాల నియామకానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం ఎన్నికల కోడ్ కారణంగా ఇన్ని రోజులు నామినేటెడ్ నియామకాలు నిలిచిపోయాయి. శనివారం ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో కొత్త పాలకవర్గాల నియామకం ప్రారంభించారు. మొదట మార్కెట్ కమిటీల పాలకవర్గాలను నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ క్రమంలో తొలుత మంచిర్యాల జిల్లాలోని మూడు మార్కెట్ కమిటీల పాలకవర్గాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ క్రమంలో మిగతా జిల్లాలోని పాలకవర్గాల నియామకానికి కూడా అధికారులు చర్యలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. నూతన మార్గదర్శకాల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్నారు.

# హైడెన్సిటీ ప్లాటింగ్ విధానంలో పత్తి సాగు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజనులో హై టెన్సిటీ ప్లాటింగ్ విధానంలో పత్తి సాగు చేసేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈ విధానంపై రైతుల్లో అవగాహన కల్పిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సీజనులో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి సాగుకానుంది.

వరి తర్వాత పత్తి సాగుదే అగ్రస్థానం కానుంది. ఈ సీజనులో తెలంగాణలో హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టంపై ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తున్నారు.

తద్వారా వాతావరణ మార్పుల నేపథ్యంలో చీడపీడలు, తెగుళ్ల బెడద తక్కువగా ఉండి నాణ్యమైన పత్తి దూది దిగుబడి వస్తుందని స్పష్టం చేస్తున్నారు. అదే సంప్రదాయ పద్ధతుల్లో సాగు చేస్తే సగటున ఎకరానికి 5 నుండి 6 క్వింటాళ్ల పత్తి దూది దిగుబడి రాగా అదే హై డెన్సిటీ కాటన్ సాగు చేస్తే 12 క్వింటాళ్ల వరకూ దిగుబడి వచ్చినట్లు తేలింది.

# బిజెపి వద్దనే కీలక మంత్రిత్వ శాఖలు!



## రైల్వే శాఖ కోసం పట్టుబడుతున్న జెడియు

## ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కావాలంటున్న టిడిపి

## గ్రామీణాభివృద్ధిపైనా మిత్రుల నజర్!

**న్యూఢిల్లీ, జూన్ 8:** ప్రధానిగా మూడోసారి ప్రమాణ స్వీకారంచేయనున్న నరేంద్రమోడీ కేబినెట్‌లో కీలక పదవులు ఎవరెవరికి ఇస్తారన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది. మరోపక్క మిత్రపక్షాలకు కీలకపోర్టుఫోలియోలు కేటాయిస్తారా అన్నది ఒక ప్రశ్నగా వస్తుంటే ఎన్డీయే మిత్రులు మాత్రం కేబినెట్ బెర్త్‌లపై ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు, తెలంగాణకు రెండు అన్న ప్రచారం ఇప్పటికే తెరపైకి వచ్చింది. అయితే కీలక పోర్టుఫోలియోలను మాత్రం బిజెపి తనవద్దనే ఉంచుకున్నట్లు సమాచారం. హోంశాఖ, ఆర్థికశాఖ, రక్షణశాఖ, విదేశీ వ్యవహారాలు, రోడ్డురవాణా, రైల్వేలు, ఐటి, విద్యాశాఖవంటివి తమవద్దనే ఉండాలని బిజెపి స్థిరంగా ఉంది. మిత్రుల్లో కీలక ప్రభావితంచేసి కొత్తగా వచ్చిన వారు ఇపుడుకేబినెట్ బెర్త్‌లు ప్రత్యేకహోదాలను డిమాండ్‌చేస్తున్నారు. కీలక పదవుల పరంగా జెడియు తమకు రైల్వేశాఖ కావాలని పట్టుబడు తున్నట్లు సమాచారం. టిడిపి ఇనఫర్మేషన్ టెక్నాలజీ కావాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. జెడియు, టిడిపిలు రెండూ సమానంగా కేబినెట్ బెర్త్‌లు దక్కించుకునేందుకు పోటీపడుతున్నాయి. టిడిపి 16 మంది ఎంపిలతో కీలకస్థాయిలో ఉంటే జెడియు 12 మందితో తన మద్దతును ఎన్డీయేకు ప్రకటించింది.

ప్రధాని నరేంద్రమోడీ శనివారం జరిపిన సమావేశంలో ఈ మంత్రిత్వశాఖల కేటాయింపు పైనే దృష్టిపెట్టారు. అయితే ఆదివారం ప్రధానితోపాటు ఎంతమంది మంత్రులుగా ప్రమాణం చేస్తారన్న అంశంపై స్పష్టత ఇప్పటికీ రాలేదు.

బిజెపి వర్గాల సమాచారంప్రకారం కనీసం 30 మంది సభ్యులతో కేబినెట్ ఏర్పాటుచేస్తారని చెపుతు న్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను ఈసారి బిజెపి అధికశాతం పదవులు ఇవ్వకపోవచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయి. ఎవరైతే ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చవిచూసారో వారందరికీ ఉండకపోవచ్చని చెపుతున్నారు. ఈసారి ఎన్నికల్లో మోడీ రెండో విడత హయాంలో మంత్రులుగా పనిచేసిన 19 మంది ఓటమి చెందారు. వారిలో స్మృతి ఇరాని, రాజీవ్‌చంద్రశేఖర్, ఆర్కేసింగ్, అర్జున్‌ముండా వంటి కేబినెట్ మంత్రులున్నారు. ప్రస్తుతం ఓటమి పాలయిన వారిలో కొందరికిరాజ్యసభలో ప్రాతినిధ్యం కల్పించి ఆతర్వాత కేబినెట్‌లో స్థానం కల్పిస్తారని చెపుతున్నారు. అలాగేకేబినెట్‌లోకి కొత్త ముఖాలను కూడా పరిచయం చేయాలని చూస్తున్నారు. సుపరిపాలన, స్థిరమైన పాలనకు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చేందుకు వీలుగా అన్నివర్గాలను పరిగణనలోనికి తీసుకునికేబినెట్ కూర్పినట్లు తేలింది.

అలాగే తక్కువ మెజార్టీతో గెలిచిన వారిని కూడా కేబినెట్‌లోకి తీసుకోకూడదని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కొత్తకేబినెట్ లో అన్ని ప్రాంతాలకు సమ ప్రాతినిధ్యం ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకున్నారు. బిజెపి కోటాలో వచ్చే కొన్ని మంత్రిత్వశాఖల్లో మార్పులు కూడా ఉంటాయన్న సంకేతాలు వెలువడ్డాయి. ఆర్థిక, వాణిజ్యశాఖల పరంగా మార్పులు తప్పవని గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఎన్డీయే మిత్రపక్షానికి వెళుతుం దని, విద్యుత్‌శాఖ టిడిపి లేదా జెడియుకు పోవచ్చని చెపుతున్నారు.

రైల్వేమంత్రిత్వశాఖ బిజెపని వద్దనే ఉంటే రరెండు సహాయ మంత్రులు జెడియు, షిండే శివసేన, టిడిపికి వెళతాయన్న అంచనాలున్నాయి.

# కొత్త ఎంపిల్లో 14 మంది నేరచరితులే

## ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ వెల్లడి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్ని కల్లో గెలుపొందిన వారిలో 14 మందికి నేర చరిత్ర వుందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ వెల్లడించింది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభరెడ్డి శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎంపిలుగా ఎంపికైన వారిలో ప్రతీ ఐదుగురిలో నలుగురికి నేరచరిత్ర ఉందని తెఇలపారు. ఇందులో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌పై అత్యధికంగా 54 కేసులున్నాయని ఆయన వెల్ల డించారు. రాష్ట్రంలో 17 మంది ఎంపిల్లో కేవలం ఇద్దరు మాత్రమే మహిళలు ఉన్నారని ఆయన తెలిపారు. ఇక నోటా వరకు వస్తే మల్కాజిగిరిలో అత్యధికంగా 13,366 మంది ఓటర్లు నోటాకు ఓటు వేశారని ఆయన తెలిపారు. పార్ల మెంటుకు ఎన్నికైన వారిలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి 1,969 కోట్ల రూపాయల ఆస్తులు కలిగి అత్యంత సంపన్నుడుగా నిలిచారని పద్మనాభరెడ్డి తెలిపారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కోటీ 12 లక్షల రూపాయల ఆస్తులతో తక్కువ సంపన్నుడిగా ఉన్నాడని ఆయన తెలిపారు. ఖమ్మం ఎంపిగా గెలిచిన రామసహాయం రఘురామరెడ్డి అందరికంటే ఏడు లక్షల 66 వేల 929 ఓట్లు సంపాదించి 61.31 ఓట్ల శాతం పొందారని ఇది ఒక రికార్డుగా నిలిచిందని ఆయన తెలిపారు. ఆయన తరువాత హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసి ఆరు లక్షల 61 వేల 981 ఓట్లు సంపాదించి 61.30 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారని పద్మనాభరెడ్డి తెలిపారు.

# భరోసా కేంద్రాల బలోపేతానికి పోలీసు శాఖ చర్యలు

## మొదటి విడతగా హైదరాబాద్‌లో అన్ని వసతులతో కేంద్రీకృత భరోసా భవన నిర్మాణం

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల రక్షణకు వున్న మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో పనిచేసే భరోసా కేంద్రాలను మరింత బ లోపేతం చేయాలని పోలీసు శాఖ నిర్ణయించింది. మహిళా భద్రతా విభాగానికి వెన్నుదన్నుగా వున్న భరోసా కేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 26 వున్నాయి. వీటి కి తోడుగా మహిళా సాధికారత కేంద్రాలు మరో 27 వున్నాయి. ఈ కేంద్రాలు ఆయా ప్రాంతాలలో బాధిత మహిళలు, వారి పిల్లలకు అన్ని రకాలుగా అండగా వుం టున్నాయి. మహిళలపై జరిగే నేరాలు, హింసను నివారించేందుకు దీనికి కారకులైన వారిని అరెస్టు చేసి శిక్షించేందుకు ఏర్పాటైన మహిళా భద్రతా విభాగం ఇప్పుడు దే శానికే రోల్‌మాడల్‌గా వుండడం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, పోలీసు కమిషనరేట్లలో మహిళా భద్రతా విభాగం యూనిట్‌లు వున్నాయి. వీటిని ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు నేరుగా పర్యవేక్షిస్తున్నారు. ఈ యూనిట్‌లకు డిఎస్‌పి స్థాయి అధికారులు బాస్‌లుగా వుంటున్నారు. మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నే రాలను అరికట్టేందుకు ఈ విభాగం తన వంతుగా చేయూతనందిస్తోంది. ఇదే సమయంలో బాధిత మహిళలకు ఎవరి అండలేకుంటే వారు తమ కాళ్ల మీద వారు నిల బడేలా చేసేందుకు ఉపాధి చూపేందుకు వీలుగా పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నాయి. అనంతరం బాధితులకు పునరా వాసం కల్పించేందుకు చర్యలు తీసుకుం టున్నాయి.

బాధితులకు ఒకవేళ వైద్య సహాయం కావాలంటే వాటిని కూడా ఉచితంగా భరో సా కేంద్రాలలో అందచేస్తున్నారు. అయితే బాధిత మహిళలు మొదట మహిళా భద్రతా విభాగం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తుండగా వారిని ఆదుకునే పనిమాత్రం భరోసా కేంద్రాలు నిర్వహిస్తున్నాయి. ఇదే సమయంలో మహిళలను వేధించే వారి భర్తలు, అత్తమామలకు కౌన్సిలింగ్ ఇచ్చే ప్రక్రియ మాత్రం భరోసా కేంద్రాలే కావడం గమనార్హం. ఇందుకోసం భరోసా కేంద్రాలో వుంటున్న నిపుణుల్లో వైద్యులతో పాటు ఆయా రంగాలలో పేరుగాంచిన మహిళలు వుంటున్నారు.

మొదట బాధిత మహిళల పక్షాన వారిని హింసించే కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తూ వారిలో మార్పు తెచ్చేం దుకు భరోసా కేంద్రం నిర్వాహకులు కృషి చేస్తున్నారు. పలు దఫాల కౌన్సిలింగ్ తరువాత కూడా నేరం చేసిన వారిలో మార్పు రాకుంటే కేసులు నమోదు చేస్తూ వారిని కోర్టులకు పంపుతున్నారు.

అయితే ఈ పనులను చేస్తున్న భరోసా కేంద్రాలకు ఇప్పటి వరకు సరైన భవనాలు, మౌలిక వసతులు లేవని చెప్పాలి. హైదరాబాద్ సహా కొ న్నిచోట్ల భవనాలు వున్నా చాలాచోట్ల అద్దె భవానాలు, పోలీసు శాఖ భవనాల్లో వుంటున్నాయి. భరోసా కేంద్రాలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ నిర్ణయించి ఇందులో భాగంగా మొదట హైదరాబాద్‌లో రెండున్నర కోట్ల రూపాయలతో లక్‌డికాపూల్‌లోని బ్యాండ్ లైన్ క్వార్టర్స్‌లో ఖాళీగా వున్న స్థలంలో అధునాత న భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ రెండున్నర కోట్ల రూపాయలను వియాట్రిస్ అనే సంస్థ అందజేస్తోంది.

ఇందులో మొదటి విడతగా కోటిన్నర రూపాయలను అందచేయ గా మిగతా సొమ్మును త్వరలోనే ఇవ్వనుంది. ఇంతకు ముందు మేడ్చల్‌లో భరోసా కేంద్రం నిర్మాణానికి మరో సంస్థ నిధులు ఇవ్వడం గమనార్హం. నగరంలోని బ్యాండ్ లైన్ క్వార్టర్స్ ప్రాంతంలో కొత్తగా నిర్మిస్తున్న భరోసా కేంద్రం భవనంలో మరింత మౌలిక వసతులు వుండేలా చూడసాగారు. ఈ అధునాతన భవనం రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని భరోసా కేంద్రాలకు కేంద్రీకృత భవనంగా మారనుంది.

హైదరాబాద్‌లో కొత్త భరోసా భవనం ఏర్పాటయ్యాక జిల్లాలలోనూ ఇదే తరహాలో భవనాల నిర్మాణం చేబట్టేందుకు మహిళా భద్రతా విభాగం ప్రణాళికలు రచిస్తోంది.

# పూర్తిస్థాయిలో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** కేంద్రం అమలు చేస్తున్న ప్రాయోజిత పథకాలను రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలంగాణ సర్కార్ యోచిస్తోంది. తద్వారా సాధ్యమైనన్ని ఎక్కువ నిధులను రాబట్టాలనే ప్లాన్‌లో రాష్ట్ర సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు అనుగుణంగా కేంద్రం నుండి వీలైనన్ని గ్రాంట్లు రాష్ట్రానికి అందేలా ఆర్థిక శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇప్పటి వరకూ కేంద్ర ప్రాయోజిత పథకాను రాష్ట్రంలో సక్రమంగా అమలు చేయకపోవడంతో పాటు, వాటికి రాష్ట్ర వాటాగా కేటాయించాల్సిన నిధులు జత చేయకపోవడంతో పలు సందర్భాలో కేంద్ర నిధులు మంజూరు కావడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇక నుండి అటువంటి నిర్లక్ష్యం జరగకుండా సకాలంలో కేంద్ర నిధులకు రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్లు కలిపి ప్రాయోజిత పథకాల నిధులు సకాలంలో విడుదలయ్యేలా చర్యలు తీసుకోనుంది. ఇందుకు కేంద్రం సింగిల్ నోడలన ఏజెన్సీ ద్వారా సిస్టమ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్విక్ ట్రాన్ఫర్ విధానాన్ని తీసుకొచ్చింది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ఆర్థిక శాఖలు, రిజర్వ్ బ్యాంక్‌కు చెందిన ఈ కుబేర్ వ్యవస్థలు కలిసి పనిచేయను న్నాయి. ఆయా ప్రాయోజిత పథకలను అమలు చేసే కేంద్ర శాఖలతో పాటు, రాష్ట్ర శాఖలు ప్రత్యేక ఖతాలను తెరచి వాటి ద్వారా లావా దేవీలు నిర్వహిస్తాయి. ఈ విధానం అమలు కోసం రాష్ట్రంలో ఖజానా శాఖలో ప్రత్యేక యూని ట్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రాయోజిత పద కాల నిధుల పర్యవేక్షణ కోసం అకౌంట్ రెండరింగ్ యూనిట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు.

# పిడుగుపాటుతో ఇద్దరు మృతి

## రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 8:** తెలంగాణలో శనివారంనాడు రంగారెడ్డి, వికారా బాద్, సంగారెడ్డి, యాదాద్రి, నల్లగొండ, ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద గ్రామంలో శనివారం మధ్యాహ్నం పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందారు. బోరబండ ఆశన్న(58) గ్రామంలోని తన పత్తి పొల్లాల్లో పని చేస్తుండగా, పెద్ద అంజిలప్ప భార్య బోరబండ కౌసల్య(54) కూడా అదే పొలంలో పనిచేస్తుంది. వర్షం పడటం ప్రారంభించిన వెంటనే, వారు కవర్ చేయడానికి ఒక చెట్టు దగ్గరకు వెళ్లారు. కాని పిడుగుపాటు వారిపైకి వచ్చింది. వారిద్దరూ అక్కడి క్కడే కుప్పకూలిపోయారు. ఈ ఘటనలో పొలంలో పనిచేస్తున్న ఆశన్న భార్య సైదులమ్మ, తొమ్మిదేళ్ల మనవరాలు శ్రావణి, మరికొంత మంది వ్యవసాయ కూలీలకు స్వల్ప గాయాలు అయ్యాయి. శుక్రవారం పిడుగు పాటుకు వేర్వేరు ఘటనల్లో 17 జీవాలు మృతి చెందాయి. చౌడాపూర్ మండలంలో లింగన్నపల్లి గ్రామంలో ఐదు పాడి గేదెలు, కులకచర్ల మండల పరిధిలోని కుస్మ సముద్రం గ్రామంలో పిడుగుపాటుకు ఆవు మృతి చెందింది. ఈ ఆవు విలువ రూ.80వేలు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు చెన్నయ్య ప్రభు త్వాన్ని కోరారు. ఆదివారంనాడు వికారా బాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారా యణపేట జిల్లాల్లో వర్షాలు పడను న్నాయని వాతావరణ శాఖ హెచ్చరిం చింది. ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం, 30-40 కి.మీ.వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. హైదరాబాద్‌లో జల్లులు కొనసాగుతున్నాయి.

### 17, 25న రాష్ట్రంలో సెలవులు


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్8:** బక్రీద్ ఎప్పుడన్న విషయంలో సందిగ్దత తొలిగింది. ఈనెల 17న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది. జూన్ 17న సోమవారం కావడంతో స్కూళ్లు, కాలేజీలకు రెండు రోజుల సెలవులు లభించనున్నాయి. అలాగే, ఈనెల 25న ఈద్-ఇ-ఘాదిర్‌ను పురస్కరించుకుని మరో సెలవు ప్రకటించింది.

# సైబర్ నేరగాళ్ల కొత్త తరహా ఆగడాలు

## లోన్‌యాప్‌ల ముసుగులో అమాయకుల ఫొటోలను అశ్లీలంగా మార్ఫింగ్

## సెల్‌ఫోన్‌ల హ్యాకింగ్‌తో లక్షల సంఖ్యలో ప్రజల ఫొటోల సేకరణ

## కోరినంత డబ్బు చెల్లించకుంటే అశ్లీల ఫొటోలను వారి కుటుంబసభ్యులు, సన్నిహితులకు వాట్సాప్‌లో పంపుతున్న వైనం



**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** నగరంలోని హైటెక్ సిటీలో వుంటున్న ఓ చిరు వ్యాపారికి ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి నీవు మా లోన్ యాప్ లో పది వేల రూపాయలు రుణం తీసుకున్నావు. ఈ డబ్బులను వెంటనే చెల్లించాలి. లేకుంటే నీ ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులకు, సన్నిహి తులకు పంపుతాం అని బెదిరించారు. అయితే ఎవరి వద్ద ఎలాంటి రుణం తీసుకోని సదరు వ్యాపారి ఈ బెదిరింపులకు బెదరలేదు. అయితే వారం రోజుల తరువాత సదరు నేరగాళ్లు చిరు వ్యాపారి ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి అతనికి పంపడంతో పాటు అతని కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు పంపారు. దీని తరువాత అతని స్నేహితులకు కూడా ఇదే నేరగాళ్లు ఫోన్ చేసి పలానా వ్యక్తి మా లోన్ యాప్‌కు పది వేల రూపాయలు బాకీ వున్నాడు. దీనిని వెంటనే చెల్లించమని చెప్పండి లే కుంటే మీ ఫోటోలు కూడా ఇలాగే మార్ఫింగ్ చేసి అందరికి పంపుతామంటూ బెదిరించారు. ఈ విషయాన్ని చిరు వ్యాపారి స్నేహితులు కూడా పట్టించుకోలేదు. దీని తరువాత ఐదు రోజులకు సదరు నేరగాళ్లు చిరు వ్యాపారి సన్నిహితులు, స్నేహితుల ఫోటోలను కూడా ఇదే తరహాలో అశ్లీలంగా మార్ఫింగ్ చేసి వారితో సంబంధం వున్న వారికి పంపడంతో పాటు సోషల్ మీడియాలో పోస్టింగుల రూపంలో పెట్టడంతో వారంతా తామున్న ప్రాంతంలో తలెత్తుకుని తిరగలేక ఇళ్లను వదిలి దూరంగా వుండసాగారు. దేశ వ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో కొందరు వ్యాపారులు, వారి సన్నిహితులను టార్గెట్ చేస్తున్న సైబర్ నేరగాళ్లు లోన్ యాప్‌ల పేరిట వసూళ్లకు పా ల్పడుతూ, తాము అడిగినంత ఇవ్వకుంటే వారి ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేస్తూ సన్నిహితులు, కుటుంబ సభ్యులకు పంపుతూ వారి పరువు తీస్తున్నారు. సైబర్ నేరగాళ్ల కొత్త తరహా నేరప్రక్రియ వేలాది కుటుంబాల్లో చిచ్చు రేపుతోంది. ఈ తరహా ఘటనలపై ఆయా ప్రాంతాల పోలీసులకు ఫిర్యాదులు అందుతుండడం, వీటిపై పో లీసులు కేసులు నమోదు చేసి విచారణ చేబడుతున్నా నేరగాళ్ల జాడ మాత్రం లభించడం లేదు.

సైబర్ నేరగాళ్ల బరి తెగింపుకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇప్పటి వరకు అనేక రకాల వేధింపులు, మోసాలతో ప్రజల సొమ్మును దోచుకుంటున్న సైబరాసు రులు తాజాగా మొదట లోన్ యాప్‌ల పేరిట కొందరికి ఫోన్‌లు చేయడం, వీలు కుదిరితో వారి ఫోన్‌లను హ్యాక్ చేసి అందులో ఎవరైనా ఫోన్‌లలో ఫోటోలు, వారి స్నేహితులు, కుటుంబ సభ్యుల ఫోటోలు వుంటే వాటిని సేకరిస్తున్నారు. ఆనక మొదట ఫోన్ చేసిన వ్యక్తికే ఫోన్‌లు చేస్తూ నీవు మా వద్ద పలానా యాప్ నుంచి పది వేల రూపాయలు లేదా అంతకు ఎక్కువగానే రుణం తీసుకున్నావు. ఈ రుణం ఇప్పుడు 25 వేల రూపాయల వరకు పెరిగింది. మర్యాదగా చెల్లించకుంటే నీ అంతు చూస్తాం...నీ ఫోటోలతో పాటు నీ సెల్‌ఫోన్ కాంట్రాక్ట్ లిస్టులో వున్న నీ స్నేహితులు, వారి సన్నిహితుల ఫోటోలను కూడా డౌన్ లోడ్ చేసుకుని అన్ని ఫోటోలను దు స్తులు లేకుండా అశ్లీలంగా మార్ఫింగ్ చేసి ఎవరికి పడితే వారికి పంపుతాం. సోషల్ మీడియాలో వుంచుతాం. ఆ తరువాత నీ ఇష్టం అంటు బెదిరించసాగారు. అయితే ఎవరి వద్ద ఎలాంటి రుణం తీసుకోని వ్యక్తులు ఇలాంటి ఫోన్‌లకు బెదరడం లేదు. కొందరు బెదిరిపోయి ఎంతో కొంత చెల్లించి మిన్నకుంటున్నారు. దబ్బులు చెల్లించని వారి ఫోటోలను, వారి సన్నిహితులు, కుటుంబ సభ్యుల ఫోటోలను హ్యాక్ చేసిన ఫోన్‌ల నుంచి సేకరించి భయంకరంగా అశ్లీలంగా తయారు చేస్తున్న సైబర్ నేరగాళ్ల వాటిని ఎవరికి పడితే వారికి, సెల్‌ఫోన్‌లలో కాంట్రాక్ట్ లిస్టులో వున్న వారందరికి వాట్సాప్, ఫేస్‌బుక్ ఖాతాలలో పంపుతూ మేము అడిగినంత డబ్బులు పంపకుంటే ఇలాంటి ఫోటోలతో పాటు ఇంతకంటే భయంకరమైన ఫోటోలను వైరల్ చేస్తాం...అంటూ సైబర్ నేరగాళ్ల హెచ్చరిస్తున్న తీరు పోలీసు వ్యవస్థను సవాల్ చేసేలా వుం ది. సైబర్ నేరగాళ్ల కొత్త తరహా నేరాలు అనేక ప్రాంతాలలో గౌరవంగా జీవిస్తున్న వారిని తతెత్తుకోలేకుండా చేయసాగాయి. ఇంతకాలం ఆయా ప్రాంతాలలో ఎంతో గౌ రవంగా జీవిస్తున్న వారు అదే ప్రాంతాలలో సైబర్ నేరగాళ్ల పంపిన మార్ఫింగ్ ఫోటోల కారణంగా వుండలేక ఇళ్లను వదిలి దూరంగా వెళుతున్నారు. ఇక ఈ తరహా ఫోటోల వల్ల అనేక కుటుంబాల్లో పచ్చని సంసారంలో చిచ్చు రేపుతోంది. భార్య, భర్త ఒకరిద్దరు పిల్లలతో హాయిగా సాగిపోతున్న సంసారంలో సైబర్ నేరగాళ్ల పంపు తున్న వారి అశ్లీల ఫోటోలు వారి జీవితాలను అల్లకల్లోలం చేయసాగాయి. ఈ ఫోటోల కారణంగా దంపతులు విడిపోయిన ఉదంతాలు వున్నాయి. కొందరు వ్యక్తులు సైబర్ నేరగాళ్ల కోరినంత కాకుండా వారితో బేరం అడి ఎంతో కొంత ఇస్తూ తమ జోలికి రాకుండా చూద్దామనుకుంటున్నా నేరగాళ్ల మాత్రం ఇంకా కావాలి...అంటూ డబ్బులు డిమాండ్ చేస్తూ పోతున్నారు. దీంతో సైబర్ నేరగాళ్ల కొత్త తరహా నేరాలపై అనేక ప్రాంతాల ప్రజలు పోలీసులను ఆశ్రయిస్తూ తమకు న్యాయం చేయాలని వే డుకుంటున్నారు. తమ ఫిర్యాదులపై గోప్యంగా విచారణ చేయాలని, ఎవరికి ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని కోరుతున్నారు. కాగా ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న వారంతా ఉత్తరాది రాష్ట్రాలతో పాటు ఈశాన్య రాష్ట్రాలకు చెందిన వారుగా పోలీసులు అనుమానించసాగారు. ఈ తరహా నేరాలు మరింత పెచ్చరిల్లక ముందే అడ్డుకట్ట వేయాలని నిపుణులు కూడా కోరుతున్నారు. ఈ విషయంలో కఠిన చట్టాలను అమలు చేసి, నేరగాళ్లకు ఏడాది నుంచి రెండేళ్ల వరకు బెయిల్ రాకుండా చూసి, కనీసం ఐదారేళ్ల కఠిన శిక్షలు పడేలా చేయాలని, అవసరం అనుకుంటే చట్టాలను మార్చాలని నిపుణులు కోరుతున్నారు.

# కాలసర్పదోష పూజలతో శ్రీకాళహస్తి ఆలయం కిటకిట

**శ్రీకాళహస్తి, జూన్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం వారాంతపు రద్దీ చోటు చేసు కుం టుంది. శనివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 26వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ, నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. రాహుకేతుదోష నివారణ పూజలకు సంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. గత రెండు రోజులుగా ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకునే మండపాల్లో తట్టలకు స్వస్తి చెప్పారు.

# దాయాది పోరుకు సిద్ధం




## నేడు చిరకాల ప్రత్యర్థుల ఢీ

### అమీతుమీ తేల్చుకోనున్న భారత్, పాక్

### నేటి హైవోల్టేజ్ మ్యాచ్‌కు వరుణుడు అడ్డంకి!

**న్యూఢిల్లీ:** ఐసిసి టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9తో హై వోల్టేజ్ క్రికెట్ మ్యాచ్‌రు రంగం సిద్ధమైంది. ప్రపంచ వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్న దాయాది పోరు మరి కొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంటే, పాకిస్థాన్ ఒత్తిడిలో కనిపిస్తోంది. ఇండియా, పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ అంటేనే అందరి కళ్లు దానిమీదే నిలుస్తాయి. న్యూయార్క్‌లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా ఆదివారం జరగనున్న ఈ మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఉత్కంఠ భరింత పోరుకు రెండు టీమ్‌లు సంసిద్ధులయ్యాయి. ఈ మైదానంలో ఇప్పటికే ఐర్లాండ్‌తో టీమిండియా తమ ఫస్ట్ మ్యాచ్ ఆడి తొలి విజయాన్ని నమోదుచేసింది. ఇప్పుడు భారత్ తన రెండో మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో తలపడనుంది. అయితే ఈ బ్లాక్ బస్టర్ క్లాష్‌కు ముందు నెట్ ప్రాక్టీస్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ బొటన వేలికి గాయమైంది. త్రోడౌన్ స్పెషలిస్ట్ నువాన్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ అయి రోహిత్ చేతి వేలికి తాకింది. వెంటనే వైద్య సిబ్బంది గ్రౌండ్‌లోకి పరిగెత్తుకుంటూ వచ్చి హిట్ మ్యాన్‌కు చికిత్స చేశారు. కానీ నొప్పి తగ్గు ముఖం పట్టకపోవడతో రోహిత్ ప్రాక్టీస్ మధ్యలోనే వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో పాక్‌తో మధ్య జరిగే మ్యాచ్‌పై రోహిత్ గాయం ఏ మేరకు ప్రభావితం చూపుతుందనేది సందిగ్ధమవుతోంది. ఈ వరల్డ్ కప్-2024 ఛాంపియన్‌పై కన్నేసిన టీమిండియా ఈ సారి ఎలాగైన సాధించి తీరానే పట్టుదలతో ఉంది. ఇందుకు టీమిండియా సారధి రోహిత్ శర్మ పగడ్బందీ ప్లాన్‌తో ముందుకు వెళుతున్నాడు.


ఇందుకు అనుగుణంగా టీమిండియా సారధి రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ 11 మంది ఆటగాళ్లను జాగ్రత్తగా ఎంపిక చేయడం జరిగింది. భారత్ ప్లేయింగ్ లెవన్ ఆల్ రౌండర్లతో నిండినట్లు జాగ్రత్తలు తీసుకున్నారు. కఠిన సమయాల్లో నూ బౌలింగ్, బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఈ ఆటగాళ్లకు ఉంది. బ్యాటింగ్ భారం మొత్తం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, సూర్యకుమార్ భుజాలపై ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక శివమ్ దూబే, హార్థిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్ల పాత్రలో విధ్వంశాలను సృష్టించి, ప్రత్యర్థులకు చెమటలు పట్టించే వ్యూహంతో ముందుకు వెళుతున్నారు. ఇక బౌలింగ్ విషయానికి వస్తే జస్ప్రిత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ కీలకం కానున్నారు. మరోవైపు ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌కు వరుణి అడ్డంకిపై క్రికెట్ అభిమానుల్లో ఒకింత ఆందోళన నెలకొంది. భారత కాలమాన ప్రకారం ఈ నెల 9వ తేదీ రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. అయితే వాతావరణశాఖ వెల్లడించిన తాజా హెచ్చరిక నేపథ్యంలో టాస్‌సమయంలో వర్షం పడే అవకాశం 40 నుండి 50 శాతం వరకూ ఉంటుంది. ఈ నేపథ్యంలో భారత్, పాక్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌పై సర్వత్రా అభిమానుల్లో టెన్షన్ ప్రారంభమైంది..




## శ్రీలంకపై బంగ్లా సూపర్ విక్టరీ

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్-2024లో జరిగిన ఉత్కంఠ పోరులో శ్రీలంకపై బంగ్లాదేశ్ సూపర్ విక్టరీ కొట్టింది. డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీలంకను 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 124 పరుగులకు కట్టడి చేసింది. శ్రీలంక బ్యాటర్లలో ఓపెనర్ నిషాంకా 28 బంతుల్లో 47 పరుగులు, 7 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ధనంజయ్ డి సిల్వా 26 బంతుల్లో 21 పరుగులు, 1 ఫోర్ చేయగా, అసలంక 21 బంతుల్లో 19 పరుగులు, ఒక సిక్స్‌తో రాణించారు. లంక జట్టులోని కుశాల్ మెన్‌డిస్ 8 బంతుల్లోన 10 పరుగులు, కామింద్ మెన్‌డిస్ 5 బంతుల్లో 4 పరుగులు, దసున్ షహనక 7 బంతుల్లో 3 పరుగులు చేసి విఫలమయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్ హుస్సేన్, ముస్తఫజుర్ రెహ్మాన్ తలా మూడు వికెట్లు పడగొట్టగా, టాస్కిన్ అహ్మద్, టాంజిమ్ హసన్ షకీబ్ ఒక్కో వికెట్ సాధించారు. అనంతరం 125 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ అతి కష్టం మీద 19 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి శ్రీలంకపై విజయం సాధించింది. ఇంకా 6 బంతులు మిగిలి ఉండగానే టార్గెట్‌ను అందుకుంది.

బంగ్లాదేశ్ బ్యాటర్లలో ఛేజింగ్ తౌహిద్ హృదయ్ 20 బంతుల్లో 40 పరుగులు, ఒక ఫోర్, నాలుగు సిక్సర్లతో జట్టులో అత్యధిక రన్స్ సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు. అలాగే లింటన్ దాస్ 38 బంతుల్లో 36 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్ కొట్టగా, ఈ ఇద్దరూ 4 వికెట్లకు 63 పరుగులు జోడించారు. అతనికి తోడుగా మహ్మదుల్లా 13 బంతుల్లో 16 పరుగులు చేసి నాటౌట్ నిలిచి జట్టును విజయ తీరాలకు నడిపించాడు. లంక బౌలర్లలో తుషారా 4 వికెట్లు తీసుకున్నాడు. కాగా ఇది శ్రీలంకకు రెండో ఓటమి. బాంగ్లాదేశ్ రెండేసి పాయింట్లు కలిగి ఉండగా, నేపాల్, శ్రీలంక జట్టు మాత్రం ఇంకా ఖాతా తెరవ లేదు.



### వరల్డ్ కప్ రైఫిల్ టోర్నీలో

## భారత్‌కు రెండు పతకాలు

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్ రైఫిల్, పిస్టల్ టోర్నీలో భారత్ రెండు పతకాలను సాధించింది. అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) అధ్వర్యంలో జర్మనీ వేదికగా ముగిసిన వరల్డ్ కప్ రైఫిల్, పిస్టల్ టోర్నీలో మహిళల 50 మీటర్ల విభాగంలో కాంస్యం లభించింది. ఈ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ (3పీ)లో భారత్ షూటర్ సిఫ్ట్‌కౌర్ సమ్రా కాంస్యం సాధించింది. ఇదే టోర్నీలో భాగంగా పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత్ షూటర్ సరబ్‌జ్యోత్ సింగ్ స్వర్ణాన్ని దక్కించుకున్నాడు.

## టి20లో అఫ్ఘాన్ సంచలన విజయం




### 75 పరుగులకే కుప్పకూలిన కివీస్

**న్యూఢిల్లీ:** టీ 20 ప్రపంచకప్ టోర్నీలో న్యూజిలాండ్‌కు పసికూన అఫ్ఘాన్ బిగ్ షాక్ ఇచ్చింది. బ్యాలింగ్, బౌలింగ్ అన్ని విభాగాల్లోనూ విఫలమైన న్యూజిలాండ్ అఫ్ఘాన్ ముందు తలవంచింది. అఫ్ఘాన్ ఆల్ రౌండ్ షోతో ఆకట్టు కుంది. గ్రూప్ సిలో భాగంగా గయానలోని ప్రొవిడెన్స్ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను 84 పరుగుల తేడాతో ఓడించి అఫ్ఘాన్ సంచలన విజయం నమోదు చేసింది. టీ 20 వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్‌ను ఓడించడం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. రహ్మంనుల్లా గుర్బాజ్, ఇబ్రహీంలు తొలి వికెట్‌కు 103 రన్స్ జోడించారు. గుర్బాజ్ కేవలం 56 బంతుల్లో అద్భుతమైన 80 పరుగులు చేశాడు. హాఫ్ సెంచరీతో చెలరేగి, 5 ఫోర్లు, 5సిక్స్‌లు కొట్టాడు. అలాగే ఇబ్రహీం జద్రాన్ 41బంతుల్లో 44 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో జట్టు స్కోరును పెంచాడు. ఈ ఇద్దరూ ఔటైన తర్వాత అఫ్ఘాన్ బ్యాటర్లు పెద్దగా రాణించ లేకపోయారు. అజ్మతుల్లా ఒమర్జాయ్ 13 బంతుల్లో 22 పరుగులు, 1 ఫోర్, 2 సిక్స్‌లతో ఆడగా, రషీద్ ఖాన్, నజీబుల్లా జద్రాన్‌లు ఒక్కో పరుగుతో నాటౌట్‌గా మిగిలడంతో జట్టు 159 పరుగులు చేసింది. అనంతరం 160 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ బరిలోకి దిగిన న్యూజిలాండ్ అనూహ్య రీతిలో చేతులెత్తేసింది. న్యూజిలాండ్ బ్యాటర్లకు ఆఫ్గాన్ బౌలర్లు చుక్కలు చూపించారు. అఫ్ఘాన్ బౌలర్ల ధాటికి న్యూజిల్యాండ్ స్వల్ప పరుగులకే కుప్పకూలింది. క్రమ క్రమంగా వికెట్లను కోల్పోవడంతో 15.2 ఓవర్లలో కేవలం 75 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. న్యూజిలాండ్‌లో గ్లెన్ ఫిలిప్స్ 18 పరుగులు, మాట్ హెన్రీ 12 మాత్రమే రెండంకెల స్కోరును అధిగమించారు. ఇక ఆఫ్గనిస్తాన్ పేసర్ ఫజల్హక్ ఫారూఖీ, కెప్టెన్ రషీద్ ఖాన్ తలా 4 వికెట్లు పడగొట్టి బ్లాక్ క్యాప్స్ పతనాన్ని శాసించారు.

## ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో అల్కరాజ్




**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లోకి చేరిన స్పెయిన్ స్టార్ ప్లేయర్ కార్లొస్ అల్కరాజ్ టైటిల్ సాధించే దిశగా దూసుకుపోతున్నాడు. పారిస్‌లో జరిగిన మెన్స్ సింగిల్స సెమీస్‌లో మూడో సీడ్ అల్కరాజ్ 2-6, 6-3, 3-6, 6-4, 6-3తో రెండో సీడ్ ఇటలీకి చెందిన జానిక్ సినర్‌పై గెలిచి ఫైనల్స్ లోకి అడుగు పెట్టాడు. దీంతో మూడు కోర్టుల్లో (క్లే, హార్డ్, గ్రాస్) ఫైనల్లోకి ప్రవేశించిన అతి పిన్న వయస్కుడిగా (21 ఏళ్ల 1 నెల) రికార్డుక్కెడు. ఆండ్రీ అగస్సీ (22 ఏళ్ల 6 నెలలు), జిమ్ కొరియర్ (22 ఏళ్ల 10 నెలలు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక సినర్‌తో 3 గంటల 9 నిముషాల పాటు జరిగిన మ్యాచ్‌లో అల్కరాజ్ రెండు సార్లు మ్యాచ్ పాయింట్లు చేజార్చుకున్నాడు. కానీ మూడో అవకాశాన్ని సద్దినియోగం చేసుకుంటూ విజయానిన సొంతం చేసుకున్నాడు. మూడో సెట్‌లో సినర్ కాలి పిక్క కండరాలు పట్టేయడం కూడా అల్కరాజ్‌కు కలిసొచ్చింది. నాలుగో సెట్‌లో లాంగ్ ర్యాలీలు ఆడిన స్పెయిన్ ప్లేయర్ బేస్ లైన్ షాట్స్‌తో చెలరేగాడు. దీంతో సినర్ అనుకున్న స్థాయిలో రిటర్న్లు చేయలేకపోయాడు. మ్యాచ్ మొత్తంలో అల్కరాజ్ 8 ఎస్‌లు, 7 డబుల్ ఫాల్ట్స్ చేయగా, సినర్ ఖాతాలో కూడా సేమ్ ఉన్నాయి. తన సర్వీస్‌లో ఎక్కువ పాయింట్లు సాధించిన అల్కరాజ్ 14 బ్రేక్ పాయింట్లలో ఆరింటిని మాత్రమే కాచుకున్నాడు.

# వాణిజ్యం

## రూ.30 లక్షల కోట్లు లాస్.. సెబీపై సుప్రీంలో పిటిషన్

**ముంబై, జూన్ 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఎన్నికల వేళ వివాదాస్పదంగా మారుతున్నాయి. మార్కెట్లలో పెద్ద స్కామ్ జరిగిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తుండగా, ప్రస్తుతం మ్యాటర్ ఏకంగా దేశంలోని అత్యున్నత ధర్మాసనానికి చేరుకుంది. వివరాల్లోకి వెళితే, లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ రోజు స్టాక్ మార్కెట్ భారీగా పతనమై ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.30 లక్షల కోట్లు ఆవిరైంది. దీనికి సంబంధించి ప్రభుత్వం, స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థసెబి నుంచి నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టులో తాజా పిటిషన్ దాఖలైంది. స్టాక్ మార్కెట్ పతనంపై నివేదిక సమర్పించాల్సిందిగా ప్రభుత్వం, సెబీని ఆదేశించాలని ఈ పిటిషన్ సుప్రీం కోర్టుకు చేరడం పెద్ద చర్చకు దారి తీసింది. ఈ మేరకు న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విశాల్ తివారీ మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. మీడియా నివేదికల ప్రకారం పెట్టుబడిదారులు భారీ నష్టాన్ని చవిచూశారని అన్నారు.



ఈ సందర్భంగా ఆయన నియంత్రణ వ్యవస్థపై ప్రశ్నలు సంధించారు. ఎగ్జిట్ పోల్స్ తర్వాత మార్కెట్ ఒక్కసారిగా పైకి ఎగబాకిందని, అయితే ఫలితాలు రాగానే మార్కెట్ కుప్పకూలిందని అన్నారు. వాస్తవానికి జూన్ 4న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే, ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్లు అధికార పార్టీ బిజెపికి సొంతంగా మెజారిటీ రాదనే ట్రెండ్ స్పష్టంగా కనిపించింది. దీంతో ఫలితాల రోజున బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 6300 పాయింట్లు, నిఫ్టీ 2000పాయింట్లు పడిపోయాయి. ఆ రోజు ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్లు నష్టపోవడం చరిత్ర సృష్టించింది. కానీ కనిష్టస్థాయిల నుంచి కోలుకున్న తర్వాత సెన్సెక్స్ సూచి 4389 పాయింట్లు, నిఫ్టీ సూచి 1379 పాయింట్లు నష్టపోవడంతో ఒక్క సెషన్‌లో ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్ల నష్టాన్ని చవిచూశాయి. అయితే మార్కెట్‌లో భారీ పతనం తర్వాత పెద్ద స్కామ్ జరిగిందంటూ రాజకీయ ఆరోపణలు మొదలయ్యాయి.

## ఇక నిశ్చింతగా ఎలక్ట్రిక్ వాహనాలు కొనేయొచ్చు!


**న్యూఢిల్లీ, జూన్ 8:** భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్నప్పటికీ, మౌలిక సదుపాయాలైన ఛార్జింగ్ స్టేషన్స్ మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ కారణంగా కొంత మంది ఇప్పటికీ కూడా ఎలక్ట్రిక్ వెహికల్స్ కొనుగోలు చేయడానికి కొంత వెనుకడుగు వేస్తున్నాయి. ఈతరుణంలో ఎంజి మోటార్ ఇండియా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌తో చేతులు కలిపింది. ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయడానికి ఎంజీ మోటార్ హెచ్‌పిసిఎల్‌తో భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్నట్లు తెలుస్తోంది. రెండు కంపెనీలు హైవేలపై, ప్రధాన నగరాల్లోని ఎంపిక చేసిన ప్రదేశాలలో 50 కెడబ్ల్యూ, 60 కెడబ్ల్యూ డిసి ఫాస్ట్ ఛార్జర్లను ఇన్‌స్టాల్ చేయనున్నారు. ఫలితంగా ఇకపై ఎలక్ట్రిక్ వాహనం కొనాలనుకునేవారు నిశ్చితంగా కొనేయొచ్చు. 'భారత దేశంలో హెచ్‌పిసిఎల్ భారీగా విస్తరిస్తోంది. ఈ సంస్థతో భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో ఛార్జింగ్ స్టేషన్లు గణనీయంగా పెరుగుతాయి. బ్యాటరీ రీసైక్లింగ్ అండ్ బ్యాటరీల పునర్వినియోగం వంటి అంశాలపై కొత్తగా సమర్థమైన చర్యలు తీసుకోవచ్చు' అని ఎంజి మోటార్స్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా తెలిపారు. ఇప్పటికే ఎంజీ మోటార్ కంపెనీ టాటా పవర్



డెల్టా ఎలక్ట్రానిక్స్, ఫోర్టమ్ వంటి సంస్థల భాగస్వా మ్యంతో భారతదేశం అంతటా 15వేల పబ్లిక్, ప్రైవేట్, ఛార్జర్‌లను ఇన్‌స్టాల్ చేసింది. పబ్లిక్ ఈవీ ఛార్జర్‌ల ఇన్‌స్టాలేషన్ కోసం ఈ కార్ల తయారీ సంస్థ భారత్ పెట్రోలియం, జియో-బీపీతో భాగస్వామ్యాన్ని కూడా ప్రకటించింది. హెచ్‌పిసిఎల్ కంపెనీ అనేక కంపెనీలతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు, ఛార్జింగ్ సర్వీస్ ప్రొవైడర్లు దేశవ్యాప్తంగా పెట్రోల్ స్టేషన్లలో ఈవీ ఛార్జీల నెట్‌వర్క్‌ను విస్తరించాయి. హెచ్‌పిసిఎల్ దేశవ్యాప్తంగా 3600కంటే ఎక్కువ ఛార్జింగ్ స్టేషన్స్ కలిగి ఉంది. ఈ సంఖ్యను 2024 చివరినాటికి 5వేలకు పెంచాలని సంస్థ యోచిస్తున్నట్లు తెలిసింది.

## అదానీ నుంచి క్రెడిట్ కార్డు..

**ముంబై, జూన్ 8:** ప్రస్తుతం క్రెడిట్ కార్డు అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా వీటిని వినియోగిస్తున్నారు. వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ ఖాతాదారులకు వీటిని అందచేస్తున్నాయి. దాదాపు అన్ని ప్రముఖ బ్యాంకులు ఈ సేవలను అందచేస్తున్నాయి. ఇప్పుడు అదానీ గ్రూప్ కొత్తగా ఈ రంగంలోకి అడుగుపెట్టింది. ఐసిఐసిఐ బ్యాంకుతో కలిసి కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డును అందుబాటులోకి తీసుకువచ్చింది. అదానీ గ్రూప్ తీసుకువచ్చిన క్రెడిట్ కార్డుతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. కార్డు హోల్డర్ల జీవనశైలిని మెరుగుపర్చడంతో పాటు వారి ప్రయాణ అనుభవాన్ని మరింత పెంచడం దీని ఉద్దేశం. కార్డు ప్రత్యేకతలు, ఖాతాదారులకు కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం. అదానీ గ్రూప్‌కు చెందిన డిజిటల్ ప్లాట్ ఫాంను అదానీ వన్ అంటారు. ఇది ఐసిఐసిఐ బ్యాంకుతో కలిసి కో-బ్రాండెడ్ క్రెడిట్‌కార్డులను పరిచయం చేసింది. దీని ద్వారా ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్ లింక్డ్ ప్రయోజనాలు అందచేస్తుంది. ఇందుకోసం వీసాతో కలిసి ఈ రెండు సంస్థలూ పనిచేశాయి. క్రెడిట్ కార్డు రెండురకాలుగా అందుబాటులో ఉంది. అదానీవన్ ఐసిఐసిఐ బ్యాంకు సిగ్నేచర్ క్రెడిట్ కార్డు, అదానీవన్ ఐసిఐసిఐ బ్యాంకు ప్లాటినం క్రెడిట్ కార్డులుగా వీటిని పిలుస్తారు. ఈ రెండూ అనేక రివార్డులు, ప్రయోజనాలనుఅందచేస్తాయి. అదానీ వన్ తెలిపిన వివరాల ప్రకారం, విమానాశ్రయం, ప్రయాణంలో అనేక ప్రయోజనాలను ఈ కార్డులు అందచేస్తాయి. విమానాలు, హోటళ్లు, రైళ్లు, బస్సులు, టాక్సీలను బుక్ చేసుకోవడానికి అనుమతించే అదానీ వన్ యాప్‌తో సహా అదానీ గ్రూప్‌లోని కొనుగోళ్లపై ఏడు శాతం వరకు రివార్డు పాయింట్లు లభిస్తాయి. అదానీ సంస్థ నిర్వహణలోని విమానాశ్రయాలు, సిఎన్‌జి పంపులు, విద్యుత్ బిల్లులు, ట్రైన్‌మ్యాన్, ఆన్‌లైన్ రైటుల టిక్కెట్లపై బెనిఫిట్లు పొందవచ్చు. ఈ కార్డులతో ఇంకా అనేక ప్రోత్సాహకాలు అందచేస్తారు. ఉచితవిమాన టిక్కెట్లు, విఐపి లాంజ్ యాక్సిస్, ప్రణామ్ మీట్ అండ్ గ్రీట్ సర్వీస్ పోర్టర్, వాలెట్, ప్రీమియం కార్ పార్కింగ్ తదితర స్వాగత బోనస్ కూడా అందుతాయి. డ్యూటీ ఫ్రీ స్టోర్‌లలో షాపింగ్ చేయడం, విమానాశ్రయాలలో ఆహారం,పానీయాల కొనుగోళ్లపై తగ్గింపులు, ఉచిత సినిమా టిక్కెట్లు, కిరాణా, యుటిలిటీలు, విదేశీ కొనుగోళ్లపై అదానీ రివార్డ్ పాయింట్లను కార్డుదారులు అందుకుంటారు.




## స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, జూన్ 8:** పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్. దాదాపు మూడునెలలుగా భారీగా పెరుగుదలను కలిగి ఉన్న గోల్డ్ అండ్ సిల్వర్ రేట్లు ప్రస్తుతం కాస్త ఉపశమనం కలిగించాయి. 22క్యారెట్ల బంగారంధర క్రితం ముగింపుతో పోలిస్తే 100 గ్రాములకు రూ.19వేలు తగ్గాయి. ఇదే క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో శనివారం రిటైల్ విక్రయధరలను పరిశీలిస్తే గ్రాముకు చెన్నైలో రూ.6,650, ముంబైలోరూ.6,570, ఢిల్లీలో రూ.6,585, కోల్‌కతాలో రూ.6,570, బెంగళూరులో రూ.6,570, కేరళలో రూ.6,570, వడోదరలో రూ.6,575, జైపూర్‌లో రూ.6,585, నాసిక్‌లో రూ.6,573, మంగళూరులో రూ.6,570, అయోధ్యలో రూ.6,585, బళ్లారిలో రూ.6,570, గురుగావ్‌లో రూ.6,585గా నమోదయ్యాయి. 24 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములకు రూ.20,800 తగ్గింది. దీంతో చెన్నైలో రూ.7,255, ముంబైలో రూ.7,167, ఢిల్లీలో రూ.7,182, కోల్‌కతాలో రూ.7,167, బెంగళూరులో రూ.7,167, కేరళలో రూ.7,167, వడోదరలో రూ.7,172, జైపూర్‌లో రూ.7,182, నాసిక్‌లో రూ.7,170, మంగళూరులో రూ.7,167, అయోధ్యలో రూ.7,182, బళ్లారిలో రూ.7,167, గురుగావ్‌లో రూ.7,182 వద్ద ఉన్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.6,570గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7,167 వద్ద కొనసాగిది. అలాగే వెండి ధరలను పరిశీలిస్తే, కేజీకి శనివారం రూ.4,500 పెరిగి రూ.96వేల వద్ద కొనసాగుతోంది.




## గ్లాండ్ ఫార్మాకు కొత్త ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్

**ముంబై, జూన్ 8:** గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అండ్ సిఇఒగా 'శ్రీనివాస్ సాదు'ను నియమించినట్లు ప్రకటించింది. ఈ నెల 10 నుంచి కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు. లాంగ్ ఐలాండ్ యూనివర్సిటీ, న్యూయార్క్ నుంచి ఇండస్ట్రియల్ ఫార్మసీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన సాదు, యూనివర్శిటీ ఆఫ్ మేరీల్యాండ్, బాల్టిమోర్ నుంచి ఎంబిఎ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అండ్ ఫైనాన్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికేషన్ వంటి చదువులు చదువుకున్నారు. వ్యాపార అభివృద్ధి, తయారీ కార్యకలాపాలు, సరఫరా గొలుసు నిర్వహణ, వ్యూహాత్మక ప్రణాళి కలలో సాదుకు 23 సంవత్సరాల అనుభవం ఉంది. ఈయన గత 22 సంవత్సరాలుగా గ్లాండ్ ఫార్మా లిమిటెడ్‌లో అనుబంధం కలిగి ఉన్నారు. 2000వ సంవత్సరంలో జనరల్ మేనేజర్‌గా, 2002వ సంవత్సరంలో సీనియర్ జనరల్ మేనేజర్‌గా, 2003లో వైస్ ప్రెసిడెంట్‌గా, 2005 సంవత్సరంలో డైరెక్టర్‌గా, 2011లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. కాగా ఇప్పుడు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అండ్ సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు.



## విదేశీ కరెన్సీ ఖజానా ఫుల్

**ముంబై, జూన్ 8:** దేశంలోని విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. మానిటరీ పాలసీ కమిటీ సమావేశ ఫలితాలను ప్రకటిస్తూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ విషయాన్ని తెలిపారు. భారత విదేశీ మారక ద్రవ్యనిల్వలు తొలిసారిగా 650 బిలియన్ డాలర్లు దాటి 651.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. మే 31, 2024తో ముగిసిన వారానికి భారతదేశ విదేశీ మారక నిల్వలు 651.5 బిలియన్ డాలర్ల చారిత్రక గరిష్టస్థాయికి చేరుకున్నాయని వివరించారు. అయితే దీనికి ముందు మే 24, 2024తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 646.67 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ వారం విదేశీ మారకద్రవ్య నిల్వలు 4.83 బిలియన్ డాలర్లు పెరిగాయి. దేశీయ కరెన్సీని నియంత్రించడానికి లేదా డాలర్‌తో కరెన్సీ పత నాన్ని ఆపడానికి ఆర్‌బిఐ జోక్యం చేసుకున్నప్పుడల్లా, విదేశీమారక నిల్వలలో మార్పు కనిపిస్తుంది. మే 17, 2024 తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 4.549 బిలియన్ డాలర్లు పెరిగి 648.70 బిలియన్ డాలర్ల చరిత్రాత్మక గరిష్టస్థాయికి చేరుకున్నాయి. ఆర్‌బిఐ వద్ద బంగారం నిల్వలు కూడా భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. సెంట్రల్ బ్యాంకు గోల్డ్ రిజర్వ్ 1.24 బిలియన్ డాలర్లు పెరిగి 57.19 బిలియన్‌లకు చేరుకుంది. ఎస్‌టిఆర్ 113మిలియన్ డాలర్లు పెరిగి 18.16 బిలియన్ డాలర్లు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.